# ప్రజావిముక్తి

సీ.పీ.ఐ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి: 8 సంచిక: 1 జనవరి-ఏప్రిల్, 2023

విషయసూచిక

1. ప్రశ్నాపత్రాల లికేజీ .. 10
2. అభయారణ్యాలు - 12
3. బీడీ కార్మికులు - 15
4. కోరెగడ్డ నిర్వాసితులు - 17
5. పెరుగుతున్న నిరుద్యోగం - 18
6. ప్రకృతి సంపదలు - 19
7. పోలవరం ప్రాజెక్టు - 21
8. హక్కులకై ఆదివాసీలు .. 22
9. దొరవారి తిమ్మాపురం - 23
10. ఎస్టీ జాబితా 11 కులాలు -24
11. సిద్ధాంత వ్యాసం - 25
12. డాక్టర్ సలహా - 28
13. చర్ల-శబరి రిపోర్టు - 31
14. ప్రజా పోరాటాలు - 34

## ఆదిలాబాద్ ఆదివాసీ ముద్దు బిడ్డ, పీడిత వర్గాల ఆశాదీపం కామ్రేడ్ అనితక్క(లింగవ్వ)కు లాల్‌సలామ్

నిర్మల్ జిల్లాలోని కడెం మండలం, లక్ష్మిసాగర్ గ్రామంలో నిరుపేద ఆదివాసీ రైతాంగ కుటుంబంలోని కంతి రాజవ్వ, కంతి రాజన్న దంపతులకు 1979లో కామ్రేడ్ అనిత పెద్దకూతురుగా జన్మించింది. తల్లిదండ్రులు పెట్టిన పేరు కంతి లింగవ్వ. కామ్రేడ్ అనితకు ఇద్దరు తమ్ముళ్లు వున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు కూలి పనులు చేస్తూ పిల్లల్ని పెంచి పెద్ద చేసినారు. కామ్రేడ్ అనిత పక్క గ్రామం అయిన మద్దిపడగ బడిలో చదువుకున్నది. రెక్కాడితే కాని డొక్కనిండని నిరుపేద ఆదివవాసీ కుటుంబం కావడంతో కామ్రేడ్ అనితని చదువు మధ్యలోనే అపివేసి, ఇంటి దగ్గర తమ్ముళ్లను చూసుకుంటూ ఉండవలసి వచ్చింది. చిన్న వయసులోనే మేనత్తతో బీడీలు చుట్టడం నేర్చుకున్నది. బీడీలు చేస్తే వచ్చిన డబ్బులను తల్లింద్రులకు ఇచ్చి కుటుంబానికి చేదోడు వాదోడుగా వున్నది. లింగవ్వ చిన్నతనంలోనే తన తండ్రి ఎమ్ఎల్ఏగా నిలబడ్డాడన్న కోపంతో స్థానిక భూస్వామి వాడి గుండాలతో కిరాతకంగా హత్య చేయించడంతో కుటుంబ బాధ్యత పెద్ద కూతురైన తన మీద పడింది. కామ్రేడ్ అనిత చిన్ననాటి నుండి కష్టాలు చూస్తూ పెరిగింది. కామ్రేడ్ అనితకు పాటలు పాడడం అంటే చాలా ఇష్టం. తన రాగంతో పల్లె పదాలను వల్లెవేస్తూ పాటలు పడుతూ బీడీ కార్మికులను ఉత్సాహపరుస్తూ అందరితో కలివిడిగా వుండేది.



కామ్రేడ్ అనితక్క (డీవీసీఎమ్)

పీపుల్స్‌వార్ పార్టీ అనుబంధ సంస్థ అయిన జననాట్య మండలి గ్రామ గ్రామాన ఆటపాటలతో ప్రజలను కూడగట్టి వారి బాధలను, కష్టాలను తెలుసుకొని సమస్యలకు పరిష్కారమార్గం చూపుతూ సంఘాలు నిర్మాణం చేస్తూ పార్టీలోకి రిక్రూట్ చేసుకునేవారు. ఒకరోజు లక్ష్మిసాగర్ గ్రామానికి పోయిన జననాట్య మండలి సభ్యులతో కంతి లింగవ్వకు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి జననాట్య మండలి సభ్యురాలై చురుకైన పాత్ర పోషించింది. కామ్రేడ్ అనితకు పాటలు పాడటం, నాటకాలు వేయడం అంటే చాలా ఇష్టం. కామ్రేడ్ స్వర్ణక్క ఒగ్గు కథను ఎంత ఇష్టంగా చేప్పేదంటే చూసే వాళ్లకు వినాలని, చూడాలని అనిపించే విధంగా వుండేది. అమరుల పాటలను కూడా పాడుతూ అందరికి వినిపించేది. కడెం, ఖానాపూర్, దస్తూరాబాద్, జన్నారం అడవి గ్రామాలలో తిరుగుతూ తన ఆటపాటలతో అందరిని ఆకట్టుకుంటూ యువతను-మహిళలను పార్టీలోకి రిక్రూట్ అయ్యే విధంగా కృషి చేసింది.

### పార్టీలో కామ్రేడ్ అనిత జీవితం

1997లో పార్టీ ఇచ్చిన పిలుపుతో కామ్రేడ్ లింగవ్వ పూర్తికాలం కార్యకర్తగా సింగాపూర్ దళంలో చేరింది. తన పేరుని అనితగా మార్చుకొని చివరి వరకు ప్రజల



ఉట్నూర్ రోడ్డుపై బైఠాయించిన ఆదివాసీలు




గ్యాంగు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు



పీఆర్సి కోసం కరెంట్ ఉద్యోగుల నిరసన



ఐటీడీఏను ముట్టడిస్తున్న ఆదివాసీలు



గుస్సాడి ఆడుతున్న ఆదివాసీలు



సింగరేణి కార్మికులు




యూరియా బస్తాలతో అన్నదాతల ఆందోళన



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆదివాసీలు



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న బాధిత రైతులు



ఆందోళన చేస్తున్న 2008 డీఎస్సీ క్వాలిఫైడ్



రోడ్డుపై బైఠాయించిన రైతులు



ఆదివాసీల పోడుపోరు



ఎడ్ల బండ్లపై నిర్వాసితుల నిరసన

కొరకు పోరాడింది. 1998లో ఇంద్రవెల్లి దళానికి బదిలీ అయి ఎల్‌జీఎస్‌లో కొంతకాలం పని చేసింది. కామ్రేడ్ అనిత బక్క పలుచగా ఉన్నప్పటికీ తనకు అప్పగించిన పనులను చురుకుగా చేస్తూ తన బాధ్యత నిర్వహించేది. 1998 చివరిలో బోథ్ దళంలోకి బదిలీ అయ్యి మైదాన ప్రాంత ప్రజలతో పరిచయాలు పెంచుకున్నది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా టీంలో కామ్రేడ్ సలాం గాంధారితో కలిసి మహిళా సమస్యలపై పోరాటాలు చేపట్టింది. 1999లో తలమడుగు మండలం కోసిన్ రైల్వేస్టేషన్‌లో జరిపిన రైలుపై దాడిలో పాల్గొని ఆయుధాలు స్వాధీనం చేసుకొని, రిట్రీట్ అవుతున్న దళంపైకి పోలీసులు రావడంతో దళం మైన్ పేలిస్తే పోలీసులు తిరిగి పారిపోయారు. దళం క్షేమంగా రిట్రీట్ అయింది. ఆ దాడిలో కామ్రేడ్ అనిత కూడా పాల్గొన్నది.

పార్టీలో వుంటూ పని చేస్తున్న క్రమంలో తనతోటి కామ్రేడ్‌ని ఇష్టపడి పార్టీకి చెప్పింది. 2000 సంవత్సరం మార్చి 12వ తారీఖున తను ఇష్టపడిన తోటి సహచరునితో పెళ్లి జరిగింది. 2000 సెప్టెంబర్ 10వ తారీఖున కవ్వాల గ్రామానికి దళం వెళ్లి మీటింగ్ చేసి మకాంకు చేరుకున్నారు. ద్రోహి ఇచ్చిన సమాచారంతో దళాన్ని చుట్టుముట్టి పోలీసులు దాడి చేసినారు. జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సూర్యం, దళ కమాండర్ కామ్రేడ్ సురేష్ విరోచితంగా పోరాడుతూ అమరులైనారు. కామ్రేడ్ అనితతో పాటు దళ సభ్యులు అందరు కౌంటర్ ఫైరింగ్ చేస్తూ రిట్రీట్ అయినారు.



2001లో 7వ ప్లాటూన్‌కు నిజామాబాద్ ఏరియాకు వెళ్లింది. 7వ ప్లాటూన్, 9వ ప్లాటూన్ కలిసి వున్న సమాచారం తెలుసుకున్న శత్రువు దాడికి వస్తే ప్లాటూన్ బలగాలు ప్రతిఘటిస్తూ రిట్రీట్ అయినాయి. 2001 చివరిలో కామ్రేడ్ అనితను చెన్నూర్ దళంకు బదిలీ చేసి ఎల్‌ఓఎస్‌లో డిప్యూటి బాధ్యతను పార్టీ అప్పగించింది. 2002లో 7వ ప్లాటూన్‌తో వెళ్లి వరంగల్ జిల్లాలో ప్రొటక్షన్ టీంలో నెల రోజులు పని చేసింది. తిరిగి వచ్చిన తర్వాత చెన్నూర్-సిర్పూర్ ఏరియాలో అధికార పార్టీ రాజకీయ నాయకులపై చేసిన దాడిలో కామ్రేడ్ అనిత కూడా పాలు పంచుకుంది.

విప్లవోద్యమాన్ని అణచివేయడానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిర్భంధాలు అమలు చేస్తూ మైదాన, అటవీ ప్రాంతాలలో పోలీసుల కూంబింగ్‌లతో, ఫైరింగ్‌లతో దాడులు చేస్తున్న కాలం. తోటి కామ్రేడ్స్ శత్రువుతో విరోచితంగా పోరాడుతూ అమరులు అవుతున్నారు. కొందరు గుండెలు జారి శత్రువు కాళ్ళపై మోకరిల్లి ప్రాణభిక్ష కోరుతూ లొంగిపోతున్నారు. అదే సమయంలో విప్లవకారులను లొంగదీసుకోవడం కోసం ప్రభుత్వం సరెండర్ పాలసీ తీసుకవచ్చి విప్లవకారులను లొంగదీసుకోవడం కోసం కుటుంబాలను కౌన్సిలింగ్ చేస్తూ పోలీసులు లొంగిపోతే అన్ని సదుపాయాలతో పాటు రివార్డులు కూడా ఇస్తామని ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగా కామ్రేడ్ అనిత కుటుంబాన్ని కలిసి తల్లి, తమ్ముళ్లతో అనితను లొంగిపోవాలని పేపరు ప్రకటనలు ఇప్పించారు. కాని కామ్రేడ్ అనిత ఏమాత్రం ఊగిసలాడకుండా శత్రువు సరెండర్ పాలసీని ఎద్దేవ చేస్తూ అమరుల ఆశయాలను చివరి వరకు కొనసాగిస్తానని ప్రజల పక్షాన నిలబడింది.

2003లో మే 14న అవురుగూడ వద్ద శత్రువు దళాన్ని చుట్టుముట్టి దాడి చేయగా ఆ దాడిలో శత్రువుతో విరోచితంగా పోరాడుతూ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎల్లంకి అరుణక్క, కామ్రేడ్ జాడి కమల, కామ్రేడ్ గోనె రాజేశ్వరి అమరులయ్యారు. మిగిలిన సభ్యులు శత్రువును ప్రతిఘటిస్తూ దళం క్షేమంగా రిట్రీట్ అయ్యింది. ఆ ఫైరింగ్‌లో కామ్రేడ్ అనిత కూడా వున్నది.

కామ్రేడ్ అనితకు అనారోగ్య సమస్య తీవ్రతరం కావడంతో 2003లో ట్రీట్‌మెంట్ కొరకు నిర్మల్ టౌన్‌కు పోయిన విషయం శతృవుకు తెలిసి రాత్రికి రాత్రే తను బస చేస్తున్న ఇంటిని చుట్టుముట్టి కామ్రేడ్ అనితతో పాటు ఇంటి వాళ్లను కూడా అరెస్టు చేసి తప్పుడు కేసులు బనాయించి జైలులో పెట్టినారు. కామ్రేడ్ అనిత జైల్లో వున్న కామ్రేడ్స్‌తో కలిసి ఖైదీల సమస్యలపై పోరాడుతూ, జైలు అధికార్లను నిలదీసేది. నాలుగు సంవత్సరాలు జైలు జీవితాన్ని అనుభవించి 2007లో జైలు నుండి విడుదలై 2009 వరకు ఇంటి వద్దనే ఉంటూ కుటుంబానికి సహకరిస్తూ కోర్టు వాయిదాలకు తిరుగుతూనే 2009లో పార్టీ కాంటాక్టు దొరికిన వెంటనే పార్టీని కలిసి మళ్ళీ విప్లవ జీవితం మొదలు పెట్టింది.

2010లో అదిలాబాద్ ఏరియాకు పోయి పని చేస్తున్న క్రమంలో జోడెన్‌ఘాట్ వద్ద జరిగిన ఫైరింగ్‌లో తోటి కామ్రేడ్స్‌తో పాటు కామ్రేడ్ అనిత కూడా శత్రువును ప్రతిఘటిస్తూ రిట్రీట్ అయ్యింది. ఆ ఫైరింగ్‌లో కామ్రేడ్, పున్నం, కామ్రేడ్ సురేష్ ఇద్దరు కామ్రేడ్స్ అమరులైనారు. 2011లో శబరి ఏరియాలో 8 నెలల పాటు పని చేసింది. అదే సంవత్సరంలో జరిగిన ప్రత్యేక మహిళా సమావేశానికి హాజరై తన అభిప్రాయాలు వెల్లడించింది. 2012లో ఆదిలాబాద్ ఉద్యమ పునర్ నిర్మాణంలో భాగంగా కామ్రేడ్ అనిత కూడా ఆదిలాబాద్ దళాలతో ఏరియాకు వెళ్తున్న క్రమంలో లంకచేను వద్ద ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో దళాన్ని చుట్టుముట్టిన పోలీసులపై ఫైరింగ్ చేస్తూ రిట్రీట్ అయినారు.

2014 ఆగష్టులో మంగి ఏరియాలో కుర్రేగడ గ్రామం పరిసరాలలోని కోమటిబండ (కమ్యూనిస్టుబండ) వద్ద సమాచారంతో వచ్చిన పోలీసులు దళంపై కాల్పులు జరపడంతో దళం కాల్పులు చేస్తూ క్షేమంగా రిట్రీట్ అయ్యింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో భీమన్నలొద్ది వద్ద చుట్టుముట్టిన పోలీసులపై కాల్పులు చేస్తూ దళం క్షేమంగా తప్పుకుంది. 2015లో సిరొంచ ఏరియాలో సీ-60 కమాండోస్ జరిపిన దాడి నుండి కామ్రేడ్ అనిత చాకచక్యంగా తప్పించుకుంది. 2016లో నైగుండా దగ్గర జరిగిన దాడిలో కామ్రేడ్ అనిత కంపెనీ బలగాలతో కలిసి పోలీసులపై ఫైరింగ్ చేస్తూ రిట్రీట్ అయ్యింది.

(మిగతా 45వ పేజీలో....)

# ఆదివాసీ అగ్నికణం కామ్రేడ్ అశోక్ (సింగాల్) కు లాల్‌సలామ్

దక్షిణ్ బస్తర్ డివిజన్, పామెడ్ ఏరియా, చంద గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో కోవాసీ సుక్కి, బుద్రాల్ దంపతులకు నలుగురు సంతానంలో మొదటి వాడు కామ్రేడ్ అశోక్. తల్లిదండ్రులు పెట్టుకున్న పేరు కోవాసి సింగాల్. ఇతనికి ముగ్గురు తోబుట్టువులు వున్నారు. (కామ్రేడ్ సింగాల్ కుటుంబం దర్బ డివిజన్‌లోని దుర్మా గ్రామం నుండి దక్షిణ్ బస్తర్‌లోని పామెడ్ ఏరియాకు రెండు దశాబ్దాల క్రితం వలస వచ్చారు.) కామ్రేడ్ సింగాల్ చిన్న నాటి నుండే పశువులు కాసేవాడు. తండ్రి బుద్రాల్ కొంతకాలం బీఎన్‌లో పనిచేసి ఆరోగ్యం సహకరించక పోవడంతో గ్రామంలోనే వుంటూ ప్రజా సంఘంలో పని చేస్తున్నాడు. తల్లి సుక్కి కూడా ప్రజానంఘంలో పని చేస్తున్నది. తల్లిదండ్రుల వారసత్వంగా కామ్రేడ్ సింగాల్ 10వ యేటనే దళానికి పరిచయం అయి బాలల సంఘంలో సభ్యునిగా చేరాడు. కొంత కాలానికి చేతన నాట్యమంచ్‌లో చేరి పార్టీ దినోత్సవాలల్లో పాల్గొంటూ ఆటపాటలతో ప్రజలను ఆకర్షించే వాడు.



కామ్రేడ్ అశోక్ (పీఎమ్)

అలా పని చేస్తున్న క్రమంలో బెటాలియన్ పరిచయం అయింది. తను కూడా సైన్యంలో చేరాలనే ఆకాంక్షతో సీఎన్ఎమ్ కమిటీలో, జనతన సర్కార్‌లో తన అభిప్రాయాన్ని వెళ్లబుచ్చాడు. జనతన సర్కార్ కొంత కాలం నీవు సీఎన్ఎమ్‌లోనే పని చేయాలని చెప్పడంతో కామ్రేడ్ సింగాల్ సైన్యంలో చేరాలన్న అకాంక్షతో గ్రామ మిలిషియాలో చేరాడు. సైనిక విన్యాసాలు నేర్చుకున్నాడు. రోజురోజుకు ప్రజాయుద్ధ రాజకీయాలు నేర్చుకుంటూ గ్రామ, పంచాయతి కమిటీలకు తనవంతు సహకారాన్ని అందించేవాడు. ఎప్పటికప్పుడు శత్రువు యొక్క సమాచారం తెలుసుకొని పీఎల్‌జీఏకు అందిస్తూ మరింత దగ్గరయ్యాడు. తన గ్రామం దగ్గర పీఎల్‌జీఏ చర్యలు విస్తృతంగా సాగుతున్నాయి. బుర్కపాల్, మినప లాంటి ఘటనలు సింగాల్‌ను అబ్బుర పరిచాయి. సైన్యంలో చేరాలనే తన కోరిక మరింత బలపడింది.

పోలీసులను హతమార్చి ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతో వేలాది మంది విప్లవ ప్రజానీకం సంబరాలు జరుపుకున్నాయి. ఆ సంబరాల్లో కామ్రేడ్ సింగాల్ కూడా పాల్గొన్నాడు. తెలంగాణ బలగాలు కూడా వాళ్ల గ్రామానికి వెళ్లి అప్పుడప్పుడు మకాం వేస్తూ ప్రజలతో సంబంధాలు కొనసాగించేవాళ్లు. ఒకరోజు కామ్రేడ్ సింగాల్ తెలంగాణ దళం కామ్రేడ్స్‌తో కలిసి దళంలోకి రిక్రూట్ అవుతానని తన అభిప్రాయన్ని వ్యక్తం చేశాడు. తన అభిప్రాయన్ని పరిగణనలోకి తీసుకుని 2020 జూన్‌లో రిక్రూట్ చేసుకోవడం జరిగింది.

2020 జూన్‌లో తన విప్లవ కార్యాచరణ మొదలయింది. అప్పుడు తన పేరును కామ్రేడ్ అశోక్‌గా మార్చుకున్నాడు. కొంతకాలం శబరి ఏరియాలో పనిచేసి తర్వాత పార్టీ కామ్రేడ్ అశోక్‌ని డివిజన్ కార్యదర్శికి గార్డుగా బదిలీ చేయడం జరిగింది. తెలంగాణ ఉద్యమ విస్తరణకై తెలంగాణ భూభాగంలోకి వెళ్లి పని చేయాలనుకున్న నిర్ణయం వెలుగులో బీకేఏఎస్ఆర్ బలగాలు గోదావరి దాటి మణుగూరు ఏరియాకు వెళ్లారు. మణుగూరు ప్రాంతంలో అన్ని గ్రామాలలో తిరుగుతూ సంఘ నిర్మాణాలు చేస్తూ శత్రువు కూంబింగ్‌ల మధ్యనే ప్రజలను కలుస్తూ నిరంతరం తన కమాండర్ రక్షణకై కృషిని కొనసాగించాడు. కమాండర్ ఆదేశం ప్రకారం కామ్రేడ్ అశోక్ గ్రామాలకు వెళ్లి ప్రజలను కలిసి వచ్చేవాడు. శత్రువు దళం ఆచూకి తెలుసుకొని దళాన్ని నిర్మూలించలానే లక్ష్యంతో చుట్టుముట్టి దాడులకు పాల్పడ్డా దళ సభ్యులతో పాటు కామ్రేడ్ అశోక్ కూడా శత్రువును ప్రతిఘటిస్తూ రిట్రీట్ అయ్యేవాడు. ఒకసారి శత్రువు జరిపిన దాడినుండి రిట్రీట్ అవుతున్న క్రమంలో జారిపడి తనకాలు బెనికింది. కామ్రేడ్ అశోక్ అధైర్యపడకుండా దళంతో సమానంగా శత్రువును ప్రతిఘటిస్తూ ఆ దాడి నుండి తప్పించుకున్నాడు.

కామ్రేడ్ అశోక్‌ని 2021లో కొమురంభీం-మంచిర్యాల డివిజన్‌కు బదిలీ అయితానని ప్రపోజల్‌పెట్టి బికేఏఎస్ఆర్ డివిజన్ నుండి కేఎమ్ డివిజన్‌కు బదిలీ అయ్యాడు. కేఎమ్ డివిజన్ కార్యదర్శికి గార్డుగా వుంటూ డివిజన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడు. కొరియర్‌గా కూడా పని చేసేవాడు. కొత్త ప్రాంతంలోనైనా ప్రజలతో పరిచయాలు పెంచుకొని వారితో కలిసిపోయేవాడు. తనకు అప్పగించిన పనులను చేస్తూనే దిన చర్యల్లో చురుకుగా పాల్గొనేవాడు. ఎదుటివారి పొరపాట్లను సూటిగా విమర్శించేవాడు. తన పొరపాట్లను స్వయం విమర్శ చేసుకునేవాడు.

దళంలో తక్కువ సంఖ్య వుండడంతో కామ్రేడ్ అశోక్ గార్డుగా వుంటూ, దళ సభ్యుడిగా వుంటూ పనులు నిర్వర్తించేవాడు. సిర్పూర్-చెన్నూర్ సెల్ మెంబర్‌గా వుంటూ గార్డు విధులు నిర్వహించేవాడు. దళం కార్యాకలాపాలలో భాగంగా 2022 డిసెంబర్ 23న టేకమెట్ల వద్ద దళం మకాంవేసి పనులు నిర్వహిస్తున్న క్రమంలో ద్రోహి ఇచ్చిన సమాచారంతో మహారాష్ట్ర సీ-60 కమాండోస్, ఛత్తీస్‌ఘడ్ డీఆర్‌జీ గుండాలు, తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు 15 వందల మంది పోలీసులుల వలయాలుగా చుట్టుముట్టి జరిపిన దాడిలో ఫైరింగ్ చేస్తూ రిట్రీట్ అవుతున్న క్రమంలో ఇంటిలోకి వెళ్ళిన కామ్రేడ్ అశోక్‌ని ప్రాణాలతో పట్టుకొని కత్తులతో పొడిచి హత్య చేశారు. ఎన్‌కౌంటరని కట్టుకథ అల్లారు. ఈ ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ అశోక్‌తో పాటు కామ్రేడ్ అనిత కూడా అమరురాలు అయింది.

- అమరుల ఆశయాలను చివరి వరకు కొనసాగిద్దాం!
- కామ్రేడ్ అశోక్ అమర్ రహే!

# కామ్రేడ్ మాచర్ల పోచన్నకు జోహార్లు

**నోట్: కా. మాచర్ల పోచన్న సమాచారం ఆలస్యంగా వచ్చింది**

పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం, కుక్కల గూడూరు గ్రామంలో దళిత కుటుంబంలో కా. మాచర్ల పోచన్న (పార్టీ సభ్యుడు) అత్యంత పేదరికంలో 88 సంవత్సరాల క్రితం జన్మించాడు. కా. పోచన్నకి ఒక బిడ్డ ఉన్నది. దళితులపై భూస్వాముల దోపిడి, దౌర్జన్యాలు, అణచివేతలు వెట్టిచాకిరి చేయడం, అస్పృశ్యులుగా చూడడం, చెప్పినట్లు వినకపోతే కుల బహిష్కరణ, గ్రామ బహిష్కరణ చేసేవారు. ఇవి అన్నీ తన కాల్లారా చూసి అనుభవించాడు. భూసామ్య దోపిడీ వ్యవస్థను నిర్మూలించకుండా స్వేచ్ఛ, సమానత్వం, స్వతంత్రం లేదని, మమ్ములను మనుషులుగా కూడా చూడడం లేదని గ్రహించాడు. తెలంగాణ సాయుధపోరాటం జరుగుతున్న రోజుల్లో ఈ దోపిడీ వ్యవస్థను కూల్చి ప్రజలకు రాజ్యాధికారం కావాలని ఆలోచించేవాడు కా. మాచర్ల పోచన్న. ఆ తరువాత పీపుల్స్‌వార్ పార్టీ సంఘంలో చేరి పార్టీ సభ్యుడయ్యాడు. నగ్జల్‌బరిలో ఉవ్వెత్తునలెగిసిన ఉద్యమం స్ఫూర్తితో పని చేయసాగాడు. గ్రామంలో తినడానికి తిండిలేక బొగ్గుగని కార్మికుడుగా పనిచేస్తూ కార్మికుల సమస్యలపై ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నాడు. జగిత్యాల, సిరిసిల్లాలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చూసాడు. అటు సింగరేణిలో కార్మికుల సమస్యలపై క్రియాశీలకంగా పాల్గొనడంతో నిర్బంధం తీవ్రతరం అయింది. కా. మాచర్ల పోచన్న శత్రువుకు తలవంచక ఉద్యోగం విడిచిపెట్టి గ్రామానికి చేరుకొని అప్పటి పీపుల్స్‌వార్ పార్టీ సంఘంలో చేరి అక్కడి భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలందరిని కూడగట్టి భూపోరాటాలు చేయించి భూమిని దున్నించాడు. అందులో చాలా మందికి భూములు దక్కినాయి. ప్రజలు అనేక రకాల దోపిడీల నుండి కొంతవరకు విముక్తి పొందారు. కుక్కలగూడూరు గ్రామంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి చాలామంది అమరులయిన ఒక ప్రత్యేకత ఈ గ్రామానికి ఉంది.



కా. మాచర్ల పోచన్న (పార్టీ సభ్యుడు)

పెద్దపల్లి ఏరియాలో మొదటి గ్రామరాజ్య కమిటీ కుక్కలగూడూరులో పెట్టినప్పుడు దానికి మొదటి అధ్యక్షుడు అయినాడు. మొదటినుండి చివరి వరకు అధ్యక్షుడుగా కొనసాగాడు. ఈ కాలంలో ఎన్నోసార్లు అరెస్టు అయి తీవ్రమైన చిత్రహింసలు పెట్టడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. కేసులయి జైలుకు వెళ్లి జైలు జీవితం గడిపాడు. అతన్ని శత్రువు ఎన్‌కౌంటర్ చేయాలని అనేక ప్రయత్నాలు చేసాడు. కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోయింది. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో గ్రామాధ్యక్షుడుగా చాలా పోరాటాలు చేయించాడు. ప్రతీ పంచాయితీని ప్రజల సమక్షంలో నిస్వార్థంగా చేసేవాడు. పంచాయితీ చేసే క్రమంలో అన్నం తినాలని అడిగిన ఇది లంచం అవుతుందని పేగులు మాడ్చుకొని ఎన్నో పంచాయితీలు పరిష్కరించాడు. తన ఇల్లు ఒక విప్లవ కేంద్రంగా ఉండేది. అందుకే మాచర్ల పోచన్న అంటే ప్రజలకు ఎనలేని గౌరవం, ప్రేమ ఉండేది. (30 నుండి 40 గ్రామాలకు) దళ సభ్యుడు నుండి నాయకత్వం వరకు కా. మాచర్ల పోచన్న తెలియని వారంటూ లేరు.

మావోయిస్టు పార్టీ సభ్యుడు తొలితరం నాయకుడుగా కా. మాచర్ల పోచన్న ఎన్నో నిర్బంధాలు, నిషేధాలు ఎదుర్కొన్నాడు. అరెస్టులు, జైలుపాలు అయినా కుటుంబం ఆర్థికంగా నష్టపోయినా మొదటి నుండి చివర వరకు మొక్కవోని దీక్షతో నిస్వార్థంగా ప్రజల కోసం పరితపిస్తూ 4-4-2017లో గుండెపోటుతో తన తుదిశ్వాసను విడిచాడు. మావోయిస్టు పార్టీ జేఎమ్‌డబ్ల్యూపీ డివిజన్ కమిటీ కా. మాచర్ల పోచన్న ఆదర్శాలను ఎత్తిపడుతూ తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పించింది.

**కా. మాచర్ల పోచన్నకు విప్లవ జోహార్లు!**

**కా. పోచన్న ఆశయాలను, ఆదర్శాలను కొనసాగిద్దాం!**

---

(7వ పేజీ తరువాయి....)

ప్రజలందరూ కదిలి ఆదివాసీలు తమ మనుగడకోసం, స్వేచ్ఛ, సమానత్వం, జల్-జంగల్-జమీన్-ఇజ్జత్ కోసం చేస్తున్న పోరాటాలకు మద్దతు ప్రకటించి, ఈ పోరాటాల్లో భాగం కావాల్సిన అవసరం ఉంది. ఆదివాసులపై కోబ్రా కమాండోస్, సీఆర్‌పీఎఫ్ సైనికులు వెళ్లి ఈ వైమానిక దాడులు చేశారని నిజమని నిర్ధారించుకున్న హక్కుల సంఘాలు ఈ దాడిని ఖండిస్తూ ఈ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున సభలు, సమావేశాలతో ప్రచారం చేస్తున్నారు. ఎందుకంటే ఇది ఒక ఆదివాసీ ప్రజలపై, మావోయిస్టులపై జరిగిన దాడి మాత్రమే కాదు. ఇది మరికొన్ని రోజుల్లో యావత్ భారత ప్రజలపై జరగబోతున్నది. ప్రశ్నించే ప్రతీ భారత పౌరులపై బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదం జరపబోతున్న ఫాసిస్టు “సమాధాన్-ప్రహార్” దాడులను ఖండించండి.

# కామ్రేడ్ దాడి రాజన్నకు అరుణారుణ జోహార్లు

పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 75 సంవత్సరాల క్రితం నిరుపేద కుటుంబంలో కామ్రేడ్ దాడి రాజన్న (పార్టీ సభ్యుడ) జన్మించాడు. కా. రాజన్నకు ఒక బిడ్డ, ఇద్దరు కొడుకులు ఉన్నారు. గ్రామంలో తను చిన్నప్పటి నుండి భూస్వాముల అణిచివేతలు, దోపిడీ, దౌర్జన్యాలు కొనసాగేవి. ఎంత పనిచేసిన కడుపునిండే పరిస్థితి లేదు. భూస్వాములకు వ్యతిరేకం ఏం మాట్లాడినా కొరడా దెబ్బలు, తిట్టడం, కుల బహిష్కరణ, గ్రామ బహిష్కరణలు చేసేవారు. కా. దాడి రాజన్న ఇవన్నీ ఆ రోజు కళ్లనిండా చూసి అనుభవించాడు. గ్రామంలో భూస్వాముల దోపిడీ, దౌర్జన్యాలకు ఎదురులేని రోజులవి, ఆ రోజుల్లో నక్సల్బరీ ఉద్యమం ఉవ్వెత్తున లేచింది. ఆ స్ఫూర్తితో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడ కుండా ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్రం రాదని, సమానత్వం ఉండదని గ్రహించి రైతుకూలి సంఘంలో చేరి పనిచేశాడు. ఆ క్రమంలో జగిత్యాల, సిరిసిల్లాలో భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ప్రజలు ఉవ్వెత్తున కదిలి ఒక జైత్రయాత్రగా కొనసాగారు. దానితో ఇంకా రెట్టింపుతో పనిచేయాలని భూస్వాములకు వ్యతిరేకంగా భూపోరాటాలు చేసి భూములను పంచిపెట్టినారు. భూస్వాముల వెట్టిచాకిరి, అణిచివేతలు, దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి సాధించుకునే విధంగా ప్రజలను చైతన్యవంతం చేశాడు. ప్రజలకు రాజ్యాధికారం వస్తేనే అందరూ సుఖసంతోషాలతో బ్రతుకుతారని కా. దాడి రాజన్న చెప్పడంతో ప్రజలు రాజకీయంగా అనేక పోరాటాలు చేసి సాధించుకున్నారు. ఈ క్రమంలో పార్టీ సభ్యుడు అయినాడు.



కా. దాడి రాజన్న (పార్టీ సభ్యుడు)

కా. దాడి రాజన్న పనిచేస్తున్న క్రమంలో ఎన్నోసార్లు అరెస్టులు, తీవ్రమైన చిత్రహింసలు ఎదుర్కొన్నాడు. అనేక సార్లు జైలుకు వెళ్లాడు. శత్రువు ఎన్ని ఇబ్బందులు పెట్టినా అతను ఏ రోజు పార్టీ రహస్యాలను చెప్పలేదు. కా. దాడి రాజన్న ఆ చుట్టుపక్కల అనేక గ్రామాల ప్రజలకు చూపరిచితుడు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల పంచాయితీలు, సమస్యలు, నిస్వార్థంగా పరిష్కరించాడు. అందుకే అతనంటే పీడిత ప్రజలందరికి ఎనలేని గౌరవం, ప్రేమ ఉండేవి. అతని ఇల్లు ఒక విప్లవ కేంద్రం. దళ సభ్యుల నుండి స్థానిక కేంద్ర కమిటీ నాయకత్వం వరకు తెలియని వాళ్లంటూ లేరు.

తొలితరం నాయకుడు దాడి రాజన్న. ఎన్ని నిర్బంధాలు, నిషేధాలు పెట్టిన అరెస్టులు జైలు పాలయినా ఏ రోజు శత్రువుకు తలవంచకుండా నిరంతరం నిస్వార్థంగా ప్రజలకోసం పరితపిస్తూ మొదటి నుండి చివరి వరకు మొక్కవోని దీక్షతో పనిచేస్తూ జూలై 13-2022న అనారోగ్యంతో ఆకాల మరణం చెందాడు. అతని మరణం పెద్దపల్లి ఏరియా ఉద్యమానికి తీరని నష్టం. అతని నిస్వార్థం, సేవలు ఆదర్శాలు ఈ తరం వాళ్లందరికి ఒక స్ఫూర్తిదాయకం కావాలి. మావోయిస్టు పార్టీ జేఎమ్‌డబ్ల్యూపీ డివిజన్ కమిటీ కా. దాడి రాజన్నకు విప్లవ జోహార్లు తెలుపుతూ తన కుటుంబానికి, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతుంది.

**కా. దాడి రాజన్నకు విప్లవ జోహార్లు!**

**కామ్రేడ్ దాడి రాజన్న ఆశయాల బాటలో నడుస్తాం!**

## మాచర్ల లక్ష్మికి జోహార్లు



**పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన లక్ష్మి (80) అనారోగ్యంతో తుదిశ్వాస విడిచింది.లక్ష్మికి కా.మాచర్ల పోచన్నతో చిన్న వయస్సులోనే పెండ్లి జరిగింది. ఆ ప్రాంతంలో నిత్యం ప్రజలపై భూస్వాముల చేస్తున్న దోపిడి, దౌర్జన్యాలను, అణిచివేతను, కుల బహిష్కరణలను చూసింది. అప్పటి నుంచి భర్త కా. మాచర్ల పోచన్న మావోయిస్టు పార్టీ సభ్యుడుగా ప్రజలకోసం చేస్తున్న పోరాటాన్ని చూసి తన భర్త న్యాయమైన పోరాటమే చేస్తున్నాడని నమ్మింది లక్ష్మి. పార్టీ కోసం కా. పోచన్న చేసే అన్ని పనులలో తను మద్దతుగా ఉంటూ ఆ పనులలో భాగస్వామి అయింది. పార్టీ సభ్యులకు తన ఇల్లే కేంద్రమైంది. దళం, పార్టీ సభ్యులు ఎప్పుడు తన ఇంటికి వచ్చిన వారికి అన్నం వండి పెట్టి, ఒకతల్లిలాగ వారి బాగోగులు పట్టించుకుంటూ తన వంతు కృషి చేసింది. మాచర్ల లక్ష్మి ఎంతో మందికి పార్టీ సభ్యులకు చుపరిచితురాలయింది. తన భర్తను పోలీసులు చిత్రహింసలకు గురిచేసి అరెస్టు చేసి జైలుకు పంపినా ఎంతో ధైర్యంగా ఉన్నది. పోలీసులు తనను కూడా కొట్టడం, వేధించడం చేసినా నిర్బంధంలో సైతం ధైర్యాన్ని కోల్పోకుండా అన్నింటిని ఎదుర్కొని తన చివరి శ్వాస వరకు పనిచేసిన మాచర్ల లక్ష్మికి మావోయిస్టు పార్టీ జేఎమ్‌డబ్ల్యూపీ డివిజన్ కమిటీ విప్లవ జోహార్లు అర్పించింది.**

# ఈ దేశ ఆదివాసీ ప్రజలపై బీజేపీ ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న డ్రోన్ దాడులను ఖండించండి

7 ఏప్రిల్ 2023న ఉదయం 6 గం॥లకు దక్షిణ్ బస్తర్ పామేడ్ పోలీసుస్టేషన్ నుండి భట్టుం, కావురుగట్ట, మీనగట్ట, జబ్బగట్ట ఈ గ్రామాల పరిధిలోని అడవి, పంటపొలాలు, గుట్టలను లక్ష్యంగా చేసుకొని డ్రోన్‌లతో బాంబులు, హెలికాప్టర్లతో భయంకరమైన ఫైరింగ్ చేశారు. ఇప్పుడు ప్రజలు ఇప్పపూలు ఏరుకునే సమయం.ఈ సమయంలో ప్రజలు పగలు, రాత్రులు పొలాల దగ్గరనే వుంటూ ఇప్పపువ్వు ఏరుకుంటారు. అనుకోకుండా ఆకాశం నుండి బాంబులు, ఫైరింగ్ జరగడంతో ప్రజలు భయకంపితులై ప్రాణాలు రక్షించుకోవడానికి పరుగులుతీసారు. ఈ దాడిలో ఎంతోమంది గాయాలపాలయ్యారు. తమ ఆస్తులను నష్టపోయారు. సామాన్య ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. జీవించే హక్కును హరించివేస్తూ రాజ్యాంగ విరుద్ధమైన దాడులకు పాల్పడుతున్నది మన కేంద్ర ప్రభుత్వం.

దాడిలో పొట్టంఉంగి అనే ఆదివాసీ మహిళను తుపాకి కాల్పులతో చంపినారు. ఈ దాడి సమయంలో ఆదివాసీ ప్రజలు తమ కల్లాల్లో ధాన్యాన్ని తీస్తున్నారు. అనేక మంది ఆదివాసీ ప్రజలు గాయపడ్డారు. ఈ బాంబుల దాడితో ఎంతో మంది పిల్లలు, పెద్దలు భయకంపితులైనారు. దక్షిణ బస్తర్‌లో ప్రభుత్వం ప్రజలపైకి సైన్యాన్ని ఉసిగొల్పి, వైమానిక బాంబు దాడులు గతంలో కూడా జరిపింది.

భారత ప్రభుత్వం కోట్లాది విలువైన అడవిలో భూమి పొరల్లో ఉన్న ప్రకృతి సంపదను పెట్టుబడుదారులకు దోచిపెడుతున్నది. ఒకవైపు పెద్దఎత్తున పోలీసు క్యాంపులను పెట్టింది ఆ క్యాంపులలోని పోలీసులు వారి రాకపోకలపై ఆంక్షలు, వారి గ్రామంలో ఉన్న మహిళపై అత్యాచారాలకు పాల్పడడంతో పాటు నిత్యం వేధింపులకు గురిచేస్తున్నారు. రోజు కూంబింగ్ చేస్తూ ఒక భయానక వాతావరణాన్ని











జనవరి 11తేదీన ఛత్తీస్‌గడ్ రాష్ట్ర బీజాపుర్–సుక్మా జిల్లాలలోని కిష్టారం, పామేడ్ ప్రాంతాలలోని మడ్‌కన్‌గూడ, బొత్తలంక, రాచపల్లి, ఎర్రపాడు గ్రామాల ప్రజలపై ఉదయం 11గం॥ సమయంలో డ్రోన్ నుండి పెద్దఎత్తున బాంబులను పై నుండి జారవిడువడంతో పేలుడుతో వచ్చిన పెద్ద శబ్దాలతో బాంబు దాడి జరిగింది. ఈ దాడి జరిగిన 10 నిమిషాలకు రెండు ఆర్మీ హెలికాప్టర్లు మిషిన్ గన్లతో కాల్పులు జరుపుతూ మెట్టగూడ మీదుగా బొట్టెంతోగ్ గ్రామాల వరకు వెళ్లినాయి. మిషిన్ గన్ కాల్పులు సమీప గుట్టమీద కూడా కొనసాగించారు. ఈ

సృష్టిస్తూన్నారు. ఈ పోలీస్ క్యాంపులకు, ప్రభుత్వ దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసులు పెద్దఎత్తున పోరాటాలను చేస్తూన్నారు. ఆ పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టులపై, అమాయక ఆదివాసీ ప్రజలపై భారత ఫాసిస్టు ప్రభుత్వం దేశాల సరిహద్దు యుద్ధాల్లో వాడే ఇండియా ఎయిర్‌లైన్స్ చాపర్‌ను కేంద్ర ప్రభుత్వం ఉపయోగిస్తూ విచక్షణా రహితంగా వైమానిక దాడులకు పాల్పడింది. ఆదివాసి ప్రజలపై జరుగుతున్న ఈ బాంబు దాడులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున

(మిగతా 4వ పేజీలో....)

# కామ్రేడ్ డప్పు రమేశ్ మొదటి సంస్మరణ సభ

నాలుగు దశాబ్దాల విప్లవ సాంస్కృతిక సేనాని జననాట్యమండలి డప్పు రమేశ్ మొదటి సంస్మరణ సభ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 19 మార్చ్ 2023 నాడు జరిగింది. ఈ సభకు అధ్యక్షత జ్యోతి వహించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ త్యాగానికి మరణం లేదని, ప్రజాయుద్ధంలో ఉండి అమరులైన స్వాప్నికుల కలను తమ పాటల రూపంలో మలచి తన జీవితకాలం అందరికీ అందిస్తూ వచ్చారని, బాధలకు లొంగకుండా, మడమ తిప్పని యోధుడిగా విప్లవాల బాటలో నిజాయితీగా తన జీవితాన్ని కొనసాగించిన వ్యక్తి డప్పు రమేశ్ అని అన్నారు. సిద్ధాంతానికి, విప్లవ కళలకు, వాటిని భుజానకెత్తుకుని ముందుకు తీసుకెళ్లిన రమేశ్ త్యాగానికి మరణం ఉండదని గుర్తుచేసుకున్నారు.






## అంగన్‌వాడీ టీచర్స్‌ను, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమరశీల పోరాటాలకు సిద్ధం కండి!

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులుగా పని చేస్తున్నారు. ఇందులో బడుగు-బలహీన వర్గాలకు చెందిన మహిళలే అధికంగా వున్నారు. గత 40 ఏళ్లకుపైగా ఐసీడీఎస్‌లో పని చేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం కనీసం వారికి వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించకుండా మోసం చేస్తూ అన్ని రాష్ట్రాల్లో కంటే తెలంగాణ రాష్ట్రంలోనే అంగన్‌వాడీలకు జీతాలు ఎక్కువ వున్నాయని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. అంగన్‌వాడీల సమస్యలను ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో విసిగి వేసారిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్లు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో ఆ రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో ప్రభుత్వాలు అంగన్‌వాడీలకు హెల్త్ కార్డులు ఇచ్చారు. పశ్చిమబెంగాల్, కెరళా రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్, పెన్షన్, పండుగ బోనస్‌లతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్‌వాడీ వర్కర్స్ పేరును టీచర్స్‌గా మార్చిండు కాని ఇప్పటి వరకు సమాన వేతనాలు ఇతర సౌకర్యాలు ఇవ్వడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిభవన్ సమావేశంలో ఇచ్చిన హామీలన్ని వెంటనే అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇవ్వాలని, అలాగే రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్, టీచర్లకు 5 లక్షలు, హెల్పర్లకు 3 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, అంగన్‌వాడీ ఉద్యోగులకు 1972 గ్రాట్యూటీ చట్టం వర్తింప చేయాలని, సుప్రీంకోర్టు జడ్జిమెంటును అమలు చేయాలని, ఆసరా పథకం, కళ్యాణ లక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు సమానంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులందరు సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమరశీ పోరాటాలకు సిద్ధం కావాలి.

## జెగురుగొండలో పోలీసులపై పీఎల్‌జీఏ విజయవంతం చేసిన ఆంబుష్

ఫిబ్రవరి 25 తేదీ 2023న సుక్మా జిల్లా జెగురుగొండా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పోలీసు కూంబింగ్ ఆపరేషన్ టీంపై పీఎల్‌జీఏ దాడి చేసింది. ఈ దాడిలో 6గురు పోలీసులు చనిపోయారు. 12 మంది పోలీసులు గాయాలయ్యారు. ఇదే రోజు గుండ్రాయి కొత్త పోలీసు క్యాంపు దగ్గర పీఎల్‌జీఏ ఒక ఔట్‌పోస్టు మీద దాడి చేయగా ఇందులో ఒక పోలీసు చనిపోయాడు. 4గురు పోలీసులు గాయపడ్డారు. ఈ దాడిలో పీఎల్‌జీఏ ఒక ఏకె 47, టూ ఇంచ్ మోటర్ ఒకటి, 9 ఎంఎం పిస్తోల్ ఒకటి, వాకీటాకీ జప్తుచేసుకున్నారు.




## కామ్రేడ్ బీమన్న ఎన్‌కౌంటర్ జరిగి నేటికి 31 ఏళ్లు

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెర్ల్యం గ్రామానికి చెందిన కామ్రేడ్ బీమన్న 31వ వర్ధంతి వేడుకలను అమరవీరుల బంధుమిత్రుల సంఘం ఆధ్వర్యంలో తన కుమారుడు శ్రీకాంత్ వర్ధంతిని ఘనంగా మార్చ్ 24న నిర్వహించారు. భూమి భుక్తి విముక్తి పోరాటంలో అసువులు బాసిన ఎంతోమంది అమరుల బాటలో ఈ బూర్జువ పెత్తనానికి కామ్రేడ్ ధర్మాజీ బీమన్న అలియాస్ బెస్త బీమన్న రైతు కూలి సంఘంలో చేరి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాడు. దొరల పెత్తనం, అణిచివేతకు తిరుగుబాటుగా పేద ప్రజల సమక్షంలో దొరలను శిక్షించినందుకు కా. బీమన్నను ఈ రాజ్యం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వెల్గటూర్ మండలం చెర్ల్యం సమీపంలోని గుట్టలో 1992లో బూటకపు ఎన్‌కౌంటర్ చేసి చంపింది. ఈ వర్ధంతి సభలో సుమారు 200 మందికిపైగా ప్రజలు పాల్గొని కామ్రేడ్ బీమన్నకు జోహార్లు తెలిపారు.



## ప్రశ్నాపత్రాల లీకేజీలో బాధ్యులైన బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌లను కఠినంగా శిక్షించండి!
## బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి!
## ప్రజాస్వామ్య తెలంగాణ కొరకు ఉద్యమించండి, నిరుద్యోగ సమస్య పరిష్కారమయ్యేవరకు పోరాడండి!

తెలంగాణలో పరీక్ష పేపర్ లీకుల వరస ఘటనలు నిరుద్యోగుల్లో, విద్యార్థుల్లో పెద్ద గందర గోళాన్ని,అభద్రతను సృష్టిస్తున్నాయి. కార్పొరేట్ విద్య సంస్థల పక్షాన కొమ్ముకాస్తున్న బీఆర్ఎస్, బీజేపి వారి ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. టీఎస్‌పీఎస్సీ గ్రూపు-1ప్రిలిమ్స్ పేపర్స్ లీకు, పదోవ తరగతి తెలుగు పరీక్ష పేపర్ లీకు, హింది పరీక్ష పేపర్ లీకు, ఊట్నూర్‌లో పదోవ తరగతి జవాబు పత్రాలు మాయం ఇలా రోజుకొక్కటి చొప్పున లీకులు జరుగుతున్న పట్టించుకోకుండా నిరుద్యోగుల, విద్యార్థుల భవిష్యత్‌ను గాలికి వదిలేస్తున్నారు.

గ్రూపు-1 ప్రిలిమ్ పరీక్ష పత్రాల లీకులో సాధారణ ఉద్యోగులను, ప్రశ్న పత్రాలను కొనుగోలు చేసిన వారిని నిందుతులుగా గుర్తించి 17 మందిని సిట్ అరెస్టు చేసి విచారించింది. సిట్ చేపట్టిన ఈ తతంగమంతా కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు వుంది. లీకు చేసిన అసలైన దోషులను వదిలేసి చిన్న, చిన్న నిందితులను మాత్రమే అరెస్టు చేసింది. కేటీఆర్ పీఎ ద్వారానే లీకు అయ్యాయని, కేసిఆర్ కార్యాలయం పాత్ర వుందని ఆరోపణలున్నప్పటికి వారిని కనీసం టచ్ కూడా చేయడం లేదు. టీఎస్‌పిఎస్సీ చైర్మన్ జనార్ధన్ రావును విచారించి వదిలేసిన తరువాత గ్రూపు-1ప్రిలిమ్స్‌తో సహా ఏఈ, డీఏఓ, టౌన్ ప్లానింగ్, వెటర్నరీ, యంవీఐ, గ్రౌండ్ వాటర్ మొత్తం ఏడు పరీక్షలకు సంబధించిన 15 ప్రశ్న పత్రాలు లీక్ అయిన విషయాన్ని సిట్ తేల్చి చెప్పింది ఇంతా భారీ స్థాయిలో ప్రశ్న పత్రాలు లీక్ కావడంతో పరీక్షలు రద్దు చేశారు. ఈ చర్యతో ఉద్యోగ నియమాకాలు నిలిచి పోయి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు నిరాశ ఎదురైంది,

ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే నిరుద్యోగ సమస్య తీరుతుందని ప్రత్యేక రాష్ట్రం కోసం విద్యార్థులు ముందు భాగాన నిలిచి తెగించి పోరాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో విద్యార్థులు ప్రాణ త్యాగం చేశారు. అనేక మందిపై కేసులు బనాయించబడి జైలుకెళ్ళారు. లాఠీ చార్జీలకు, తూటాల దెబ్బలకు గాయాల పాలయ్యారు. ప్రజల వీరోచిత పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పడింది. కాని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తమ కలలు సాకారం చేసుకోవాలనుకున్న నిరుద్యోగుల ఆశలు ఆవిరై పోయాయి. నీళ్ళు, నిధులు, నియమాకాలు దక్కుతాయనుకున్న ప్రజలకు తీరని ఆకాంక్షే మిగిలింది. తెలంగాణ వచ్చాక నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందే కాని తగ్గలేదు. ఇప్పుడు 30 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఖాళీగా వున్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. కాని ఎన్నికల గడువు దగ్గర పడుతున్న నేపధ్యంలో 80 వేల ఉద్యోగాలు ఇస్తామని కేసిఆర్ మోస పూరిత ప్రకటన చేశారు. ఇప్పటికి 80 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు ప్రకటించకుండా ఓట్ల ప్రయోజనాల కోసం నాన్చుతూ కాలం గడుపుతున్నారు. ప్రభుత్వం కొన్ని పోస్టుల బదిలీలు, ప్రమోషన్ల పేరుతో ఉద్యోగ భర్తీలను దాట వేస్తుంది. తెలంగాణ సాధించుకొని ఎనిమిదిన్నర యేండ్ల కాలంలో 75 వేల ఉద్యోగాలు ఇస్తే అందులో దోపిడి వర్గాల రక్షణ కోసం ఏర్పర్చుకున్న పోలీస్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగాలే 75 శాతం నియమించుకున్నారు తప్పా ఇతర రంగాలలో ఉద్యోగాల ఊసు లేదు. ఇప్పటి వరకు ఒక గ్రూపు-1 పరీక్ష కూడా నిర్వహించలేదు. నిర్వహించిన ఒకటి ప్రశ్న పత్రాలను రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ కార్యాలయం నుండి ఉద్దేశ పూర్వకంగా టీఎస్‌పిఎస్సీ ద్వారా లీకు చేయించి పరీక్షలను రద్దు చేశారు.

2022లో ఉపాధ్యాయ నియమాకాల కోసం ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించారు. ఈ అర్హత పరీక్షలో నాలుగు లక్షల మంది విద్యార్థులు అర్హత సాధించారు. వీరంతా టీఆర్‌టి నొటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికి ఎనిమిది నెలలు గడిచిన ప్రభుత్వం వాటి ఊసు ఎత్తడం లేదు. డీఎడ్, బీఎడ్ అభ్యర్థులు కూడా గురుకుల పాఠశాల టీచర్ల నొటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రాథమిక పాఠశాల నుండి యూనివర్శిటీల వరకు రెగ్యులర్ భోదకులు లేక విద్యా ప్రమాణాలు పడి పోతున్నాయి. దీనితో విద్యార్థులు అనివార్యంగా ప్రైవేట్ పాఠశాలలకో, కళాశాలలకో వెళ్తున్నారు. ఆతరువాత పాఠశాలలో తగిన సంఖ్య విద్యార్థులు లేరని, భోదన సిబ్బంది లేదనే అకారణంగా ప్రభుత్వ విద్యాలయాలను మూసి వేస్తున్నారు

అదేవిధంగా విఆర్ఓ పోస్టులను రద్దు చేస్తుంది. వీఆర్ఓలను ఇతర శాఖలోకి పంపించి రెవిన్యూ శాఖలోని ఖాళీలను టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయాలని చూస్తుంది. ఇది పూర్తి అన్యాయమైన చర్య. వీఆర్ఓలను రద్దు చేయడం అనేది రాజ్యంగ విరుద్దమంటూ రాష్ట్ర ప్రభుత్వ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ వీఆర్ఓలంతా కోర్టుకెక్కారు. అలాగే సింగరేణిలో చాలా కాలంగా ఉద్యోగ నియమాకాలు చేపట్టడం లేదు. క్యాజువల్ లేబర్స్‌ను రెగ్యూలరైజ్ చేయడం లేదు. కాని సింగరేణిని కార్పొరేట్ సంస్థలకు మాత్రం అమ్మేస్తున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాలను అమలులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నది. నిరుద్యోగులకు

ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రణాళిక వుండడం లేదు. ఉద్యోగాలు ఇవ్వాలనే ఉద్దేశం అంతకన్నా లేదు. అందుకే ఉద్దేశ పూర్వకంగా బాధ్యతారాహిత్యం, అలసత్వాన్ని ప్రదర్శిస్తుంది.

గ్రూపు-1, పదోవ తరగతి తెలుగు, హిందీ ప్రశ్న పత్రాల లీకులు వ్యవహారం తెలంగాణ సమాజాన్నే గందరగోళ పరుస్తున్నాయి. వరుస ఈ ఘటనలపై ప్రభుత్వం నుండి కనీసం జవాబుదారీ తనం లేకపోగా ప్రశ్న పత్రాలు లీక్ అవడం అనేది సాధారణమైందే అంటూ నిర్లజ్జగా ప్రకటించుకున్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు,విద్యార్థులు మంచి భవిష్యత్‌ను ఊహించుకొని ఆర్థిక ఇబ్బందులు ఎన్ని వున్నా ఉద్యోగాల పోటీలో లక్షల రుపాయాలు ఖర్చు చేసి యునివర్శిటీలలో, లైబ్రరీలలో, కోచింగ్ సెంటర్లలో కష్టబడి చదువుకొని పరిక్షలకు ప్రిపేర్ అయి వస్తే ప్రభుత్వం చేస్తున్న నిర్వాకం వల్ల విద్యార్థుల జీవితాలు నాశనమయి పోతున్నాయి.

**నిరుద్యోగులారా, విద్యార్థులారా**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల సమస్యలు ప్రజలను పీడుస్తున్నట్లుగానే నిరుద్యోగులను నిరుద్యోగ సమస్య పీడిస్తుంది. తెలంగాణ ఏర్పాటుకు ముందు కన్న కలలు పీడకలలుగానే మిగిలాయి. నియమాకాల విషయంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ పరిష్కరించడంలో విఫలం అయింది. దోపిడి పాలకులు పాలించినంత కాలం ఎన్ని ప్రత్యేక ఉద్యమాలు సాధించిన ప్రజల మౌళిక సమస్యలు పరిష్కారం కావు. తెలంగాణ ప్రజల కలలు సాకారం కోసం మరో తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం వుంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణ లక్ష్యం ఇంకా సాధించాల్సి వుంది. ప్రజా స్వామిక తెలంగాణ నిర్మించుకున్న నాడే నీళ్ళు, నిధులు, నియమకాలు, స్వాలంభన లభిస్తాయి. ఈ సమాజ భవిష్యత్ విద్యార్థులు, యువత చేతుల్లో వుంది.

ప్రజా స్వామిక తెలంగాణ కొరకై ఉద్యమించండి. నీళ్ళు, నిధులు, నియమకాలు దక్కే వరకు పోరాడండి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించుకొండి.

బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి.

ప్రశ్న పత్రాల లీకేజీలో బాధ్యులైన బీఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్, కేటిఆర్, బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌లను కఠినంగా శిక్షించండి.

## వీర మాత ఎగోలపు ఎంకవ్వకు జోహార్లు



2 ఏప్రిల్ 2023న పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఎగోలపు ఎంకవ్వ అనారోగ్యంతో మరణించింది. ఎంకవ్వ 80 సంవత్సరాల క్రితం కమాన్‌పూర్‌లో జన్మించింది. రాణాపూర్‌లో భూస్వాముల దౌర్జన్యాలను, దోపిడీలను, అణచివేత, వెట్టిచాకిరి రకరకాల హింసలను చూసింది. ఆ హింసలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో పాల్గొని మద్దతునిచ్చింది. రాణాపూర్ గ్రామం ఒక పోరాటాల గడ్డ. తన కొడుకు ఎగోలపు మల్లేశ్ (కమలాకర్)ను వెంకవ్వ ప్రజలకోసం చివరి వరకు పోరాడాలని పీపుల్స్‌వార్ పార్టీలో పనిచేయడానికి పంపిన గొప్ప త్యాగమూర్తి ఎంకవ్వ.

ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొంది. తన కొడుకు ఆచూకి కోసం ఎన్నో సార్లు పోలీసులు కొట్టారు, చిత్రహింసలు పెట్టి మానసికంగా వేధించారు, ఇల్లు కూల్చి నీడలేకుండా చేసినా ఎన్నో కష్టాలను భరించింది కానీ పోలీసులకు తలవంచకుండా చివరి వరకు బ్రతికింది. కొడుకు ఉద్యమ బాటను వదిలి ఇంటికి రావాలని ఏ రోజు తను కొరుకోలేదు. ప్రజల కోసం చివర వరకు పనిచేయాలని కోరుకున్న గొప్ప ఆదర్శమూర్తి.

ఎంతో అల్లారు ముద్దుగా పెంచిన (మల్లేశ్)ను గుర్తుచేసుకుంటూ వృద్ధాప్యంతో కడసారి చూడకుండానే కన్నుమూసిన ఎగోలపు ఎంకవ్వకు మావోయిస్టు పార్టీ జేఎమ్‌డబ్ల్యూపీ డివిజన్ కమిటీ తలవంచి వినమ్రంగా విప్లవజోహార్లు అర్పిస్తూ తన బంధుమిత్రులకు ప్రగాఢసంతాపాన్ని తెలియజేసింది.

# అభయారణ్యాలను రద్దు చేసేంత వరకు ఉద్యమాలను ఉధృతం చేద్దాం

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర వ్యాప్తంగా దట్టమైన అటవీ ప్రాంతాలల్లో జీవిస్తున్న ఆదివాసీలను అడివి నుండి ఖాళీ చేయించడం కోసం వన్య ప్రాణుల సంరక్షణ అంటూ వన్య మృగాలను కాపాడటం కోసం ముందుకు వచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. అభయారణ్యాలు, టైగర్‌జోన్‌లు, కోర్ జోన్‌లు, బఫర్ జోన్‌ల పేర్లతో గ్రామాలకు గ్రామాలను ఖాళీ చేయిస్తున్నారు. వన్య ప్రాణులను రక్షించడం కోసం వున్న మానవత్వం మనుషులను మనుషుల్లాగా చూడటంలో... వారి ప్రాణాలకు రక్షణ కల్పించటంలో, జీవనావాసాలు ఏర్పాటు చేసి నిర్మించటంలో మనుషులు జీవిస్తున్న గ్రామాలను ఖాళీ చేయిస్తున్నప్పుడు ఎటువంటి మానవత్వం రాష్ట్ర ప్రభుత్వానికి మనుషుల విషయంలో కనిపించడం లేదు. కానీ వన్య ప్రాణుల మనుగడకు ఆటంకంగా వున్న వన సమూహాలను, జన సంచారాన్ని లేకుండా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం 2012లో మొదటి సారిగా వన్య సంరక్షణ పేరుతో గ్రామాలను ఖాళీ చేయించే ప్రతిపాదన తెచ్చింది. దానిని అమలు చేస్తూ ఏటా కోట్లకుకోట్లు ఖర్చు పెడ్తున్నాయి. వన్య ప్రాణుల సంరక్షణ కోసం అడవుల్లో చెక్‌డ్యాంలు, సాసర్‌పిట్లు, సోలార్ బోర్‌వెల్స్, సహజ నీటి కుంటలు, గడ్డి మైదానాలను ఏర్పాటు చేస్తున్నది.

రాష్ట్ర వ్యాప్తంగా... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ రిజర్వు ఏరియాలోని గ్రామాలైన మైసంపేట, రాంపూర్ కోర్ ఏరియాలో మొత్తం 39 గూడేలు ఉన్నాయి. ఇందులో నుండి 15 గూడేలనే మొదటి ప్రాధాన్యత కింద తీసుకున్నారు. (అంటే వీటిని ముందు ఖాళీ చేయించడం అన్నమాట). ములుగు జిల్లా కన్నాయిగూడెం, ఎటూరునాగారం, తాడ్వాయి, మంగపేట, గోవిందరావుపేట మండలాల పరిధిలో మొత్తం 53 గొత్తికోయ గ్రామాలను ఖాళీ చేయాలని ప్యాకేజీలు ఇచ్చి మైదాన ప్రాంతాల్లో పునరావాసం కల్పిస్తామని అల్లిబుల్లి కబుర్లు చెబుతూ ఆదివాసీ ప్రజలను మభ్య బుచ్చుతున్నారు. మహాబూబాబాద్‌తో పాటు పక్కనే వున్న వరంగల్ జిల్లా ఖానాపుర్ మండలం చిలకమ్మ నగర్ ఆదివాసీ గూడేలను మరియు దొరవారి తిమ్మాపురాన్ని ఫస్టు ఖాళీ చేయించాలని అధికారులు ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల, పినపాక, అడవి రామారం, కాచనపల్లి, బాటన్న నగర్‌లను మరియు నల్లమలలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో కోర్ ఏరియాలో వున్న చెంచుల పెంటలను ఖాళీ చేయించి ఒక్కో కుటుంబానికి రూ. 15 లక్షలు చొప్పున వెలకట్టి ఉన్న ఊరును, కన్నతల్లి లాంటి భూములను, ఉన్న ఇండ్లల్లో నుండి గెంటి వేయయాలని చూస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

అడవుల్లో నివసిస్తున్న వన్య మృగాల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గూడేలపై కన్నేసింది. నల్లమల డీప్ ఫారెస్టుతో పాటు తెలంగాణలోని కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో టైగర్ జోన్లను ఏర్పాటు చేసి ఖనిజ సంపదలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం కోసమే.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడవుల అభివృద్ధి, పులులు, వన్య ప్రాణలపై ప్రత్యేక శ్రద్ధపెట్టి ఏటా 5 కోట్లు వెచ్చిస్తుంది. డివిజన్ పరిధిలో 95 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ ప్రాంతం వుంది. అడవుల్లో జంతువుల కోసం నీటి వసతి చెక్‌డ్యాంలు, సాసర్‌పిట్లు, సోలార్‌బోర్‌వెల్స్, సహజ నీటి కుంటలు, 1000 హెక్టార్లలో గడ్డి మైదానాలు, వాచ్ టవర్స్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు, హరితహారం పేరుతో పలుచబడ్డ అటవీ ప్రాంతాలల్లో మొక్కల పెంపకం వంటి చర్యలు చేపట్టింది.

రక్షిత అటవీ ప్రాంతాలు, పులుల ఆవాసాలను మరింత అభివృద్ధి చేయటమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కవ్వాల్ రిజర్వు నుంచి గ్రామాల తరలింపు పురోగతి, హరిత వనాల్లో మొక్కలు నాటడం, అర్బన్ పార్కులను అభివృద్ధి చేయడంతో గ్రామాల తరలింపు ప్రక్రియను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించింది. రక్షిత ప్రాంతాలు, పులుల ఆవాసాలకు అడవుల్లో మనుషులు, పెంపుడు జంతువుల ద్వారా తలెత్తే సమస్యలను తగ్గించటమే లక్ష్యంగా పని చేయాలని, అన్ని హరిత వనాల్లో వంద శాతం (సాచురేషన్ బేసిన్) చిక్కటి పచ్చదనం పెంచేల పెద్ద మొక్కలు నాటాలని, నర్సరీల ఏర్పాటు పూర్తి కావాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. కానీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 7.16 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ ప్రాంతం విస్తరించి వుంది. కొమురంభీం జిల్లాలో చింతలమానెపల్లి, బెజ్జూరు, సిర్పూర్(టీ), తిర్యాణి, కెరమెరి, వాంకిడి, ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్ ఆదిలాబాద్ గ్రామీణం, నిర్మల్ జిల్లాలోని కడెం, ఖానాపుర్, మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు, వేమనపల్లి, నెన్నెల, తిర్యాని మండలంలోని లొద్దిగూడా, గుండాల, మంగీ అటవీ ప్రాంతాలల్లో నుండి పెద్దపెద్ద చెట్లను నరికి కలప రవాణాను హైదరాబాద్‌కు చేరుస్తున్నారు. ఈ కలప స్మగ్లింగ్‌ను అటవీ అధికారులు దగ్గరుండి చేయిస్తున్నారు. మళ్లీ అడవులు పల్చబడ్డాయని హరితహారం పేరుతో మొక్కలు నాటించడం లాంటి నాటకాలు ఆడుతున్నారు. ఈ కలప స్మగ్లింగ్ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు తెలియకుండా జరుగుతుందా? అడవిని ఒకవైపు విధ్వంసం చేస్తూనే మరొకవైపు అటవీ సంరక్షణ అంటూ నీతి మాటలు పలకడం ఎవరికి నచ్చుతుందో మరి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ లాంటి వాళ్లకేనేమో.

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ కారిడార్ అడవులు పులులకు అడ్డలుగా మారాయి. కాగజ్‌నగర్, సిర్పూర్, కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, దహెగాం, పెంచికల్‌పేట, మండలాల్లో అనుకోడగుట్ట, తోళ్ల మడుగు, ఎర్రగుంట, జబ్బరిలొద్ది, దొడ్డిబాయి, సిద్దేశ్వరగుట్ట, పులిపాగ, చిలుకల భీమన్నలొద్ది, దొంగ చెలిమా తదితర ప్రాంతాలు అనుకూలమైన ఆవాస ప్రాంతాలుగా వున్నాయని, ఇక్కడ పులులు 10-12, చిరుతలు 15-20 అలాగే నీల్గాయి, సాంబార్, కృష్ణ జింకలు, చుక్కల దుప్పులు, అడవి దున్నలు, కొండగొర్రెలు, అడవి కుక్కలు, తోడేళ్లు, నక్కలు అనేక రకాల జంతువులకు ఈ అడవి ఆవాసంగా మారింది. ఇంకా ఇక్కడ వన్య మృగాలు చాలవన్నట్టుగా అంకుసాపురం అటవీ ప్రాంతంలో నెహ్రూ జూపార్క్ నుంచి తీసుకొచ్చిన వన్య మృగాలను కూడా వదిలిపెట్టారు. సుమారు 300 రకాల పక్షులు ఈ అటవీ ప్రాంతంలో జీవిస్తున్నాయి.

అడవి పుట్టినప్పటి నుండి మూల వాసీలు అయిన ఆదివాసీలు శతాబ్దాలు, దశాబ్దాల కాలం నుండి అడవిలోనే పుట్టి, అడవిలోనే పెరిగి అడవిలోనే వ్యవసాయం, పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పుడు ఇక్కడి నుండి గ్రామాలను ఖాళీ చేసి వెళ్లిపొమ్మంటే వాళ్లు ఎక్కడికి పోతారు? ప్రజా ప్రతినిధులకు, నాయకులకు చెప్పుకుందామంటే ఎవరు వింటారు అడవి బిడ్డల గోడును... అడవుల్లో బ్రతికే వన్య ప్రాణులకన్నా హీనమైపోయామా... మమ్మల్ని అడవుల నుండి గెంటివేయడానికి ఎవరికి హక్కు లేదు. అడవి మాది. అడవిపైన హక్కులు మావి. ఆనాది నుండి అడవిలో జీవిస్తున్న ఆదివాసీల కోసం చేసిన 5వ, 6వ షెడ్యూల్, 1/70, పెసా చట్టాలు ఏమైపోయాయి? ఆదివాసీల కోసమే చేసిన చట్టాలన్నింటిని తుంగలో తొక్కి వాటి ఆనవాళ్లు లేకుండా, ఆదివాసీలకు మనుగడ లేకుండా చేయడం కోసం ఆదివాసీలను అడవుల్లో నుండి గెంటివేయాలని చూస్తే వూరుకునేది లేదని ఆదివాసీలు పోరాడుతూ వుంటే అభయారణ్యాలు, టైగర్‌జోన్‌లు, రిజర్వు జోన్‌లు, బఫర్ జోన్‌లకు ప్రాధాన్యత ఇస్తే ఆదివాసీలకు మనుగడ లేకుండా పోతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు తెచ్చిన ఈ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని, రద్దు అయ్యే వరకు అదివాసీలు, గైరాదివాసీలు, రైతులు, విద్యార్థులు మేధావులు, మహిళలు అందరు ఐక్యంగా ఉద్యమించాలని, ఆదివాసీల మనుగడకు ముప్పుగా మారిన అభయారణ్యాలను ఎత్తి వేయాలని, కొత్తగా తీసుకవచ్చే అభయారణ్యాలను నిలుపుదల చేసే వరకు ఐక్యంగా పోరాడుదాం. ✪

## విప్లవోద్యమ కృషిలో లక్ష్మి పాత్ర మరువలేనిది



2023 జనవరి 14 తేదీన కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన మావోయిస్టు నేత మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ భార్య మాచర్ల లక్ష్మి [60] అనారోగ్యంతో మృతి చెందారు. లక్ష్మి 15 ఏళ్ల వయస్సులో 1972లో రోమన్ క్యాథలిక్ సంప్రదాయాల ప్రకారం ఏసోబుతో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. లక్ష్మి 70వ దశకంలో ఎగిసిపడిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాల వర్గ రాజకీయాలతో ఉత్తేజితురాలై విప్లవ రాజకీయాలను ఒంటపట్టించుకుంది. అప్పటి నుంచి తన వంతు బాధ్యతగా శక్తి మేరకు ప్రజలకోసం పనిచేసింది. దళాలకు, పార్టీ నాయకత్వానికి షెల్టర్ ఇవ్వడం, రక్షణనివ్వడం, భోజనాలు ఏర్పాటు చేయడం వంటి పనులు చేస్తూ తన ఇంటిని షెల్టర్‌గా మార్చింది. అమరుడు కా. పులి అంజన్న, తాత, శ్రీమన్నారాయణలతో పాటు ఇప్పుడు ఉద్యమంలో కొనసాగుతున్న కొద్దిమంది కా. లక్ష్మికి పరిచయము. ఆర్ఎస్‌యూలో పనిచేసిన విద్యార్థులలో తనకు తెలియనివారు లేరు. విప్లవ మహిళా సంఘంలో పనిచేస్తూ సారా వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొన్నది. విప్లవ రాజకీయలపట్ల తనకున్న నమ్మకం, అంకిత భావాన్ని గమనించిన పీపుల్స్‌వార్ స్థానిక పార్టీ 1985లో కా. లక్ష్మికి పార్టీ సభ్యత్వం ఇచ్చింది. నిర్బంధం పెరిగి తన భర్త పూర్తికాలం కార్యకర్తగా పోవడంతో ఇల్లు, పిల్లల బాధ్యతలన్నింటిని తానే మోసింది. తన భర్త జాడ చెప్పమని పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి ఒత్తిడిచేయడం, వ్యవసాయాన్ని అడ్డుకోవడం, ఇల్లుకూల్చడం వంటి పోలీసుల మానసిక వేధింపులను, నిర్బంధాన్ని నిర్భయంగా ఎదుర్కొంది. కా మాచర్ల లక్ష్మి పట్టుదల, అంకితభావం, సేవాదృక్పథం మనందరికి ఆదర్శం, ఆచరణీయం. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్రకమిటీ కా. లక్ష్మికి వినమ్రంగా జోహార్లు అర్పిస్తుంది.

# జాతీయ నూతన విద్యా విధానం రద్దు అయ్యేంత వరకు పోరాడుదాం!

ప్రపంచంలోనే అతిపెద్ద దేశాలల్లో మన భారతదేశం రెండవ స్థానంలో వున్నది. అతిపెద్ద విద్యా వ్యవస్థలో భారత్ కూడా ఒకటి. సుమారు 15 లక్షలకుపైగా పాఠశాలలు, 96 లక్షలకు పైబడిన ఉపాధ్యాయులు, 26 కోట్లకు మించిన విద్యార్థులతో మన విద్యా వ్యవస్థ వున్నది.

సూచీ వర్గీకరణకు వేరువేరు అంశాల ఆధారంగా పాయింట్లను కేటాయించింది. జిల్లా విద్యా సమాచార వ్యవస్థ (యూడైస్ప్లస్), జాతీయ సాధన సర్వే (ఎన్ఏఎస్) నియమించింది. తరగతి గదుల నిర్వహణ, మౌళిక సదుపాయాలు, విద్యార్థులకు సౌకర్యాలు, బడిలో భద్రత, చిన్నారుల రక్షణ, డిజిటల్ అభ్యాసనం, పాలన ప్రక్రియ వంటి విషయాలను పరిగణనలోకి తీసుకొని సర్వేలు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌళిక వసతులు, నిరంతర పర్యావేక్షణ, మంచి వాతావరణం లేకపోవడంతో విద్యా విధానం ముందుకు పోవడం లేదు. అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై కేంద్రీకరించి కావలసిన సదుపాయాల కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీనితో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల నియామకం చేయడం లేదు.

కేంద్ర విద్యాశాఖ ప్రతియేట 29 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలో పాఠశాలల విద్య స్థితిగతులపైన, పనితీరు గ్రేడింగ్ సూచికలను విడుదల చేస్తుంది. షాగున్, మధ్యహ్న భోజన పథకం, యుడైస్, జాతీయ సాధన సర్వే మరియు జాతీయ విద్య పరిశోధన సంస్థ గణంకాల ఆధారంగా పీజీఐ గణాంకాలను విడుదల చేస్తోంది.

కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రభుత్వ విద్యా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా జాతీయ నూతన విద్యావిధానం తీసుకువచ్చింది. దీనితో దాదాపు దేశంలో 90 శాతం విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందే హక్కును కోల్పోయారు. విద్య వ్యాపారీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబిసీ, మైనార్టీలకు సామాజిక న్యాయాన్ని దూరం చేసే విధానమే నూతన జాతీయ విద్యా విధానం. మైనారిటీ పరిశోధక విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్షిప్లను రద్దుచేసి ఉపకార వేతనాల సహాయంతో లక్షలాది మంది మైనారిటీ పరిశోధక విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని వట్టి పలుకులు పలుకుతున్నది ప్రభుత్వం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంతో వారిని పరిశోధన రంగానికి దూరం చేయడానికే మోడీ ప్రభుత్వం కుట్ర పన్నింది. పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ విద్యా రంగం సంక్షోభంలోకి నెట్టివేసి, కార్పొరేట్ విద్యా సంస్థలు కుప్పలు-తెప్పలుగా పెరుగుతున్నాయి.

రాష్ట్రంలో 26065 ప్రభుత్వ పాఠశాలలు వుంటే మన ఊరు-మన బడి, మన బస్తి-మన బడి కార్యక్రమంలో 9,123 పాఠశాలలు చేర్చి 1000 పాఠశాలలను కూడా ఎంపిక చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో 20,519 టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. 22 జిల్లాల్లో విద్యాధికారులు లేరు. కళాశాల విద్యలో 7,550 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, యూనివర్సిటీల్లో 2,560 టీచింగ్, 3,000 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా వున్నాయి.

ప్రభుత్వాలు పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలల్లో టీచింగ్ పోస్టులను భర్తి చేయకుండానే స్కోరు సాధించే జిల్లాలను దక్ష్, 81-90 శాతం ఉత్కర్ష్, 71-80 శాతం అతి ఉత్తమ్, 61-70 శాతం ఉత్తమ్ లాంటి కేటగిరీలు చేశాయి. 2018-2019లలో అతి ఉత్తమ్ గ్రేడ్లో 49 జిల్లాలు వున్నాయి. టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం ద్వారా తెలంగాణలో 2019-2020లో పాఠశాలలల్లో విద్యా నాణ్యత కుంటుపడి పోయింది.

### భారత్లో గుజరాత్ మోడల్ అంటే.....

గుజరాత్ మోడల్ అంటే? స్కూళ్ళ మూసివేత, నిరుద్యోగ యువత ఆత్మ హత్యలు, మైనారిటీలకు స్కూళ్ళల్లో ప్రవేశాల నిరాకరణ, ఉద్యోగ పరీక్ష పేపర్ల లీకేజి, మహిళలపై అత్యాచారాలు చేసిన కామాందులకు శిక్షలు వేయకపోవడం, మత మైనారిటీలపై దాడులు చేసి హత్యలు చేసిన శిక్షించకపోవడం, ఈ రెండేండ్ల కాలంలో విలీనం పేరుతో ఆరువేల స్కూళ్ళు మూసివేయడం అన్నమాట. ఇప్పుడున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్ కోసం అదాని, అంబాని చేతుల్లోకి వెళ్ళాయి. గుజరాత్ పెట్టుబడి దారుల ఆధీనంలోకి భారత నవరత్నాలు వెళ్ళాయి. దేశ ఐక్యత కోసం ఒకే దేశం, ఒకే భాష, ఒకే నేత నినాదంతో మోడి సర్కార్ (మనువాదాన్ని, బ్రాహ్మణిజాన్ని) సంఘ్ పరివార్ ఆలోచన విధానాలను బలవంతంగా అమలు చేస్తోంది. కులం, మతం పేరుతో దేశాన్ని విభజించి పాలించు అనే కుట్రను యోజనబద్ధంగా అమలు చేస్తోంది. రాజ్యాంగంలో కల్పించిన హక్కులకు తూట్లు పొడుస్తూ విద్యను వ్యాపారంగా మార్చి కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తోంది.

### నూతన జాతీయ విద్యా విధానం అంటే మనుధర్మాన్ని పాఠ్యాంశాల్లో చేర్చడమే

బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కాషాయీకరణ చేయాలనే కుట్రతో ముందుకు తీసుకువచ్చింది. ఏ రాష్ట్రానికైన సొంత భౌగోళిక నిర్మాణం, సంస్కృతి, సామాజిక, రాజకీయ అంశాలు, ప్రాంత పరిస్థితులపై అవగాహన, ఆ ప్రాంత పాఠశాలల్లో బోధిస్తారు. కాని మోడీ ప్రభుత్వం కాలం చెల్లిన మనువాదాన్ని పాఠ్యాంశాల్లో చేర్చి పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడాలని చూస్తున్నది. ప్రాథమిక దశలోనే పసి పిల్లల మెదల్లలోకి మనువాద విష సంస్కృతిని చొప్పించడానికి కుట్ర పూరితంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని ముందుకు తీసుక వచ్చింది.

(మిగతా 23వ పేజీలో....)

# బీడీ కార్మికుల జీవో నెంబర్ 41 అమలు కొరకు పోరాడండి

రెక్కాడితే డొక్కాడని ఈ రోజుల్లో బీడీ కార్మికుల బతుకుల్లో మార్పు రావడం లేదు. పొద్దంతా పని చేసినా పూట గడవడం కష్టంగా మారింది. ఎన్నో బాధలు భరిస్తూ కష్టపడి పని చేసిన కూలీ డబ్బులు రావడం కష్టంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి బీడీలు చుట్టిన తగిన ఫలితం దక్కడం లేదు. ప్రతీరోజు బీడీలు చుట్టినందుకు శ్రమకు తగిన ఫలితం రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాసిరకం తునికాకు అంటగట్టి నాణ్యమైన బీడీలు తీసుకురావాలని హుకుం జారీ చేయడంతో వారి పరిస్థితి మొదటికే వచ్చింది. ప్రతీరోజు ఎన్నో అవస్థలు ఎదుర్కొని కష్టపడిన ఏమాత్రం ఫలితం దక్కడంలేదు. అక్షరాలు రాని అమాయక బీడీ కార్మికుల పరిస్థితులను అర్థం చేసుకొని అనేక మోసాలకు గురి చేస్తున్నారు. తూకంలో మోసంతో అమాయక బీడీ కార్మికులు ప్రతీరోజు మోసాలకు గురికావడం తప్పడం లేదు. ఎన్నికల్లో రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో వారి బతుకులు చీకటిలోకి నెట్టివేయ బడుతున్నాయి. ఎవరో వస్తారు, ఏదో చేస్తారు అనే మాటలు నమ్మకుండా దేవుడిపై భారంవేసి పని చేసుకుంటున్నారు. బీడీ కార్మికుల కోసం గతంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో దిక్కు తోచని పరిస్థితులు దాపురించాయి. ఎన్నో ఒత్తిడులను ఓర్చుకుంటూ పనులను కొనసాగిస్తున్నా అవస్థలు తప్పడం లేదు. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వ్యవసాయం తరువాత బీడీ పరిశ్రమను నమ్ముకొని జీవిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉంటుంది. బీడీ యాజమాన్యాల బాధలు భరించలేక ప్రతీరోజు ఎన్నో అష్టకష్టాలు పడుతున్న వారి బాధలు వర్ణనాతీతం. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో, ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితులు వారివి. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో దాదాపు 6 లక్షల మంది బీడీ కార్మికులుగా పని కొనసాగిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ మహిళలు పని చేస్తున్నారు.



జీవన భృతి కల్పించాలని బీడీ కార్మికుల ఆందోళన

**సరిపోయే పని దినాలు లేక తప్పని ఇబ్బందులు**

బీడీ కార్మికులకు ఒక నెలలో సరిపోయే పని దినాలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఒక నెలలో కనీసం 15 రోజులు కూడా పని దినాలు లేకపోవడంతో బతుకులు భారంగా మారాయి. ప్రభుత్వ జీవో ప్రకారం సరిపోయే పని దినాలు కల్పించాలని ఆధారాలు ఉన్నప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. ఎన్నో ఇబ్బందులు పడుతూ పని చేస్తున్న సరైన పని దినాలు కల్పించడంలో సంబంధిత యాజమాన్యాలు పూర్తి వెనుకడుగు వేయడంతో బీడీ కార్మికులకు తిప్పలు తప్పడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రెక్కాడితే గాని డొక్కాడని ఈ రోజుల్లో కనీస పని దినాలు కల్పించక పోవడంతో వారిని తీరని ఆవేదనకు గురి చేస్తుంది.

**తూకంలో మోసం బీడీ కార్మికులకు శాపం**

బీడీ కార్మికులు ప్రతీరోజు అనేక మోసాలకు గురవుతున్నారు. నాసిరకం తునికాకు అంటగట్టి నాణ్యమైన బీడీలు తీసుకురమ్మని చెప్పడంతో బయట వ్యక్తుల వద్ద తునికాకు కొని బీడీలు సమర్పించవలసి వస్తుంది. ప్రతీరోజు సంబంధిత బీడీ ఏజెంట్‌లతో అనేక బాధలు భరించవలసిన పరిస్థితులు వున్నాయి. పొద్దంతా పని చేసిన బీడీలు ఇచ్చే సమయంలో అనేక అవమానాలను భరించ వలసి వస్తుంది. బీడీ కంపెనీ ఏజెంట్లు అనేక రకాలైన మోసాలకు గురిచేయడంతో అనేక ఇబ్బందులను సృష్టించడం చేత బాధలు తప్పడం లేదు.

**గుల్లకట్ట పేరుతో కార్మికులను దోపిడీ**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో శివాజీ, దేశాయ్, చార్‌భాయ్, మారుతి, 1514 తదితర బీడీ కంపెనీల్లో వేలాది మంది బీడీ కార్మికులు పని చేస్తున్నారు. ఒక్కొక్క కంపెనీ ఒక్కొక్క రకంగా బీడీ కార్మికులను దోచుకుంటున్నారు. కొన్ని కొన్ని కంపెనీల్లో గుల్లకట్ట పేరుతో బీడీ కార్మికుల నుంచి 1 నుండి 2 వరకు అదనంగా బీడీ కట్టలను తీసుకుంటున్నారు. ఇదేమని అడిగినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అంతా మా ఇష్టం మీరేమి చేసుకుంటారో చేసుకోండి అనే చందంగా తయారైంది, బీడీ ఏజెంట్ల ఆగడాలను అడిగేవారు కరువయ్యారు. అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అమలుకాని ప్రభుత్వ జీవోలు-మారని పరిస్థితులు**

గతంలో రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో బీడీ కార్మికుల పరిస్థితి మొదటికి వచ్చింది. ఎన్నికల్లో

ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణి అవలంభించడంతో వారికి శాపంగా మారాయి. బీడీ కార్మికుల సమస్యల సాధన కోసం 32 రోజులు సమ్మె చేసిన ఫలితం దక్కలేదు. జీవో నెంబర్ 41ని అమలు చేయాలని సమ్మె చేసిన అమలుకు నోచుకోలేదు. జీవో నెంబర్ 41ని అమలు చేస్తే బీడీ కార్మికులకు తగిన ఫలితం వచ్చేది. దానిని తుంగలో తొక్కి కొత్త జీవో తీసుకురావడంతో బీడీ కార్మికులు తీరని ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది.

## గాడి తప్పుతున్న బీడీ కార్మికుల బతుకులు

బీడీ పరిశ్రమను నమ్ముకొని జీవిస్తున్న వారి జీవితాల్లో వెలుగులు నింపటం లేదు. ఇంకా ఎన్ని రోజులైనా తమ బతుకుల్లో మార్పు వస్తుందని అనుకున్నా ఎలాంటి ఫలితం లేదు. బీడీలు చుట్టే సమయంలో క్యాన్సర్ తదితర వ్యాధులు వస్తాయని అనుకున్నా పరిస్థితులకు అనుగుణంగా పని చేయవలసి వస్తుంది. ప్రభుత్వం తమకు ఎప్పటికైనా న్యాయం చేస్తుందనే నమ్మకంతో పని చేస్తున్నారు.

## బీడీ కార్మికులకు అందని ప్రభుత్వ ఫలితాలు

ప్రభుత్వం బీడీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన ఆచరణలో సాధ్యం కావడం లేదు. బీడీ కార్మికులకు ఇళ్ల సౌకర్యం, వైద్య సౌకర్యాలు తదితర వాటిని కల్పించడంలో వెనుకంజలో వున్నాయి. ఎన్నికల్లో రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బాధ్యతగా వ్యవహరించక పోవడంతో వీరు దుర్భర జీవితాలు అనుభవించవలసి వస్తుంది.

## ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

బీడీ కార్మికుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఎంతో కష్టపడి పని చేస్తున్న వారి పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అని బీడీ కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎన్నో రకాలుగా మేము నష్టపోతున్నాం

ప్రతిరోజు మేము ఎన్నో రకాలుగా మోసపోతున్నాం. ఎంత కష్టపడి పని చేసిన సరైన డబ్బులు రావడం లేదు. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. నెలకు 15 రోజులు కూడా పని ఉండడం లేదు. ఎట్లా బతకాలో ఏమి చేయాలో తెలియడం లేదు. ప్రభుత్వం బీడీ కార్మికులకు న్యాయం చేయాలి.

## ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

నూతన ఆర్థిక విధానాల మూలంగా (ఎల్‌పీజీ) బీడీ కార్మికుల జీవితాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక విధానాల వల్ల బీడీ పరిశ్రమలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం అవుతున్నాయి. బిజేపి ప్రభుత్వం కాని, బీఆర్ఎస్ ప్రభుత్వం కాని బీడీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం బీడీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, బీడీ కార్మికుల సమస్యల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయవలసిన అవసరం ఉంది. జీవో నెంబర్ 41 అమలు కొరకు తెలంగాణ బీడీ కార్మికులందరు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి. ✪

---

**విజయం సాధించడానికి, సోషలిజం నిర్మించి, దృఢపర్చడానికి, కార్మికవర్గం ద్విముఖ, లేదా ద్వంద్వ కర్తవ్యం నిర్వర్తించాలి. మొదటిది, అది పెట్టుబడి మీద చేసే విప్లవాత్మక పోరాటంలో తన మహోన్నత వీరత్వం ద్వారా దోపిడీ చేయబడే శ్రామిక ప్రజాబాహుళ్య మంతటిని ఆకర్షించాలి. వాళ్లను ఆకర్షించి, వ్యవస్థీకరించి, బూర్జువా వర్గాన్ని కూలదోయడానికి, బూర్జువా వర్గ ప్రతిఘటనను పూర్తిగా అణచివేయడానికి చేసే పోరాటంలో వాళ్లను నడిపించాలి. రెండవది, అది కొత్త ఆర్థిక అభివృద్ధి బాట మీదికి, ఒక కొత్త సామాజిక సంబంధాన్ని, ఒక కొత్త శ్రమ క్రమశిక్షణను, సరికొత్త శాస్త్ర విజ్ఞానాన్ని, పెట్టుబడిదారి సాంకేతిక విజ్ఞానాన్ని, భారీ సోషలిస్టు పరిశ్రమలను సృష్టించే వర్గ చైతన్యపూరిత కార్మికుల సామూహిక సంస్థలతో సమ్మేళనం చేసే కొత్త శ్రమ వ్యవస్థీకరణను సృష్టించడం వైపు దోపిడీ చేయబడే శ్రామిక బాహుళ్య మంతటిని, పెటీబూర్జువా అంశాలను కూడా నడిపించాలి.**

**రెండవ కర్తవ్యం మొదటిదాని కంటె కష్టమైనది. ఎందుకంటే వీరావేశపు ఒంటరి చర్యలచేత దానిని నిర్వర్తించడం సాధ్యం కాదు. దానికి సాదా రోజువారి పనిలో అత్యంత దీర్ఘమైన, పట్టు విడవని, కష్టమైన సామూహిక వీరత్వం అవసరం. కానీ మొదటి దానికంటె యీ కర్తవ్యం ముఖ్యమైనది. ఎందుకంటే కొత్త, ఉన్నత సామాజిక ఉత్పత్తి విధానం మాత్రమే, పెట్టుబడిదారి, పెటీబూర్జువా ఉత్పత్తి స్థానంలో భారీ సోషలిస్టు ఉత్పత్తిని పెట్టడం మాత్రమే. బూర్జువా వర్గం మీద విజయాలకు కావలసిన బలానికి ప్రగాఢమైన మూలంగా, యీ విజయాల సుస్థిరత్వానికి, శాశ్వతత్వానికి ఏకైక హామీగా వుండగలదు.**

**కామ్రేడ్ లెనిన్**

# కోరెగడ్డ నిర్వాసిత రైతులు- కూలీలు కాగితపు రూపాయల నష్టపరిహారం కోసమే కాకుండా ప్రత్యామ్నాయ జీవనాధారమైన "సాగు నీరుతో కూడిన సాగు భూములకై" ఉద్యమాన్ని ఉధృతం చేయండి! ప్రభుత్వ మెడలు వంచడానికై మిలిటెంట్ పోరాటాన్ని కొనసాగించండి!

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాననే దృఢసంకల్పంతో ప్రజలు డిమాండ్ చేయకుండానే ప్రజాభిప్రాయం సేకరించకుండానే బలవంతంగా ప్రజలను నిర్వాసితులను చేస్తూ నీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాడు, నిర్మిస్తున్నాడు. ఇప్పటికీ నిర్వాసిత ప్రజలకు సరైన న్యాయం చేసింది లేదు. ఉదాహరణగా చెప్పుకోవాలంటే జీవనోపాధిని, జీవనాధారాన్ని కోల్పోతున్నామన్న భయంతోనే మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్వాసిత రైతులు, వ్యవసాయ కూలీలు ఆత్మహత్యలు చేసుకున్నవి మన కండ్లముందు ఉండనే ఉన్నవి. నిర్వాసిత రైతులు, వ్యవసాయ కూలీలే కాక నీటి ప్రాజెక్టుల కింద భూములు వున్న రైతులు, వ్యవసాయ కూలీలు ప్రతియేటా వేలల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నేషనల్ క్రైం రికార్డు బ్యూరో గణంకాలు తెలుపుతున్నాయి మన బంగారు తెలంగాణలో.




ఇక కోరెగడ్డ నిర్వాసిత ప్రజల వద్దకు వద్దాం. సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం, చర్ల మండలంలోని కోరెగడ్డ ప్రాంతంలో పది గ్రామ పంచాయితీల ఆదివాసీలు, ఆదివాసియేతరులు మరియు దళితులు (రైతులు-కూలీలు) కలిపి దాదాపుగా 2100 కుటుంబాలు, 8500 జనాభా, 2700 ఎకరాల పంట భూములు కోల్పోయి కూలీలుగా దిక్కులేని వారిగా మారిపోతామనే భయం వెంటాడుతున్నా పోరాట మార్గం ఎంచుకొన్నారు. ఎందుకంటే ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి జీఎస్టీ, ట్యాక్సుల రూపంలో డబ్బులు పిండినా, గిట్టుబాటు ధరలు కల్పించకపోయినా, పంటలు క్రిమిసంహారక మందుల, ఎరువుల ధరలు పెంచిన, పెట్టిన పెట్టుబడి రాకున్నా గుండెను రాయి చేసుకొని తమ రెక్కల కష్టాన్ని నమ్ముకొని భూమితో యుద్ధం చేస్తూ పంటలు పండించి మానవ సమాజానికి తిండిపెడుతున్న రైతులు-కూలీలు తమ చాలీచాలని బ్రతుకు బండిని లాగుతున్నారు. కాబట్టి కోరెగడ్డ ప్రజల "జీవితమే పోరాటమై" బ్రతుకుతున్న వేళ పోరాట మార్గం ఎంచుకోవడం సహజమే, సరైన నిర్ణయమే.

**కోరెగడ్డ చరిత్ర**

1940లో (అంచనా మాత్రమే)

భారీ వరదల మూలంగా గోదావరి పాయలుగా చీలి ఒండ్రు మట్టితో కూడిన మట్టి దిబ్బలు ఏర్పడి లంకల్లా తయారయి వీటిలో కోరెగడ్డ అనే గడ్డిజాతి మొక్కలు ఏపుగా, పెద్దగా పెరిగాయి. ఈ గడ్డితో చాపలు తయారు చేయడమే కాకుండా ఇంటి పైకప్పుపై వేసేందుకు ఉపయోగిస్తారు. దీంతో ఈ గడ్డి ఎక్కువగా పెరిగే లంక భూములను కోరెగడ్డ అని పిలుస్తారు. ఈ గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రజలు పది కిలోమీటర్ల మేర ఏర్పడ్డ కోరెగడ్డ లంక భూములను దశాబ్దాల నుండి జీవనాధారం చేసుకొని బ్రతుకుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాని, దేశానికి రోల్‌మోడల్ **"కిసాన్ సర్కార్"** అని డబ్బా కొట్టుకుంటున్న ప్రస్తుత ఎనిమిదేళ్ల బంగారు తెలంగాణ ప్రభుత్వం కానీ సాగు భూములకు పట్టాలు ఇవ్వలేదు. అదే భూస్వాముల భూములకు పట్టాలు ఇచ్చారు. కావున ప్రభుత్వ వర్గ పక్షపాతం స్పష్టంగానే అర్థమవుతూనే ఉంది.

సమస్య ఏమిటంటే ఇంత వరకు తెలంగాణ ప్రభుత్వం ఏ నిర్వాసితులకైనా న్యాయమైన పూర్తి నష్టపరిహారం చెల్లించింది లేదు. కావున భూమి పట్టాలు లేని చిన్న, మధ్య తరగతి రైతులకు మరియు వ్యవసాయ కూలీలకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించగలదా? ప్రత్యామ్నాయ జీవనాధారం చూపించగలదా? ఇప్పటికే ప్రభుత్వ అధికారులు కోరెగడ్డ రైతులకు భూమి పట్టాలు లేనందున మేము ఏమీ చేయలేమని చేతులెత్తేసారు.

ఇదే సందర్భంగా మీడియా ద్వారా భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ, మావోయిస్టు పార్టీ ఈ నిర్వాసిత ప్రజలకు ధైర్యాన్నిస్తు, ప్రభుత్వం న్యాయమైన నష్టపరిహారం చెల్లించే వరకు పోరాడండి; ప్రాజెక్టు పనులను అడ్డుకోండి; మీకు మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలను తన్నితరమండి; మీ పోరాటానికి దన్నుగా ఉంటాం అంటూ ప్రకటించింది. వెంటనే నిర్వాసిత ప్రజలు మీడియా ద్వారా మావోయిస్టులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

వందలాది మంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో కొత్త భూములు ఏమో కానీ వున్న భూములు పోతున్నాయి. కోరెగడ్డ రైతులు-కూలీలు కాగితపు రూపాయల నష్టపరిహారం కోసమే కాకుండా ప్రత్యామ్నాయ జీవనాధారమైన సాగు నీరుతో కూడిన సాగు భూములకై మిలిటెంట్ పోరాటం కొనసాగించాలి. అలాగే రాష్ట్రంలోనూ, దేశంలోనూ కొనసాగుతున్న నిర్వాసిత పోరాటాలలో సమైక్యం కావాలి. అంతిమంగా కోరెగడ్డ ప్రజల భూమి సమస్య వ్యవసాయక విప్లవమైన నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే శాశ్వత పరిష్కారం అవుతుంది.

# పెరుగుతున్న నిరుద్యోగ విద్యార్థులు
# కానరాని ఉపాధి-ప్రత్యామ్నాయం

2014లో మోడీ అధికారంలోకి రావడానికి అన్ని వర్గాల ప్రజలతో పాటు, నిరుద్యోగ విద్యార్థులను ఆకట్టుకుని వారి ఓట్లను పొందడానికి ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తానని వాగ్దానం చేశాడు. అధికారంలోకి వచ్చాడు. తొమ్మిదేళ్లు అయ్యాయి. 75 సంవత్సరాల "అమృత్ కా మహోత్సవ్ కూడా జరిపేసాడు. మోదీ సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు కాదు కదా, లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేక పోతున్నాడు". అమృత్ కా మహోత్సవ్ సందర్భంగా ఘర్‌ఘర్ తిరంగా అన్నాడు. ఈ తిరంగ పట్టుకొని నిరుద్యోగ విద్యార్థులు ఉద్యోగాల కోసం మోదీ ఈ తొమ్మిదేళ్ల అచ్చా దిన్‌లలో దేశ వ్యాప్తంగా 160 ప్రదర్శనలు జరిపారు. దీనిలో 120 ప్రదర్శనలపై పోలీసులు కాల్పులు, వాటర్ క్యానన్, లాఠీలు కురిపించారు. ప్రతి రాష్ట్రంలో ప్రతి సంవత్సరం నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంది. బిహార్‌లో 80 లక్షలు, ప్రైవేటు సెక్టార్‌ను కలిపితే కోటి వరకు, ఉత్తరప్రదేశ్‌లో కోటి 20 లక్షలకు పైగానే ఉంటుంది. తెలంగాణ, మహారాష్ట్ర, పశ్చిమబంగ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, గుజరాత్ ఇలా అన్ని రాష్ట్రాలలో ఈ తొమ్మిదేళ్ల కాలంలో ఉపాధి ఆఫీసులలో నమోదు అయిన లెక్కల ప్రకారం 10 కోట్లు, నమోదు కానివి (ప్రైవేటు) 4 కోట్లు మొత్తంగా 14 కోట్ల నిరుద్యోగ సంఖ్య పెరిగింది. అంతకు ముందున్న కోట్లాది నిరుద్యోగం అలాగే వుంది. ఆ సంఖ్య మోదీ కాలపు సంఖ్య కలిపితే మరింత పెరుగుతుంది.

అన్నింటిలో కెల్లా ఎక్కువ ఉపాధి కల్పించే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ)లో పరీక్ష రాసి డిగ్రీ పొందిన 80 లక్షల విద్యార్థులకు పని దొరకడం లేదు. అదే విధంగా ఢిల్లీ, ముంబాయి, ఇండోర్, భోపాల్, చండీఘడ్, హైదరాబాద్ లాంటి 12 స్టేట్ కాపిటల్ ఉన్న ప్రాంతాలలో 4.5 కోట్ల నిరుద్యోగ సమస్య తాండవం చేస్తుంది. దేశంలో దాదాపుగా 50 సెంట్రల్ యూనివర్సిటీలున్నాయి. యూనివర్సిటీల నుండి చదువు పూర్తి చేసుకొని బయటికి వచ్చిన వారిలో 70 లక్షల విద్యార్థులకు పని దొరకడం లేదు. ఈ రకంగా నిరుద్యోగం రోజురోజుకు కోట్లలో పెరిగిపోతుంది. మోదీ ఖాళీగా వున్న ఒక కోటి ఉద్యోగ పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాడు. 14 కోట్ల ఉద్యోగాలను ఇవ్వగలడా?

**ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి బడ్జెట్లోనైనా స్థానం కల్పిస్తుందా?**

ప్రభుత్వం పాలన నడపడం కోసం ప్రజల నుండి ఇన్కాం టాక్సీలు, జీఎస్టీల రూపంలో డబ్బులు వసూలు చేస్తూ బడ్జెట్ తయారు చేస్తుంది. ఆ డబ్బును ఎలా ఖర్చు పెడతారో చూద్దాం. ప్రభుత్వ ఆఫీసర్స్ (సుప్రీమ్ కోర్టు, ఎలక్షన్ కమీషన్, సీబిఐ, ఈడీఐ, ఐటీ ఆఫీసులు, ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ మొదలగు), రాజకీయ నాయకుల వేతనాలు, సౌకర్యాల కోసం 60%, ప్రభుత్వ ప్రచారం, ప్రసారం మరియు పథకాల అనౌన్స్ కోసం 25%, సబ్సిడీలపై 8% ఖర్చు పెడుతోంది. అంబానీ, అదానీ లాంటి పెట్టుబడిదారులకు ప్రతి బడ్జెట్లో 5 లక్షల కోట్ల రాయితీలు ఇస్తుంది. బ్యాంకుల నుండి అప్పులు తీసుకొని, ఎగ్గొట్టిన పెట్టుబడిదారుల పేర్ల సూచికను విడుదల చేశారు ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రంగరాజన్.

| పేరు | కోట్లు |
|---|---|
| ముకేష్ అంబానీ | 1,87,078 |
| అనిల్ అంబానీ | 1,24,950 |
| రూలియా బ్రదర్స్ | 1,10,461 |
| అనీల్ అగర్వాల్ | 1,03,340 |
| గౌతమ్ అదానీ | 96,031 |
| సైరస్ మిస్త్రీ | 80,701 |
| మనోజ్‌గౌర్ | 75,103 |
| సజ్జన్ జిందాల్ | 58,171 |
| లాంకో మధు | 47,102 |
| జి.ఎం.ఆర్ | 47,976 |

ఇంత వరకు బడ్జెట్ ఎలా ఖర్చు చేస్తారో చూసాం. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ ఆఫీసర్ల వేతనాలు, పెన్షన్లు, రాజకీయ నాయకుల వేతనాలు, సౌకర్యాల కోసం 60% ప్రభుత్వ ప్రచారం, ప్రసారం మరియు పథకాల అనౌన్స్ కోసం 25% మరియు పెట్టుబడిదారులకు అప్పులు, రాయితీలు అనే పేరుతో కోట్లాను కోట్ల రూపాయలు ముట్టజెప్పటం. ప్రతి బడ్జెట్‌లో వీరి శాతం పెంచుతూ పోతుంటారు, కానీ తగ్గించరు. కాబట్టి బడ్జెట్‌లో ఉపాధికి స్థానం లేదు. ఇవ్వరు కూడా.

**ఈ ప్రభుత్వ వ్యవస్థలో ఉద్యోగాలు దొరుకునా?**

దొరకవు. ఎలాగంటే బడ్జెట్‌లో ఎలాగు నిరుద్యోగానికి స్థానం లేదు. అదే విధంగా ఉద్యోగాలు దొరికే ఐటీ సెక్టార్, స్టేట్ కాపిటల్ ఉన్న ప్రాంతాలలో కూడా నిరుద్యోగం పెరిగిపోతుంది. మరీ అందరికైనా కాకుండా మెజారిటీ మందికి ఉపాధి దొరకాలంటే దేశ అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ రంగ పరిశ్రమలను అభివృద్ధి చేయాలి. అంటే ఉన్న పరిశ్రమలను అభివృద్ధి చేయడం, కొత్త పరిశ్రమలను స్థాపించాలి. కానీ ప్రభుత్వం చేస్తున్నది ఏమిటీ? కొత్త పరిశ్రమలను స్థాపించడం ఏమో కానీ ఉన్న వాటిని పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మివేస్తున్నది. కావున నిరుద్యోగ విద్యార్థులు ఈ దోపిడి ప్రభుత్వ పాలనలో ఉద్యోగం వెతుక్కోవడం అంటే ఎండమావిలో నీళ్లను వెతుక్కోవడమే.

**నిరుద్యోగ విద్యార్థులు భ్రమలు వీడాలి**

ఈ ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించే స్థితిలో లేవు. బడ్జెట్లోనైనా కనీస ఉపాధికి స్థానం ఇవ్వడం లేదు. మరోపక్క ఓట్ల పార్టీలన్నీ మతాల, కులాల పేరు పెట్టుకొని ఒకరు పది లక్షల ఉద్యోగాలంటే, మరొకరు ఇరవై లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పిస్తుంటారు. ఏ ప్రాతిపాదికన ఇస్తారో చెప్పరు. ఈ భ్రమలకు గురయి వారి జెండాలు ఎత్తుకొని జిందాబాద్ నినాదాలిస్తూ కనబడుతుంటారు. గెలిచిన తర్వాత మొండిచేయి. ఇక ఆత్మహత్యలే శరణ్యం. ఎన్ఆర్‌సీ లెక్కల ప్రకారం సంవత్సరానికి లక్షలలో నిరుద్యోగ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాబట్టి ఆత్మహత్యలు చేసుకోకూడదు. 24 కోట్లుగా వున్న నిరుద్యోగ విద్యార్థులు సంఘటితపడి ఆదివాసీ పోరాటాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా బలంగా మమేకమయి దేశ సంపదను కాపాడినప్పుడే భవిష్యత్తులో పేద ప్రజల ఆర్థిక సమస్యతో పాటు నిరుద్యోగ విద్యార్థుల సమస్య కూడా పరిష్కారం అవుతుంది. ✪

# ప్రకృతి సంపదలను, ఖనిజ వనరులను కాపాడుతున్న ఆదివాసులపై యుద్ధం చేస్తున్న ఫాసిస్టు ప్రభుత్వాలు

భారతదేశం ప్రకృతి సంపదలకు, ఖనిజ వనరులకు నిలయమైన దేశం. ఇనుము, బొగ్గు, బాక్సైట్, అభ్రకం, మాంగనీస్, తగరం, వెండి, బంగారం, సున్నపురాయి, గ్రానైట్, అల్యూమినియం, రాగి, సిమెంట్ తదితర 90 ఖనిజాలను భారతదేశం ఉత్పత్తి చేస్తోంది. వజ్రాల సేకరణ పెద్ద వ్యాపారంగా కొనసాగుతుంది. ముఖ్యమైన ఖనిజాల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోని 5 పెద్ద ఉత్పత్తి దారుల్లో ఒకటి. కానీ దళారీ పాలకుల పుణ్యమా అని పేదరికంతో విలసిల్లుతున్న దేశం. బ్రిటీషు సామ్రాజ్యవాదులు దేశాన్ని 200 సంవత్సరాలు పాలించి పన్నుల రూపంలో డబ్బు, రోడ్లు, రైల్వేలైన్లు వేసి ప్రకృతి సంపదలను, ఖనిజ వనరులను దోచుకపోయారు. ఈ ప్రకృతి సంపదలను, ఖనిజ వనరులను కాపాడడానికి ప్రకృతి పుత్రులయిన బీర్సాముండ, సడ్మెక్ బాబురావు, గేందుసింగ్, గుండాదూర్, వీర్ నారాయణ్‌సింగ్, సిద్ధుకాను, చక్రబిశోయి, జగబంధు మాఝీ, రిండో మాఝీ, రాంజీ గోండు, అల్లూరి సీతారామరాజు లాంటి వారి నాయకత్వంలో ఆదివాసీలు పోరాడి సమిధలయ్యారు. 'అధికార మార్పిడి' తర్వాత అన్ని సామ్రాజ్యవాద దేశాలు మరియు దేశ పెట్టుబడిదారులు ఎల్‌పీజీ (లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) ముసుగులో అమెరికా రూపొందించిన ఎల్‌ఐసీ (తక్కువ తీవ్రత గల యుద్ధం) అనే అణచివేత ఆయుధాన్ని (సల్వాజూడుం, సెంద్ర, ఆపరేషన్ గ్రీన్‌హాంట్, సమాధాన్, ప్రహార్, ఎన్ఐఏ దాడులు, ఊపా కేసులు మొదలగు) దేశ ప్రజలపై ప్రయోగిస్తూ ప్రజలను నిర్వాసితులను చేస్తూ ప్రకృతి సంపదలను, ఖనిజాలను దోచుకుంటూ దేశాన్ని వినాశనం చేస్తున్నారు. ఈ 75 సంవత్సరాల "నామ మాత్రపు స్వాతంత్ర్యంలో లేదా మోదీ కా అమృత్ కా మహోత్సవ్" నాటికి 5 కోట్ల మందిని నిర్వాసితులను చేశారు. లక్షలాది హెక్టార్ల జల్-జంగల్-జమీన్ ప్రకృతిని వినాశనం చేసి గ్లోబల్ వార్మింగ్‌ను పెంచేశారు.

భారత రాజ్యాంగంలోని 5 షెడ్యూల్డ్‌లో 11 రాష్ట్రాలలో వున్న ఆదివాసీ ప్రాంతాలను చేర్చారు. ఆదివాసీ ప్రాంతాలలో స్వయం పాలన అన్నారు. 1996లో పేసాచట్టం ఇందులో గ్రామ సభలకు అధికారాలు, అటవీ భూముల గుర్తింపు చట్టం-2006, అటవీ సంరక్షణ చట్టం-2013 లాంటి చట్టాలు మొదలగు. 5వ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆదివాసుల భూములను ఆదివాసేతరులు కొనడాన్ని గాని, కబ్జా చేసుకోవడాన్ని గాని నిషేధిస్తూ వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా చట్టాలు రూపొందించాయి. గ్రామ సభల అనుమతి లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా ఆదివాసుల భూముల్ని ఏ అభివృద్ధి పథకం, పరిశ్రమలు, గనులు, డ్యాముల పేరుతో కబ్జా చేసుకోరాదని, అటవీ భూములను ఇతర ప్రాజెక్టుల కోసం ఇవ్వరాదని మరియు "నా లోక్‌సభ నా విధాన్‌సభ సబ్‌సే ఊపర్ గ్రామ్‌సభ" అనే నినాదం ఇచ్చారు. గ్రామ్ సభను మిని పార్లమెంట్‌గా పేర్కొన్నారు.

అదే విధంగా 13 సెప్టెంబర్ 2007 యుఎన్ఓ జనరల్ అసెంబ్లీ విడుదల చేసిన 'ఆదివాసీ ప్రజల హక్కుల పత్రంపై' భారతదేశం సంతకం చేసింది. స్థానిక ఆదివాసుల ఇష్టం, అనుమతి లేకుండా వారి భూ భాగాలపై ఎలాంటి సైనిక చర్యలు నిర్వహించరాదని ఆ పత్రం యొక్క సెక్షన్ 30 స్పష్టంగా పేర్కొంది. దేశంలో ఇప్పటీ వరకూ దేశ పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు కేటాయించిన భూములు లీజుకు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులకు కేటాయించిన భూములు ఏవీ కూడా గ్రామ సభల అనుమతితో మంజూరు చేసినవి కావు. గ్రామ సభల అనుమతి లేకుండా లేదా సంబంధిత ప్రజలకు తెలియకుండా బూటకపు గ్రామ సభల అనుమతి పేరుతో ప్రభుత్వాలు మంజూరు చేసినవే.

ఛత్తీస్‌ఘడ్, ఒడిషా, బిహార్, ఝార్ఖండ్‌లలో సమృద్ధిగా ఖనిజ వనరులున్నాయి. దేశ-విదేశీ పెట్టుబడిదారుల సూపర్ లాభాల కోసం పేసా చట్టం-1996ని ఆదివాసీ ప్రాంతాలలో అమలు చేయకుండా ఘోర ఉల్లంఘనకు పాల్పడుతూ... ఆదివాసీల ఉనికి, గుర్తింపు లేకుండా చేయడానికి ఒకేసారి జమిలిగా "సైనికీకరణ-కార్పొరేటీకరణ-విస్థాపన" చేసేస్తుంది. దీనిలో భాగంగానే అడవి ప్రాంతాలలో కార్పెట్ సెక్యూరిటీ పేరుతో 6 కిలోమీటర్ల కొకక్యాంపు ఈ సెక్యూరిటీలోనే పెద్దపెద్ద రోడ్లు, బ్రిడ్జీలు, రైల్వేలైన్లు యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నారు. ఎందుకంటే కేవలం ఒక ఛత్తీస్‌ఘడ్‌లోనే 1,18,494 హెక్టార్లలో 28 రకాల గనులున్నాయని, వీటి విలువ 100 లక్షల కోట్లని 'జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా' తెలిపింది.

కాబట్టి 5వ షెడ్యూల్డ్ ఆదివాసీ ప్రాంతాలలో 'పేసా చట్టాన్ని' అమలు చేయాలని, గ్రామ సభలకే అధికారాలు ఇవ్వాలని, తమ ఉనికి, గుర్తింపును ధ్వంసం చేయవద్దని, జల్-జంగల్-జమీన్, సంపదపైన అధికారం మాదేనని నినదిస్తున్నారు. చట్టబద్ధంగా, శాంతియుతంగా పోరాడుతున్నారు. అందుకే బిహార్, ఝార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ లాంటి రాష్ట్రాలలో పత్తల్‌ఘడి ఆందోళనలు ముందుకు వచ్చాయి. పోలీస్ క్యాంపులకు, పెద్దపెద్ద రోడ్లకు, బ్రిడ్జీలకు, రైల్వేలైన్లకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసులపై పోలీసులు లాఠీచార్జీలు, కాల్పులు చేసి చంపుతున్నారు. సిలింగేర్, ఎడుసుమెట్ట, సర్కెన్‌గూడ, గొంపాడు లాంటి నరమేధాలను ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. కూంబింగ్‌లు, గ్రామాలపై దాడులు చేస్తూ వేలాది మంది ఆదివాసీ పిల్లలు, వృద్ధులు, మహిళలు, యువకులు, యువతులు అనే తేడా లేకుండా అరెస్టులు, చిత్ర హింసలు పెడుతూ, మహిళలపై అత్యాచారాలు చేస్తూ, బూటకపు

కేసులు పెట్టి సంవత్సరాల తరబడి జైళ్లల్లోపెట్టి బెయిల్ రాకుండా చేస్తున్నారు. జైళ్లల్లో సరైన తిండి, సౌకర్యాలు, వైద్యం అందక చాలామంది ఆదివాసులు చనిపోతున్నారు. మరి కొంత మందిని బూటకపు ఎన్‌కౌంటర్లలో చంపి మావోయిస్టులుగా ప్రకటిస్తున్నారు. ఇవేవీ చాలవన్నట్లు వారి గ్రామా, అడవులపై డ్రోన్‌ల ద్వారా బాంబులు వేశారు. హెలికాప్టర్ ద్వారా కాల్పులు గ్రామాలపై, ప్రజలపై కొనసాగిస్తున్నారు. ఆదివాసులు డ్రోన్ బాంబుల శిథిలాలను, అక్కడ పడ్డ గుర్తులు మీడియా ముందు చూపించినా అవన్ని మేము వేయలేమని బస్తర్ ఐజీ సుందర్ రాజు.పి చాలా సుందరంగా అబద్ధం ఆడేశాడు. అంతే కాదు పగలనక, రాత్రనక వారి గ్రామాల, అడవులపైన డ్రోన్లను, హెలికాప్టర్లను పథంగుల లాగా ఎగరేస్తుంటారు. అయినా ఆదివాసులు వారి ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి పోరాడుతున్నారు.

వీరి పోరాటం న్యాయమైనదని, 5వ షెడ్యూల్ ప్రాంతంలో పెసా చట్టాన్ని అమలు చేయాలని, గ్రామ సభలకే అధికారాలు ఇవ్వాలని, వీరిపై ప్రభుత్వ దమనకాండను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, జర్నలిస్టులు, కళాకారులు, ఆదివాసీ శ్రేయోభిలాశులు సమర్థిస్తున్నారు. మోడీ వీరిని సైతం వదలకుండా దేశద్రోహ చట్టం, ఊపా కింద కేసులు పెట్టి కనీస సౌకర్యాలు కల్పించకుండా జైళ్లోనే చనిపోయే విధంగా చేస్తున్నారు.

అదే విధంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న హిందూత్వ ఫాసిస్టు నిర్భంధకాండను, డ్రోన్ల ద్వారా బాంబు దాడులను వ్యతిరేకిస్తూ, భారత జైళ్లల్లో ఖైదీలుగా వున్న ఆదివాసులను రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, ఆదివాసీ ప్రాంతాలలో కార్పొరేటీకరణ-సైనికీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిని సమర్థిస్తూ, అంతర్జాతీయంగా 30 దేశాలలోని కార్మికులు, రైతులు, మేధావులు, జర్నలిస్టులు, కళాకారులు, డాక్టర్లు, లాయర్లు, మహిళలు మొదలగు వారు ఐ.సి.పి.ఎస్.డబ్ల్యూ నాయకత్వంలో ఇండియన్ ఎంబస్సీల ముందు సంఘీభావం తెలియజేస్తున్నారు.

ఆదివాసులు చేస్తున్న ఈ పోరాటం కేవలం వారి ఉనికి, గుర్తింపు కోసమే కనబడినా అది దేశ ప్రకృతి వనరులను, ఖనిజ వనరులను, జల వనరులను, పచ్చని అడవులను, జంతువులను కరోనా లాంటి మహమ్మారి ఆపదల నుండి కాపాడే పోరాటం. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ కళ్యాణం కోసం చేస్తున్న పోరాటం.

---

(22వ పేజీ తరువాయి)...

6. పెసా, 5వ, 6వ షెడ్యూల్‌ను 1/59, 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి.

7. జీఓ నెంబర్ 3ను యథావిధిగా కొనసాగించాలి.

8. 29 శాఖల్లో వున్న జీఓలను చట్టం చేసి శాఖల్లో ఉన్న ఉద్యోగాలను ఆదివాసులతో నియమించాలి.

9. గిరిజన యూనివర్సిటీని ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలి.

10. జీఓ 317ను వెంటనే రద్దు చేయాలి.

11. ప్రత్యేక డీఎస్సీతో ఆదివాసీలకే ఉపాధ్యాయ ఉద్యోగాలు నియమించాలి.

12. నాన్ ఏజెన్సీ ఆదివాసీ గ్రామాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించాలి.

13. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి.

14. ఆదివాసీ బంధు వర్తింప జేయాలి.

15. ఓపన్‌కాస్టులతో గ్రామాలు కోల్పోయిన ఆదివాసులకు పునరావాసం కల్పించాలి, ఆదివాసీ యువతి-యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలి.

16. దేవ్‌పూర్ సిమెంట్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన ఆదివాసీలకు నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగాన్ని ఇవ్వాలి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ (పిచ్చి తుగ్లక్ లాగా) అసెంబ్లీలో చేసిన అనాలోచిత తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆదివాసీలు హెచ్చరిస్తూ తక్షణమే ఐటీడీఏ పిఓ ఇక్కడకు రావాలని తమకు పరిష్కారం చూపే వరకు ఇక్కడి నుండి వెళ్ళేది లేదని రోడ్డుపై బైఠాయించారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ కలెక్టర్ ఐటీడీఏ ఇన్‌చార్జ్ పిఓ హుటాహుటిన ఉట్నూర్‌కు చేరుకొని రోడ్డుపై బైఠాయించిన ఆదివాసులతో చర్చించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోడు వ్యవసాయం చేస్తున్న 25 వేల మంది ఆదివాసులకు త్వరలో హక్కు పత్రాలు ఇచ్చే విధంగా కృషి చేస్తున్నామని సమస్యను శాంతియుతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆందోళన విరమించాలని కోరారు. దీనితో ఆదివాసులు అందరు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూములకు పట్టాలు ఇచ్చేంత వరకు, జీఓ నెంబర్ 3ను అమలు చేసేంత వరకు, లంబాడాలను ఎస్‌టీ జాబితా నుండి తొలగించేంత వరకు, 11 కులాలను ఎస్‌టీ జాబితాలో చేర్చుకోవడానికి చేసిన తీర్మానం రద్దు చేసే వరకు మా ఆందోళన ఆగదని తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఐటీడీఏలతో పాటు ప్రగతి భవన్ కూడా ముట్టడించి ఆదివాసుల చత్తా చాటుతామని హెచ్చరించారు.

### ఆదివాసీ నాయకులకు హెచ్చరిక

ఆదివాసీ ప్రజా ప్రతినిధులారా!

ఆదివాసీ సమాజం పక్షాన మీరు పోరాడితే మిమ్ములను మళ్ళీ ఆదివాసీ సమాజం భుజంకెత్తుకొని, గెలిపించుకొని, అక్కున చేర్చుకుంటుంది. లేకుంటే మీకు రాజకీయ సన్యాసం తప్పదు. మీకు ఆదివాసీల గూడాల్లో వెలివేతలు, నిలదీతలు తప్పవని హెచ్చరిస్తున్నాం. మీరు ఆదివాసీల ద్రోహులుగా మారి రాజకీయ నాయకులకు అండగా వుంటారా లేక ఆదివాసీల పోరాటాల్లో మమేకమై ఆదివాసీలకు అండగా వుంటారా తేల్చుకోండి.

# పోలవరం ప్రాజెక్టు ముప్పు ఇంకా పోలేదు
# ప్రజలు మిలిటెంట్ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

గతేడాది 2022 జూలై నెలలో గోదావరి నదికి భారీగా వరదలు వచ్చాయి. రికార్డు స్థాయిలో వచ్చిన ఈ వరదల వల్ల నదికి ఇరువైపులా వరద నీరు ఉప్పొంగింది. భద్రాచలం వద్ద నదిలో నీటిమట్టం ప్రమాద హెచ్చరికలు దాటి ప్రవహించింది. భద్రాచలంతో పాటు పరిసర ప్రాంతాలు రోజుల తరబడి వరద నీటిలో మునకేశాయి. నదికి ఇరువైపులా ఉన్న పరిసర గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించాల్సి వచ్చింది.



ఈ పరిస్థితులన్నింటికీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణమే కారణం అన్న అభిప్రాయాలు ప్రజల్లో బలంగా వ్యక్తమయ్యాయి. ఈ నిర్మాణం వల్లనే గోదావరి నదిలో వరద ప్రవాహం వెనక్కి ఎగదన్నిందని, ఇప్పుడే ఇలా ఉంటే ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే గోదావరి బ్యాక్ వాటర్ సమస్య నిరంతరంగా వెంటాడుతుందన్న భయాందోళనలు ప్రజల్లో కనిపించాయి. దీంతో ఆఘమేఘల మీద తెలంగాణ ప్రభుత్వం పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావంపై నిగ్గుతేల్చాలని పట్టుబట్టింది. సెంట్రల్ వాటర్ కమీషన్‌తో పాటు కేంద్ర జలశక్తి శాఖకు కూడా వరదల కారణంగా ఏర్పడిన నష్టాలను వివరించే ఫోటోలు, వీడియోలతో పాటు వరద ముంపు పరిస్థితులను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాసింది.

**బ్యాక్ వాటర్‌పై తెలంగాణ ప్రభుత్వ ప్రాథమిక అంచనా:**

పోలవరం ఫుల్ రిజార్వాయర్ లెవల్ 150 అడుగుల స్థాయిలో నీటిని నిలువ చేస్తే తెలంగాణ రాష్ట్రంలో ఆ ప్రభావం ఎలా ఉంటుందన్న దానిపై తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ సర్వే నిర్వహించి ఒక అంచనాకు వచ్చింది. రాష్ట్ర భూభాగం 890 ఎకరాల పంట పొలాలతో పాటు, 203 గ్రామాలపై ప్రభావం ఉంటుందని, గోదావరి నదిలో కలిసే కిన్నెరసాని నదికి ఇరువైపులా ఎగువన 18 కిలోమీటర్ల వరకు పంట పొలాలు మునుగుతున్నాయి. అంతే కాకుండా ముర్రేడు వాగు కలిసే పాయింట్ నుండి ఎగువన ఇరువైపులా 6 కి.మీ వరకూ పంట పొలాలు మునకకు గురవుతున్నాయి. వీటితో పాటు గోదావరిలో కలిసే మరో 35 ఉప నదులు (చిన్న చితకా వాగులు) పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌కు గురవుతున్నాయి.

కేవలం 21.5 క్యూసెక్కుల వరదకే భద్రాచలం పట్టణంతో పాటు పరిసర గ్రామాలు 5 రోజుల పాటు ముంపునకు గురయ్యాయి. అదే 50 క్యూసెక్కుల (పోలవరం ప్రాజెక్టు పూడిక కూడా తీసేది ఉంది) వరద వస్తే భద్రాచలం పట్టణంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాలు కిన్నెరసాని, ముర్రేడువాగు, మరో 35 వాగులకు ఇరువైపుల ఉన్న గ్రామాలు, పంట భూములు, అడవులు, అటవీ సంపద, పర్యావరణం ఇవే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, ఒడిషా భూ భాగాలు కూడా జలసమాధి కానున్నాయి.

గతేడాది వచ్చిన పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ గోదావరి వరదల కారణంగా భద్రాచలంతో పాటు మరికొన్ని గ్రామాలు నీట మునిగాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ముద్దుగా ముంపు గ్రామాలను పర్యటించి ముంపు బాధితులకు మెరక ప్రాంతంలో ఇళ్లు కట్టిస్తానని హామీ యిచ్చి వెళ్లిపోయాడు. ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో ముంపు బాధితులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన ఫలితం లేకపోవడంతో గత 83 (నవంబర్ 6, 2022 నాటికి) రోజులుగా పిల్లా పాపలతో నిరాహార దీక్ష చేస్తున్న బంగారు తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

గోదావరి నది పొడవునా, రాష్ట్రంలో ఇతర ప్రాంతంలో కట్టిన ప్రాజెక్టుల మూలంగా నిర్వాసితులయి నష్ట పోయిన కోరేగడ్డ లాంటి ప్రజలకు న్యాయమైన పూర్తి నష్ట పరిహారం చెల్లించింది లేదు.

**పోలవరం ఎత్తును అడ్డుకోవాలి:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిన పోలవరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రాంత ప్రజలు పోరాటాలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఆగుతుందని తెలంగాణ ఉద్యమాన్ని తీవ్రం చేశారు. తప్పని పరిస్థితుల్లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర భూస్వాముల, పెట్టుబడిదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పథకం ప్రకారమే పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాన్ని ఆంధ్రలో కలిపి తెలంగాణను ఏర్పాటు చేశారు. పోలవరం ప్రాంతాన్ని తెలంగాణలో కలపాలని ఉద్యమాలు చేసిన పట్టించుకోలేదు.

ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం ఎంత ఉంటుందని సర్వే చేయాలని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించింది. కేంద్ర జల శక్తిశాఖ జాయింట్ సర్వే చేయాలని ఏపీ వాటర్ రీసోర్సెస్ డిపార్టుమెంట్‌ను ఆదేశించింది. గతంలో కూడా తెలంగాణ, ఒడిషా ప్రభుత్వాలు ఉమ్మడి సర్వే చేయాలని కోరిన కేంద్ర జలశక్తి శాఖ తిరస్కరించింది. గతంలో పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల పొరుగు రాష్ట్రాల్లో ఎలాంటి ముప్పు ఉండదని విస్పష్టంగా వెల్లడయ్యాకే ప్రాజెక్టుకు అన్ని అనుమతులు ఇచ్చామని మరోసారి సర్వే అవసరం లేదని స్పష్టం చేసింది. ఇప్పుడు కూడా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యే వరకు సర్వేలో కాలయాపన మరియు తూతూ మంత్రంగా చేస్తారు. కాబట్టి తెలంగాణ, ఒడిషా, ఛత్తీస్‌ఘడ్ ముంపు ప్రజలు మిలిటెంట్ ఐక్య పోరాటాల ద్వారా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ఎత్తును అడ్డుకోవాలి.

# హక్కులకై కదం తొక్కుతున్న ఆదివాసులు

# ఉట్నూర్ ఐటీడీఏ ముట్టడి

***సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏలతో పాటు ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరిక***

తరతరాల నుండి మూల వాసులైన ఆదివాసీలు భూమి-భుక్తి-విముక్తి కోసం జల్-జంగల్-జమీన్, ఇజ్జత్ అధికారం కోసం వీరోచితంగా పోరాడుతూనే వున్నారు. పోరాటాలు ఆదివాసీలకు కొత్తేమి కాదు. బ్రిటీష్ సైన్యాలతో వీరోచితంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన రాంజీ గోండు రణం బాట, నైజాం సర్కార్ ఫైజామా తడిపించి గోండు జాతికి బాండే బాట చూపిన కొమురంభీం స్ఫూర్తితో, ఇంద్రవెల్లి అమరుల వారసత్వాన్ని నేటికి కొనసాగిస్తునే ఉన్నారు.



**ఐటీడీఏ ప్రధాన కార్యాలయంలోకి చొచ్చుకెళ్తున్న ఆదివాసీలు**

తరాలు మారినా, ప్రభుత్వాలు మారినా ఆదివాసీల బ్రతుకులు మారలేదు. పోరుబాట తప్పలేదు. ఎన్నికల సమయంలో ఆదివాసీలను అభివృద్ధి చేస్తామని ఆదివాసీ హక్కులను కాపాడతామని 1/70 చట్టాన్ని, పెసా చట్టాన్ని, 5వ, 6వ షెడ్యూల్ అమలు, 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేస్తామని, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇస్తామని, ఆదివాసీల ప్రాంతంలో ఆదివాసీలకే ఉద్యోగాలు కల్పిస్తామని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 100% రిజర్వేషన్లు కల్పిస్తామని, గిరిజన యూనివర్సిటీ నిర్మిస్తామని వాగ్దానాలు చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను మరచి ఆదివాసీల జీవితాలతో చెలగాట మాడుతున్నారు.

ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఏదో ఒక వంకచెప్పి, ఏదో ఒక మెలిక పెట్టి ఆదివాసుల భూములను ఆదివాసీలకు కాకుండా వాళ్ల జీవన విధానాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆదివాసీలు పోడు భూముల పట్టాల కోసం పోరాడుతూనే వున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోడు సమస్యలను పరిష్కరించకుండా, లంబాడాలను ఎస్టీ జాబితాలో కలిపి ఆదివాసీలకు-లంబాడాలకు గొడవలు సృష్టించి చోద్యం చూస్తున్నది.

తెలంగాణ ప్రభుత్వం (బిఆర్ఎస్ పార్టీ) ఓట్ల రాజకీయాలతో ఆదివాసీలను బలి పశువులను చేయడానికి వారి జీవితాలతో చెలగాటమాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కైతీలంబాడాలతో పాటు 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తీర్మానం చేసింది. ఈ విషయం తెలుసుకున్న ఆదివాసీలు ఆగ్రహంతో మండిపడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భవిష్యత్తులో కూడా ఇలాంటి అనాలోచిత (పిచ్చి తుగ్లక్ లాగా) నిర్ణయాలు తీసుకోకూడదని డిమాండ్ చేస్తూ చలో ఉట్నూర్ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు.

ఉట్నూర్ ఐటీడీఏ ముందు శాంతియుతంగా చేపట్టిన ధర్నా పోలీసులు రావడంతో ఉద్రిక్తతలకు దారి తీసింది. ఆదివాసీలకు, పోలీసులకు వాగ్వివాదం జరగడంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. దీనితో ఆగ్రహించిన ఆదివాసీలు బారికేడ్లను తోసుకొని ఐటీడీఏ ఆఫీసులోకి చొచ్చుకెళ్లి కార్యాలయంలోని ఐటీడీఏ ఏఓ వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. కార్యాలయంపైకి రాళ్లు విసురుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని పోరాడుతుంటే ప్రభుత్వం దాన్ని పరిష్కరించకుండా 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేయడం సిగ్గుచేటని మండిపడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చట్ట బద్ధత లేని లంబాడాలను ఎస్టి జాబితా నుండి తొలగించి కొత్తగా చేసిన 11 కులాల తీర్మానాన్ని రద్దుచేసి, ఆదివాసులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు ఎలాంటి శరతులు లేకుండా భూహక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అలాగే గిరిజన యూనివర్సిటీని ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేయాలని, ఆదివాసీ బంధు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**ఆదివాసీల ప్రధాన డిమాండ్లు**

1. ఎస్టీల్లో ఇతర కులాలను చేర్చవద్దు.
2. చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి.
3. ఆదివాసీల వికాసం కింద ఆదివాసీలకు బోర్లను మంజూరు చేయాలి.
4. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి.
5. జిల్లా, మండల కేంద్రాల్లో ఆదివాసీలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి.

(మిగతా 20వ పేజీలో...)

# టైగర్‌జోన్స్ పేరుతో "దొరవారి తిమ్మాపురాన్ని" ఖాళీ చేయించే ప్రభుత్వ కుట్రను వ్యతిరేకిద్దాం
# ఆదివాసి హక్కులు, మనుగడకై ఐక్యతగా పోరాడుదాం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్నది. పాలక ప్రభుత్వం ఏమాత్రం ఆదివాసి సమూహాలను గుర్తించడం లేదు. అభివృద్ధి ముసుగులో ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ఇసుక, బొగ్గు, నీటి వనరులు, ఇతర ఖనిజాలను అక్రమంగా తరలించుకుపోతున్నది. 5వ షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసి చట్టాలను లెక్కచేయకుండా "హరితహారం" పేరుతో గత 50 సం॥లుగా ఆదివాసీలు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే ఎదో ఒక ప్రాంతంలో గ్రామాల మీద పడి పోలీసుల పహారాతో భయపెట్టి, దౌర్జన్యంగా అటవి భూములను లాక్కుంటున్నారు. దాడులు చేసి చెట్లకు కట్టి ఆడ, మగ తేడాలేకుండా కొట్టి కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు.

ఆదివాసులను జంతువులకంటే హీనంగా చూస్తూ, "పులుల" రక్షణ కోసం అటవి ప్రాంతాలను "టైగర్ జోన్స్"గా ఏర్పాటు చేసి ఆదివాసి గ్రామాలను ఖాళీ చేయుటకు కుట్ర చేస్తున్నది. అందులో భాగంగానే ములుగు మండలం, పాకాల కొత్తగూడెం, గంగారం, గూడూరు, బయ్యారం మండలాల్లోని అటవీ ప్రాంతాన్ని "టైగర్ జోన్స్"గా ప్రకటించారు. ఈ దట్టమైన అడవుల మధ్య "దొరవారి తిమ్మాపురం" ఉన్నది. ఈ గ్రామాన్ని ఖాళీ చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ, ఫారెస్ట్ అధికారి, పోలీసులు వెళ్లి మీ ఊరు ఖాళీ చేయాలని గ్రామస్తులతో చెబితే, అందుకు గ్రామస్తులు మేము పుట్టింది ఇక్కడే, పెరిగింది ఇక్కడే 4 తరాలుగా ఇక్కడే ఉంటున్నాము. మేము చావనైన చస్తాం కాని ఇక్కడి నుండి వెళ్లమని ధైర్యంగా చెప్పారు. దానితో అధికారులు ఏమి మాట్లాడకుండా అక్కడి నుండి వెళ్లిపోయారు.

**దొరవారి తిమ్మాపురాన్ని ప్రభుత్వం ఎందుకు ఖాళీ చేయాలని చూస్తున్నది?**

దొరవారి తిమ్మాపురం గ్రామం గూడూరు మండలం, మహబూబాబాద్ జిల్లాలో ఉన్నది. ఈ గ్రామం ఏర్పడి సుమారు 200 సం॥లు కావస్తుంది. గ్రామ ఆయకట్టు విస్తీర్ణం 300 ఎకరాలు, రెవెన్యూ భూమి 70 ఎకరాలు, ఫారెస్ట్ భూమి 230 ఎకరాలు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి రైతుబంధు వస్తున్నది. ఈ గ్రామంలో నీటి బోరు, సింగిల్ ఫేస్ కరెంట్, టీడబ్ల్యూపీఎస్ పాఠశాల, అంగన్‌వాడి పాఠశాల, పెంకుతో కట్టుకున్న 30 ఇండ్లు, 25 కుటుంబాలు తరతరాలుగా అటవి జంతువుల మధ్య జీవిస్తున్నారు. ఈ గ్రామానికి వెళ్లాలంటే కార్లాయి నుండి మట్టిరోడ్డు ద్వారా వెళ్లాలి. ఈ గ్రామానికి ఆనుకొని ఇనుపరాయి గుట్టలు ఉన్నవి. ఈ ఇనుపరాయిని తీసుకెళ్లాలంటే ఈ గ్రామాన్ని ఖాళీ చేయించాలని ప్రభుత్వం కుట్రపన్ని "టైగర్‌జోన్" అని అబద్ధం చెబుతున్నది. పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళు తున్నది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ పెట్టకపోతే రాష్ట్ర ప్రభుత్వమే పెట్టి తీరుతామని పదేపదే కేటీఆర్ గారు ప్రకటిస్తున్నారు.

గూడూరు మండలంలో తాల్లపాయ గుట్ట, ఎర్రమ్మగుట్ట అడవిలో ఇనుపరాయి బోడు 2500 హెక్టార్ల అటవి భూమి, బయ్యారం మండలంలోని పెద్దగుట్ట (పాండవుల గుట్ట), నక్కలగుట్ట అటవి ప్రాంతంలో 2500 హెక్టార్ల అటవి భూమిలో ఇనుప ఖనిజం నిక్షిప్తమై యున్నది. ఈ కొండల చుట్టు ప్రక్కల ఇనుప ఖనిజం నిక్షిప్తమై ఉన్నది. 20 గ్రామాల ప్రజలు నివశిస్తున్నారు. ఈ గ్రామాలను ఒక్కొక్కటిగా ఖాళీ చేయించాలని ప్రభుత్వం కుట్ర చేస్తున్నది.

బయ్యారం ఉక్కు పరిశ్రమను మొదటి నుండి ఆదివాసులు వ్యతిరేకిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను నిర్మించినా, నిర్మించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను కట్టి తీరుతామని పదేపదే ప్రకటిస్తున్నది. ప్రభుత్వం కూడా ఇష్టం వచ్చినట్లు ఖనిజాన్ని తీయడానికి వీలులేదని సమత, వేదాంత తీర్పుల్లో సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని కూడా గిరిజనేతరుడిగానే గుర్తించింది. తెలంగాణ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమని ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పాలని ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. అందులో భాగంగానే "తిమ్మాపురం" గ్రామాన్ని ఖాళీ చేయాలని కుట్ర పన్నుతున్నది. ప్రతి ఒక్క ఆదివాసి తిరగబడక తప్పదని గ్రామాల ప్రజలు సంఘటితం కావాలి. ఐక్యంగా ప్రభుత్వాన్ని ఎదుర్కోవాలి. ఆ గ్రామాన్ని ఖాళీ చేయకుండా ఆదివాసి ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలందరూ ఒక్కటి కావాలని పిలుపునిస్తున్నాము. ✪

---

(14వ పేజీ తరువాయి)...

బ్రాహ్మణీయా హిందూత్వ మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం సంఘ్‌పరివార్ ఆలోచనే. దీనితో కులం, మతం పేరుతో విభజించు-పాలించు అనే కుట్రను నిర్దయాత్మకంగా అమలు చేయడానికి పూనుకున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం బలవంతంగా మనువాదాన్ని పిల్లలపైన రుద్దడమే. (వర్ణ వ్యవస్థను పునరుద్ధరించడమే. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత మైనారిటీలకు విద్యను అందకుండా చేసే కుట్ర.) ఈ అప్రజాస్వామికమైన, నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ కులాలు-మతాలు, జాతులు, అతీతంగా సబ్బండ వర్గాల ప్రజలు దేశ వ్యాప్తంగా మిలిటెంట్ పోరాటాలు కొనసాగించాలి. ✪

# బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ జాబితాలో 11 కులాలను చేర్చడాన్ని వ్యతిరేకించండి! ఆదివాసుల వినాశనానికి తలపెట్టిన తీర్మాణాన్ని రద్దు చేసే వరకు మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టండి!

తెలంగాణలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన వాల్మికి, బోయ, బేదర, కిరాతక, నిషాది, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్లు, కైతి లంబాడాలు, భాగ్ మదురలు, చమర్ మదురలను షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చాలనే తీర్మాణాన్ని అసెంబ్లీ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదే విధంగా మరొక్క తీర్మాణం 2016లో షెడ్యూల్డ్ తెగల విచారణ సంఘం ఆదిలాబాద్, కుమురంభీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో నివసిస్తున్న మాలి సామాజిక సెక్షన్‌ల ప్రజలను ఎస్టీ జాబితాలో చేర్చాలనే సిఫారస్‌ను కూడా అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించి ఈ రెండు తీర్మానాలను ఆమోదించమని కేంద్ర ప్రభుత్వానికి పంపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తీర్మానాలతో అసలైన ఆదివాసుల్లో ఆందోళన మొదలైంది.

ఈ తీర్మానాలను అమలులోకి తీసుకొస్తే సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన ఆదివాసీలకు రాజ్యాంగ బద్ధంగా దక్కిన హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లు, పథకాలు వారికి దక్కకుండా పోతాయి. ఇప్పటికే లంబాడాలను ఎస్టీల్లో చేర్చడం మూలంగా ఆదివాసులకు సామాజికంగా, ఆర్థికంగా దక్కాల్సిన రిజర్వేషన్లు, పథకాలన్నింటిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన లంబాడాలే ఎక్కువ శాతం అనుభవిస్తున్నారు.

బ్రిటీష్ వలస పాలన నుండి, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత కూడా సాధారణంగా అమలవుతున్న చట్టాలే కాకుండా షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రత్యేక చట్టాలున్నాయి. మైదాన ప్రాంత ప్రజలతో పోల్చితే ఆదివాసుల సామాజిక పద్ధతులు, ఆచార వ్యవహారాలు, వారి జీవన విధానం భిన్నంగా ఉంటాయి. ఆదివాసుల అమాయకత్వం, నిరాక్షరాస్యత ఆసరా చేసుకొని ఆదివాసులపై తీవ్రంగా దోపిడి, దౌర్జన్యాలు, మోసాలకు పాల్పడుతుండడం మూలంగా ఆదివాసులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధిలో వెనకబడి వుండడంతో షెడ్యూల్డ్ జాతుల జీవన విధాన పరిరక్షణకు, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి ప్రత్యేక చట్టాలు రూపకల్పన చేశారు. ఆదివాసులు నివసిస్తున్న ఏజెన్సీ ప్రాంతాలన్నింటిని 5వ షెడ్యూల్‌లోని 244వ అధికరణను తీసుకవచ్చి ఏజెన్సీలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా పిలుస్తున్నారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం రాజ్యాంగ బద్ధంగా కల్పించబడిన 1/70, పెసా, 5వ షెడ్యూల్డ్ చట్టాలున్నప్పటికీ ప్రభుత్వాలు ఈ చట్టాలను అమలు చేయకుండా వాటిని నీరు కారుస్తుండడంతో ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆదివాసీ చట్టాలకు విరుద్ధంగా ఆదివాసేతరులు ఏజెన్సీలో ప్రవేశించి అక్రమంగా భూములు సంపాదించారు. ఇప్పుడు ఆర్థికంగా బలపడి ఏజెన్సీలో ఆదివాసేతరులు రాజకీయ అధికారాన్ని శాసిస్తున్నారు. ఈ రోజు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే 11 ఆదివాసేతర కులాల ప్రజలను ఎస్టీ జాబితాలో కలిపింది. దీనితో ఆదివాసుల కోసం ఉద్దేశించబడిన హక్కులు, రిజర్వేషన్లు, చట్టాలను 11 కులాల ఆదివాసేతరులకు కూడా వర్తించేలా చేశారు. ఉద్దేశ పూర్వకంగా చేయబడిన ఈ తీర్మానం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఆదివాసులను మరింత దుర్భర స్థితిలోకి నెట్టి వారిని నిర్వీర్యం చేయడం తప్ప మరొక్కటి కాదు. క్రమంగా ఏజెన్సీలో ఆదివాసుల చట్టాలు అటవీ భూములపై యాజమాన్యం దోపిడి ప్రయోజనాలకు ఆటంకంగా మారుతుండడంతో రాజ్యాంగంలో అంతర్భాగమైన షెడ్యూల్డ్ ప్రాంతాల పంచాయితీల విస్తరణ చట్టం 1996 (పెసా) కింద స్థానిక స్వపరిపాలన విభాగాన్ని కాలరాసి దోపిడి పాలక వర్గాలు పెత్తనాన్ని కొనసాగిస్తున్నాయి.

వెనకబడిన కులాల అభివృద్ధి కోసం ప్రత్యేక చట్టాలు, పథకాలు, ప్యాకేజీలు రూపొందించే అధికారాలు ప్రభుత్వాలకు ఉన్నప్పటికీ వాటి జోలికి వెళ్ళకుండా కేవలం ఆదివాసుల వినాశనాన్ని మాత్రమే కేసీఆర్ కోరుకుంటున్నాడు. ఈ కుట్రలో కేసీఆర్ ఎన్నికల ప్రయోజనాలు కూడా ఇమిడి ఉన్నాయి.

ఆదివాసుల మనుగడకు పెను ప్రమాదం వచ్చింది. రోజురోజుకు దిగజారుతున్న బ్రతుకులకై, ఆదివాసి హక్కుల రక్షణకై పోరాడవలసిన సమయం వచ్చింది. కొమురంభీం ఆశయాలను కొనసాగించడానికి ప్రతి ఆదివాసీ తిరగబడి మన హక్కులను కాపాడుకోవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనకకు తీసుకోవాలని ఆదివాసీ ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, ప్రజాస్వామికవాదులు అందరూ ఒక్కటై ఐక్యంగా పోరాటం చేయాలి. ఆదివాసీ సమాజాన్ని రక్షించుకోవాలి.

**బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో ఈ నెల 10వ తేదీన ఎస్టీ జాబితాలో 11 కులాలను చేర్చి ఆమోదించిన తీర్మానాన్ని రద్దు చేసే వరకు ఆదివాసులు మిలిటెంట్ పోరాటాలు చేపట్టండి.**

**జల్-జంగల్-జమీన్ ఆత్మగౌరవం ఆదివాసుల స్వయం ప్రతిపత్తి కొరకై పోరాడండి.** ✪

# 'చుట్టివేత-అణచివేత' దాడికి ప్రతిగా క్యాంపెయిన్లు చైనా అంతర్యుద్ధం యొక్క ప్రధాన గమనరీతి

కామ్రేడ్ మావో...

మన గెరిల్లాయుద్ధం ప్రారంభమైన గత పది సంవత్సరాల కాలంలోనూ ప్రతి ఒక్క గెరిల్లా దళం, ప్రతి ఒక్క ఎర్రసైన్యం యూనిట్, ప్రతి ఒక్క విప్లవ స్థావరం శత్రువు నిరంతరమూ అవలంబిస్తున్న 'చుట్టివేత-అణచివేత' మిలటరీ చర్యలకు గురవుతూ వచ్చాయి, శత్రు దృష్టిలో మన ఎర్రసైన్యం బ్రహ్మారాక్షసి. అందుకనే ఇది తలెత్తిన వెంటనే, దానిని అణచి వేయడానికి శత్రువు ప్రయత్నిస్తూ వున్నాడు. ఎల్లప్పుడూ శత్రువు ఎర్రసైన్యాన్ని వెంటాడుతూనే ఉన్నాడు. దానిని చుట్టి వేయడానికి ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే వున్నాడు. గత పది సంవత్సరాల్లోనూ యుద్ధం యొక్క ఈ ప్రధాన విధానాల్లో మార్పు రాలేదు. అంతర్యుద్ధం, జాతీయ యుద్ధంగా మారితే తప్ప, శత్రువు బలహీనపడే దాకా, ఎర్రసైన్యం శత్రువు కంటే బలమైన శక్తిగా తయారయ్యేదాకా యుద్ధం యొక్క ఈ రూపంలో మార్పు వుండదు.

శత్రువు అవలంబిస్తున్న 'చుట్టివేత-అణచివేత' మిలటరీ విధానానికి వ్యతిరేకంగా తీసుకునే మిలటరీ చర్యలే ఎర్రసైన్యం మిలటరీ విధానంగా తయారైంది. మనకు విజయమంటే ప్రధానంగా శత్రువు అవలంబించే 'చుట్టివేత-అణచివేత' మిలటరీ విధానాన్ని ఓడించడమన్నమాట. అంటే వ్యూహాత్మక విజయం. ప్రత్యేకంగా తీసుకునే మిలటరీ చర్యలో విజయం. శత్రువు యొక్క 'చుట్టివేత-అణచివేత' విధానాన్ని ఎదిరించే మన మిలటరీ విధానం, అనేక చిన్న, పెద్ద మిలటరీ ఘర్షణల ద్వారా కొనసాగవలసి వుంటుంది. అనేక మిలటరీ ఘర్షణల్లో విజయాలు సాధించినప్పటికీ, శత్రువు యొక్క 'చుట్టివేత-అణచివేత' పథకం పూర్తిగా నిర్మూలించే వరకు అందులో వ్యూహాత్మక విజయం సాధించినట్లుగా భావించరాదు. ఎర్రసైన్యం యొక్క గత పది సంవత్సరాల యుద్ధ చరిత్ర అంతా శత్రువు యొక్క 'చుట్టివేత-అణచివేత' మిలటరీ పథకానికి వ్యతిరేకంగా జరిపిన మిలటరీ చర్యల చరిత్ర మాత్రమే.



శత్రువు యొక్క 'చుట్టివేత-అణచివేత' క్యాంపెయిన్లలో గాని లేక, దానికి ప్రతిగా మనం జరిపిన ఎదురు క్యాంపెయిన్లలో గానీ శత్రువుపై దాడి, శత్రువు నుండి ఆత్మరక్షణ అను ఈ రెండు పోరాట రూపాలు అవలంబించ బడినవి. ఇందులో పురాతనమైన లేక ఆధునికమైన చైనాలో గాని, యితర దేశాల్లో గాని జరిగిన ఏ యుద్ధానికీ దీనికి తేడా లేదు. ఐనా చైనా అంతర్యుద్ధం యొక్క ప్రత్యేక లక్షణం ఏమిటంటే, ఈ రెండు పోరాట రూపాలు అనేకసార్లు మార్చి మార్చి వుపయోగించ బడుతున్నాయి. శత్రువు యొక్క ప్రతి క్యాంపెయిన్ చుట్టుముట్టి-అణచివేతలోనూ శత్రువు మనపై దాడి చేస్తే ఎర్రసైన్యం ఆత్మరక్షణ చేసుకుంటుంది. శత్రువు దాడి విధానానికి వ్యతిరేకంగా ఎర్రసైన్యం ఆత్మరక్షణ విధానం అవలంబిస్తూ వుంది. శత్రువు క్యాంపెయిన్‌కు వ్యతిరేంగా మనం ప్రతిగా చేసే క్యాంపెయిన్ యొక్క మొదటి దశ యిది. తర్వాత ఎర్రసైన్యం ప్రారంభించే ఎదురుదాడి విధానానికి వ్యతిరేకంగా, శత్రువు ఆత్మరక్షణ విధానం అవలంబిస్తాడు. శత్రువు పథకానికి ప్రతిగా మనం జరిపే మన క్యాంపెయిన్‌లో రెండవ దశ యిది. ప్రతి 'చుట్టివేత-అణచివేత'లోనూ ఈ రెండు దశలు వుంటాయి. దాడి, ఆత్మరక్షణ దీర్ఘకాలం ఒకదాని తర్వాత మరొకటి వుపయోగించ బడుతూ వుంటుంది.

దీర్ఘకాలం ఈ పోరాట రూపాలు ఒకదాని తర్వాత మరొకటి వుపయోగించ బడుతూ వుంటుందంటే దాని అర్థం, యుద్ధ విధానం, ఈ పోరాట రూపాలు, పదేపదే వుపయోగించ బడుతూ వుంటాయన్నమాట. ఇది ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం. శత్రువు యొక్క 'చుట్టివేత-అణచివేత' మిలటరీ పథకం-దానికి వ్యతిరేకంగా మన మిలటరీ పథకం-యుద్ధం యొక్క ప్రధాన పోరాట విధానం

ఇది. ఈ పోరాటం యొక్క మొదటి దశలో శత్రువు మనపై దాడి సాగిస్తే మనం ఆత్మరక్షణ చేసుకుంటాం. రెండవ దశలో మనం ఎదురు దాడులు సాగిస్తే శత్రువు ఆత్మరక్షణ చేసుకుంటాడు.

ఇందుకుగాను సాగే ప్రతి యొక్క యుద్ధంలో పైరెండు పోరాట రూపాలు పదేపదే వుపయోగించబడుతూ వున్నప్పటకీ, ప్రతి దఫా కొన్ని తేడాలతో ఈ పోరాట రూపాలు ప్రయోగించబడుతూ వుంటాయి. ఇది కూడా ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. ప్రతి శత్రువు మిలటరీ పథకంలోనూ, దానికి ప్రతిగా మనం సాగించే మిలటరీ పథకంలోనూ, యుద్ధం పెద్దదవుతూ పరిస్థితి క్లిష్ట రూపం తీసుకుంటూ వుంటుంది. యుద్ధ తీవ్రత పెరుగుతూ వుంటుంది.

దీనర్థం యుద్ధంలో ఎగుడు దిగుడులుండవని కాదు. శత్రువు యొక్క ఐదవ 'చుట్టివేత–అణచివేత' మిలటరీ పథకం తర్వాత ఎర్రసైన్యం పెద్దగా బలహీనపడింది. దక్షిణాన వున్న మన మిలటరీ స్థావరాల నన్నింటిని మనం కోల్పోయాం. మన స్థావరాలన్నీ వాయువ్య మూలకు మార్చుకున్న తర్వాత, దక్షిణాన మనం సాగించ గలిగినట్లుగా, అంతరంగిక శత్రువు యొక్క కీలక స్థావరాలను ప్రమాద స్థితిలో పెట్టలేక పోతున్నాం. అందువల్ల శత్రువు 'చుట్టివేత–అణచివేత' మిలటరీ పథకం యొక్క తీవ్రత తగ్గింది. పరిస్థితి క్లిష్టత తగ్గింది. పోరాట తీవ్రత తగ్గింది.

ఎర్రసైన్యానికి ఓటమి అంటే అర్థం ఏమిటీ? వ్యూహాత్మకంగా చెప్పాలంటే శత్రువు 'చుట్టివేత–అణచివేత' మిలటరీ పథకానికి వ్యతిరేకంగా మనం అమలు జరిపే మిలటరీ పథకం సంపూర్ణంగా ఓడిపోయినపుడే, ఎర్రసైన్యం ఓడిపోయినట్లు అర్థం. అప్పుడు కూడా ఆ ఓటమి పాక్షికమైనది, తాత్కాలికమైనది. ఎర్రసైన్యం సంపూర్ణంగా నిర్మూలించ బడినపుడే. ఈ అంతర్యుద్ధంలో ఎర్రసైన్యం సంపూర్ణంగా ఓడించబడినట్లు అర్థం. అయితే యిది ఎపుడూ సంభవించలేదు. విస్తృతమైన విప్లవ స్థావరాలు పోగొట్టుకోవడం, ఎర్రసైన్య స్థావరం మార్చుకోవలసి రావడం, తాత్కాలికమైన, పాక్షికమైన ఓటమి మాత్రమే. ఇది సంపూర్ణమైన, అంతిమమైన ఓటమి ఎంత మాత్రం కాదు. విప్లవ స్థావరాల్లో ఎర్రసైన్యంలో, పార్టీ సభ్యత్వంలో, 90 శాతం పోగొట్టుకున్నప్పటికీ, ఆ ఓటమి సంపూర్ణమైన ఓటమి ఎంతమాత్రం కాదు. అది తాత్కాలికమైన, పాక్షికమైన ఓటమి మాత్రమే. ఇలా మార్చుకోవటమనేది మన ఆత్మరక్షణ విధానం యొక్క కొనసాగింపు అంటాం. శత్రువు మనను తరుముకు రావడం, వాడి దాడి కొనసాగింపు అని పిలుస్తాం. దానర్థం శత్రువు 'చుట్టివేత–అణచివేత' మిలటరీ పథకానికీ, దానికి వ్యతిరేకంగా మనం ప్రయోగించిన మిలటరీ పథకానికి మధ్య సాగిన యుద్ధంలో, శత్రుదాడి ముందు మన ఆత్మరక్షణ విధానం భగ్నమైంది. మనం ఆత్మరక్షణ స్థితి నుండి ఎదురుదాడి స్థితికి చేరుకోలేక పోయామన్నమాట. అందువల్ల మనం ఆత్మరక్షణ స్థితి నుండి తిరోగమన మార్గం చేపట్టాం. శత్రువు దాడి స్థితి నుండి మనల్ని వెంటాడే స్థాయికి చేరుకొన్నాడు. అయితే ఎర్రసైన్యం తన స్థావరాన్ని నూతన ప్రాంతానికి మార్చుకున్నప్పుడు, ఉదా: కియాంగ్సి, ఇతర రాష్ట్రాల నుండి షెన్సీ ప్రాంతానికి మార్చుకున్నప్పుడు, శత్రువు 'చుట్టివేత–అణచివేత' పథకాన్ని తిరిగి ప్రారంభించాడు. అందువల్లే ఎర్రసైన్యం యొక్క వ్యూహాత్మక తిరోగమనం (దీర్ఘయాత్ర) వ్యూహాత్మక ఆత్మరక్షణ విధానం యొక్క కొనసాగింపు మాత్రమేనని, శత్రువు వెంటాడే పథకం యొక్క వ్యూహాత్మక దాడి యొక్క కొనసాగింపు మాత్రమేనని మనం చెప్పగలుగుతున్నాం.

యుద్ధాల్లో, ఆధునిక యుద్ధాల్లో గాని, ప్రాచీన యుద్ధాల్లో గాని, చైనాలో గాని, విదేశాల్లో గాని జరిగినట్లుగానే చైనా అంతర్యుద్ధంలో కూడా శత్రువుపై దాడి, శత్రువు నుండి ఆత్మరక్షణ అనే రెండు పోరాట రూపాలు మాత్రమే ఉన్నాయి. చైనా అంతర్యుద్ధం యొక్క ప్రత్యేక లక్షణ మేమంటే, శత్రువు 'చుట్టివేత–అణచివేత' మిలటరీ పథకం, దానికి వ్యతిరేకంగా మన మిలటరీ పథకం కలిసి దీర్ఘకాలంగా కొనసాగుతూ, దీనితో పాటు శత్రువుపై దాడి, శత్రువు నుండి ఆత్మరక్షణ ఈ రెండు ప్రాథమిక పోరాట రూపాలు, దీర్ఘకాలం పదేపదే మారుతూ వుండటం–పదివేల కిలోమీటర్లకు పైగా కదిలి (దీర్ఘయాత్ర) విప్లవ స్థావరం మార్చుకోవడమనేది యిందులో ఒక భాగంగా జరిగింది. అది విప్లవకరమైన మార్పు అనే విషయం గుర్తుంచుకోవాలి.

శత్రువు యొక్క ఓటమి అంటే కూడా అదే అర్థం. శత్రువు 'చుట్టివేత–అణచివేత' మిలటరీ పథకం ఓడిపోయినప్పుడు, మనం ఆత్మరక్షణ విధానం నుండి దాడి చెయ్యగలిగిన స్థితికి వచ్చినపుడు, శత్రువు ఆత్మరక్షణ విధానం చేపట్టవలసిన స్థితి ఏర్పడినపుడు, శత్రువు మరొక 'చుట్టివేత–అణచివేత' మిలటరీ పథకం కోసం పునర్నిర్మాణం చేసుకోవలసిన స్థితి ఏర్పడినపుడు మాత్రమే శత్రువు వ్యూహాత్మకంగా ఓడిపోయినాడని చెప్పగలుగుతాం. మనం చేసినట్లుగా శత్రువు పదివేల కిలోమీటర్లకుపైగా తన స్థానాన్ని మార్చుకోవలసిన అవసరం లేదు. శత్రువు మనకంటే ఎక్కువ బలంగా వుండటం వల్ల, దేశమంతటా శత్రు పాలన వుండటం వల్ల శత్రువుకు అలాంటి అవసరం లేదు. అయితే శత్రువు తన బలాలను పాక్షికంగా మాత్రం మార్చుకోవలసి వచ్చింది. కొన్ని సందర్భాల్లో విముక్తి ప్రాంతాల్లో అక్కడక్కడా మిగిలి వున్న శత్రు స్థావరాలను మన ఎర్రసైన్యం చుట్టివేసినపుడు, శత్రువు మనపై మరొక దాడికి సిద్ధం కావడానికి తన బలాలను తన పాలన కింది ప్రాంతంలోకి తరలించుకోవలసి వచ్చింది. అంతర్యుద్ధం దీర్ఘకాలంగా సాగితే ఎర్రసైన్యం విజయ పరంపరలు పెరిగితే, శత్రువుకు ఇలాంటి పరిస్థితి అనేకమార్లు ఏర్పడుతుంది. కాని ఎర్రసైన్యం సాధించిన మంచి ఫలితాలను శత్రుసైన్యం ఎపుడూ సాధించలేదు. శత్రు బలాలకు ప్రజా సహకారం లేకపోవడం వల్లనూ, శత్రు సైనికుల, ఆఫీసర్ల మధ్య ఐక్యత లేకపోవడం వల్లనూ, శత్రువు మంచి ఫలితాలు సాధించలేదు. ఎర్రసైన్యంలాగా శత్రువు కూడా దూరప్రాంతానికి తన స్థావరాన్ని మార్చుకుంటే, శత్రు నిర్మూలన తప్పదు.

1930లో లీ–లీ–సాన్ పంథా అమలు జరిగింది. అపుడు అతడు చైనా అంతర్యుద్ధం యొక్క దీర్ఘకాల స్వభావాన్ని గుర్తించలేకపోయాడు. ఈయుద్ధ సమయంలో శత్రువు 'చుట్టివేత–అణచివేత' పథకాలు పదేపదే దీర్ఘకాలం అమలు జరుపుతాడనీ, అవి ఓడతాయనీ గుర్తించలేక

పోయాడు. ఈ ఘటనలు హునాన్-కియాంగ్సి సరిహద్దు ప్రభుత్వ ప్రాంతంలో మూడు, ఫుకియేన్ ప్రాంతంలో రెండు జరిగి వున్నాయి కూడాను. అందువల్ల స్వల్ప కాలంలో విప్లవ విజయం సాధించాలనే ఆశతో బాల్య వ్యవస్థలో వున్న ఎర్రసైన్యానికి వూహాన్ పట్టణాన్ని ఆక్రమించాలని, దానితో పాటు దేశ వ్యాపిత సాయుధ తిరుగుబాటు చేయాలని పిలుపిచ్చాడు-ఆ విధంగా 'అతివాద' అవకాశవాద తప్పుడు పంథా అతడు చేపట్టాడు.

అదే విధంగా 1931-34లోని అతివాద అవకాశవాదులు కూడా శత్రువు 'చుట్టివేత-అణచివేత' మిలటరీ పథకం పదేపదే ప్రయోగించ బడుతుందనే సూత్రం గుర్తించలేదు. హూపే-హునాన్-అన్వీ సరిహద్దు వెంట వున్న విప్లవ స్థావరంలోని కొంతమంది బాధ్యత కలిగిన కామ్రేడ్స్ 'సహాయ శక్తి సిద్ధాంతాన్ని' ముందుకు తెచ్చారు. మూడవ 'చుట్టివేత-అణచివేత' ఓడించబడిన తర్వాత కొమింటాంగ్ సైన్యం కేవలం సహాయ శక్తిగా మాత్రమే మిగిలిపోయిందనీ, ఇక సామ్రాజ్యవాదులే స్వయంగా రంగం మీదకు వచ్చి ప్రధాన శక్తిగా ఎర్రసైన్యం మీద దాడి చెయ్యవలసి వుంటుందని వీరు భావించారు. ఈ అంచనాపై ఆధారపడే ఎర్రసైన్యం వూహాన్ పట్టణంపై దాడి చేసే వ్యూహం పన్నారు. సూత్రానికి సంబంధించినంత వరకు వీరి అభిప్రాయాలు నాచాంగ్ పట్టణంపై ఎర్రసైన్యం దాడి చెయ్యాలని పిలుపిచ్చిన కియాంగ్సీలోని కామ్రేడ్స్ అభిప్రాయాలతో ఏకీభవించాయి. వీరు విప్లవ స్థావరాలను ఒకదానితో మరొకటి కలపాలనే పద్ధతికి వ్యతిరేకులు. విప్లవ స్థావరాలలోకి శత్రువును ఆకర్షించాలనే ఎత్తుగడలను వీరు వ్యతిరేకించారు. ఒక రాష్ట్రంలోని ముఖ్య పట్టణాన్ని, ఇతర కీలక పట్టణాలను పట్టుకుంటే రాష్ట్రంలో విజయానికి నాంది ప్రస్తావన జరిగినట్లుగానే వీరు భావించారు. శత్రువు ఐదవ 'చుట్టివేత-అణచివేత' స్థావరాల మిలటరీ పథకానికి వ్యతిరేకంగా సాగిన మన పోరాటం విప్లవానికి వలస వ్యవస్థకు మధ్య జరిగే నిర్ణయాత్మకమైన పోరాటంగా వీరు భావించారు. హుపే-హునాన్-అన్వీ విప్లవ స్థావరంపై జరిగిన శత్రువు నాల్గవ 'చుట్టివేత-అణచివేత' వ్యతిరేకంగానూ, కియాంగ్సిలోని కేంద్ర ప్రాంత విప్లవ స్థావరంపై జరిగిన శత్రువు ఐదవ 'చుట్టివేత-అణచివేత' వ్యతిరేకంగానూ మనం అమలు జరిపిన మిలటరీ పథకాల తప్పుడు ఎత్తుగడలకు ఈ 'అతివాద' అవకాశవాద పంథాయే మూలం. ఇది భయంకరమైన శత్రుదాడుల వల్ల ఎర్రసైన్యాన్ని నిస్సహాయులుగా చేసింది. చైనా విప్లవానికి తీవ్రమైన నష్టాలు తెచ్చిపెట్టింది.

ఎర్రసైన్యం ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఆత్మరక్షణ మిలటరీ పథకం అవలంభించకూడదనే వాదన, ఈ 'అతివాద' అవకాశవాదం నుండి ఉద్భవించినదే. ఇది శత్రువు 'చుట్టివేత-అణచివేత'కు మిలటరీ పథకం పదేపదే వుపయోగించబడుతుందనే విషయాన్ని తిరస్కరించింది. ఈ అభిప్రాయం కూడా సంపూర్ణంగా తప్పు.

ఒక విప్లవం కాని, విప్లవ యుద్ధంగాని ప్రధానంగా దాడి స్వభావం కలదనేది సరైనదే. విప్లవంగాని, విప్లవ యుద్ధంగాని పుట్టి, చిన్న శక్తి నుండి, పెద్ద శక్తిగా రూపొందవలసి వుంది. రాజకీయాధికారం లేని పరిస్థితి నుండి, రాజకీయాధికారం చేపట్టాల్సి వుంది. ఎర్రసైన్యం లేని పరిస్థితి నుండి ఎర్రసైన్యం సృష్టించుకోవలసి వుంది. విప్లవ స్థావరం లేని పరిస్థితి నుండి విప్లవ స్థావరం స్థాపించుకోవలసి వుంది. ఈ పరిస్థితి శత్రువుపై దాడి చేయడం ద్వారా ఏర్పడుతుంది తప్ప వెనుకపట్టు పట్టే విధానం ద్వారా మాత్రం కాదు. అలాంటి వెనుకపట్టు పట్టే విధానాన్ని మనం వ్యతిరేకించాలి.

కనుక విప్లవం కాని, విప్లవ యుద్ధంకాని శత్రువుపై దాడిచేసే యుద్ధం-ఈ సూత్రం ఒక్కటే సంపూర్ణంగా సరైనది. అయితే అలాంటి యుద్ధంలో కూడా ఆత్మరక్షణ విధానం, తిరోగమన విధానాలు తప్పకుండా మిళితమై వుంటాయి. దాడి చేయడం కోసం ఆత్మరక్షణ చేసుకోవాలి. పురోగమించడం కోసం తిరోగమించాలి. ఎదురుగా శత్రువుపై దాడి చేయడానికి, శత్రువు పక్కలపై దాడి చేయాలి. సూటియైన బాటకు రావడం కొరకు చుట్టుబాటల ద్వారా రావాలి. ఇవన్నీ అనేక సందర్భాల్లో ముఖ్యంగా మిలటరీ ఎత్తుగడల్లో విధిగా అవలంభించ వలసి వుంటుంది.

పైన చెప్పిన రెండు సూత్రాల విషయంలోనూ రాజకీయరంగంలో మొదటిది సరైంది కావచ్చు. కాని ఆ సూత్రాన్నే మిలటరీ రంగానికి అన్వయించడం తప్పవుతుంది. రాజకీయ రంగంలో కూడా ఒక పరిస్థితిలో మాత్రమే (విప్లవం పురోగమించుతున్న సమయంలో) అది సరైంది. ఐతే, మరొక పరిస్థితిలో అది తప్పవుతుంది; అంటే విప్లవం తిరోగమిస్తున్న సమయంలో 1906 రష్యా విప్లవం సాధారణ తిరోగమనంలో వున్నప్పుడు, 1927లో చైనాలో, లేక 1918 బెస్ట్‌విటోవస్కీ సంధి సమయంలో రష్యా విప్లవం తిరోగమనంలో వున్నప్పుడు రెండవ సూత్రం మాత్రమే సంపూర్ణంగా సరైనది. వాస్తవమైనది. 1931-34 'అతివాద' అవకాశవాదం యాంత్రికంగా మిలటరీ రంగంలో ఆత్మరక్షణ విధానాలను వ్యతిరేకించింది. ఇది బాల్యారిష్టంతో కూడిన ఆలోచన తప్ప మరొకటి కాదు.

శత్రువు 'చుట్టివేత-అణచివేత' మిలటరీ పథకాల విధానం ఎపుడు ఆగిపోతుంది? నా అభిప్రాయం ప్రకారం, అంతర్యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే, శత్రువు యొక్క మన యొక్క బలాల్లో ప్రాథమికమైన మార్పు వచ్చినప్పుడు యిది ఆగిపోతుంది. అపుడు మనం శత్రువుపైన 'చుట్టివేత-అణచివేత' మిలటరీ పథకాలు అమలు జరుపుతూ వుంటాం. శత్రువు వీటి నుండి తట్టుకునే విధానాలు అవలంభిస్తూ వుంటాడు. కాని రాజకీయ మిలటరీ కారణాల వల్ల ఇలాంటి ఎత్తుగడల ద్వారా ఎర్రసైన్యం సాధించిన మంచి ఫలితాలు శత్రువు సాధించలేడు. ఆ స్థితికి వచ్చేటప్పటికి 'చుట్టివేత-అణచివేత' మిలటరీ పథకాల ప్రయోగం పూర్తిగా కాకపోయినా, దాదాపు ఆగిపోతుందని ఖచ్చితంగా చెప్పవచ్చు.


# హార్ట్ ఫెయిల్యూర్ (Heart Failure)

డాక్టర్ సీఎల్ వెంకటరావు

గుండె రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని కోల్పోవటాన్ని హార్ట్ ఫెయిల్యూర్‌గా వ్యవహరిస్తారు.

గుండె కండరాలు బలహీన పడిపోయినప్పుడు శరీరవయవాలకు రక్తాన్ని పంప్ చేయలేక పోవటం జరుగుతుంది. లేదా ఏదో ఆటంకం కారణంగా గుండెకు తిరిగి వస్తున్న రక్తం తగ్గిపోవటం జరుగుతుంది. ఈ రెండు కారణాల వల్ల హార్ట్ ఫెయిల్యూర్ సంభవిస్తుంది.

గుండె పనిచేయలేక పోవటాన్ని ఎడమ భాగం పని చేయలేకపోవటం, కుడి భాగం పని చేయలేకపోవటంగా విభజించుతారు.



## గుండె ఎడమ భాగం పని చేయలేక పోవటం(Left-Sided heart failure)

– ఊపిరి తిత్తులలో శుద్ధి చేయబడ్డ ప్రాణ వాయువును అందుకున్న రక్తం గుండెలోని ఎడమ భాగానికి చేరుకుని అక్కడి నుంచి శరీరమంతటికీ పంప్ చేయబడుతుంది.

– గుండె తాలూకు ఎడమ భాగం బలహీన పడ్డప్పుడు తనలోకి చేరుకున్న శుద్ధి అయిన రక్తాన్ని శరీర భాగాలలోకి పూర్తిగా పంప్ చేయలేక పోతుంది. అప్పుడు ఊపిరి తిత్తులలో Back pressure ఏర్పడి, దాని ఫలితంగా అక్కడ ద్రవం (Fluid) నిలవ అవుతుంది.

– ఊపిరి తిత్తులలో నిలవ అయిన ఫ్లూయిడ్ అక్కడ ఆక్సీజన్‌ను స్వీకరించటం, కార్బన్ డయాక్సైడ్‌ని వదిలివేయటం అనే ప్రక్రియను స్వేచ్ఛగా జరగనివ్వదు. దానితో పేషెంట్‌కు ప్రాణవాయువు (ఆక్సీజన్) సరిగా అందక ఉక్కిరి బిక్కిరి అవుతాడు.

– లెఫ్ట్‌సైడ్ హార్ట్ ఫెయిల్యూర్‌లోని ముఖ్య లక్షణం ఏమిటంటే వెల్లకిలా పడుకుని ఉన్నప్పుడు పేషెంట్‌కు ఊపిరి అందదు. అదే అతను లేచి కూర్చొగానే తేలికగా ఫీలవుతాడు. అంతే కాదు, దగ్గుకూడా తగ్గిపోతుంది.

– గుండె ఎడమ భాగం పనిచేయక పోవటానికి కారకాలైన జబ్బులు

1. హైపర్ టెన్షన్ (హై బీపి)

2. థైరాయిడ్ గ్రంథి అతిగా పని చేయటం (Hyper Thyroidism)

3. గుండె కవాట లోపం (Aortic Stenosis, Aortic Incompetence, Mitral Incompetence)

4. పుట్టుకతో గుండెలోపం (Coarctation of the Aorta)

– పై జబ్బులు ఉన్న వారిలో రక్తాన్ని పంప్ చేయటానికి గుండె తాలూకు ఎడమ భాగం బాగా శ్రమపడి పని చేయాల్సి వస్తుంది.

– ఈ అదనపు పని భారాన్ని తట్టుకోవడానికి ఒకోసారి గుండె ఎడమ భాగం వ్యాకోచించటం గాని, లేక ఆ భాగపు గోడల కండరాలు మందం కావటం గాని, లేక గుండె కొట్టుకోవటం (హార్ట్ రేట్) వేగవంతం కావటానికి జరుగుతుంది. అయితే ఈ మార్పులు తాత్కాలికం మాత్రమే. మళ్ళీ వెంటనే హార్ట్ ఫెయిల్యూర్ మొదలవుతుంది.

– గుండె ఎడమ భాగం పని చేయలేక పోవటానికి (లెఫ్ట్‌సైడ్ హార్ట్ ఫెయిల్యూర్) మరికొన్ని కారణాలు కూడా ఉంటాయి.

1. గుండె కొట్టుకోవడంలో అపక్రమం ఏర్పడటం (Arthythmias)

2. కరొనరీ ధమని వ్యాధి (Coronary Artery Disease)

3. గుండె కండరాల సామర్థ్యం తగ్గించే వ్యాధి (Cardiomyopathy)

– ఆ ఖరీదైన Cardiomyopathyలో మామూలు కంటే అధిక వర్క్‌లోడ్‌ని తట్టుకోలేక పోవటం వల్ల రక్తాన్ని పంప్‌చేసే శక్తి గుండెలో బాగా సన్నగిల్లుతుంది.

– ఏ కారణం వల్లనైనా గాని గుండె తాలూకు ఎడమ భాగం తనలోని రక్తాన్ని పూర్తిగా బయటికి పంపలేకపోతుంది. లేక బయటి నుంచి వచ్చే రక్తాన్ని పూర్తిగా స్వీకరించలేక పోతుంది.

– ఫలితంగా గుండె ఎడమ భాగంలో మిగిలిపోయిన రక్తం వెనక్కు ఊపిరి తిత్తులలోకి – నెట్టబడి అక్కడ రక్తంతో నిండిపోయేట్లు చేస్తుంది.

– ఊపిరితిత్తులలో రక్తం నిండి పోవడం వల్ల శ్వాసకోశంలో నీరు చేరుతుంది (Pulmonary Oedema). దీని ముఖ్య లక్షణం పైన చెప్పినట్లుగా ఊపిరి అందకపోవటం!

## గుండె కుడి భాగం పని చేయలేక పోవటం (Right-SIded Heart Failure)

శరీర భాగాలన్నిటి నుంచీ వచ్చిన కలుషిత రక్తం గుండెలోని కుడి భాగానికి చేరుకుంటుంది. గుండె కుడిభాగం శుద్ధి చేయబడటం కోసమని ఆ రక్తాన్ని ఊపిరితిత్తులలోకి పంప్ చేస్తుంది.

– గుండె తాలూకు కుడిభాగం ఏ కారణం వల్లనయినా బలహీన పడ్డప్పుడు తనలోకి చేరుకున్న రక్తాన్ని ఊపిరి తిత్తులలోకి పూర్తిగా పంప్ చేయలేకపోతుంది. అప్పుడు వెనక నుంచి వచ్చే వత్తిడి కారణంగా గుండె కుడి భాగంలో రక్తపు పరిమాణం ఎక్కువై లివరు మీద భారం పడుతుంది.

– దీని ప్రభావంగా శరీరంలోని కణజాలం అంతటిలోనూ నీరు, లవణం (సాల్ట్) చేరి కాళ్ళు ఉబ్బటం, లివరు పెరగటం జరుగుతుంది. పొత్తి కడుపు పైభాగం పటుత్వాన్ని కోల్పోయి జారినట్లు (డిస్టెండ్)గా అగుపిస్తుంది. మెడ నరాలు ఉబ్బి కనిపిస్తాయి. కణజాల మంతటిలోనూ నీరు నిలవ జేరుతుంది. దీనిని Oedema అంటారు. తీవ్రమైన కేసులలో మొహం కూడా ఉబ్బరిస్తుంది.

గుండె కుడిభాగం పని చేయకపోవటానికి (రైట్‌సైడ్ హార్ట్ ఫెయిల్యూర్‌కి) కారణాలు ఈ కింది విధంగా ఉంటాయి.

ఊపిరితిత్తులలో రక్త పీడనం అధికం కావడం (Pulmonary Hypertension)

## కొవ్వు పదార్థాలు గుండె జబ్బులకు రాచమార్గాలు

నూనె పదార్థాలు, బాగా కొవ్వు వున్న పదార్థాలను తింటే హైబీపీ, గుండె జబ్బులు ఏర్పడతాయన్న సంగతి అందరికీ తెలుసు. అయితే ఇవి ఎలా ఏర్పడతాయో తెలుసా?

– మనం తీసుకున్న ఆహారంలో కొవ్వు కడుపులో అబ్‌సోర్బ్ కాబడి రక్తనాళాలకు చేరుకుంటుంది. కొన్నాళ్ళు గడిచాక రక్త నాళాలలో నిలవ అయిన కొవ్వు రక్తనాళాల లోపలి గోడల మీద పేరుకుంటుంది.

– ఇలా పేరుకోవటం మూలంగా రక్తనాళాల లోపలి మార్గం ఇరుకుగా అవుతుంది. దీనితో రక్తనాళంలో రక్త ప్రవాహానికి అవరోధం ఏర్పడి అది హైబీపీకి దారి తీస్తుంది.

– ముఖ్యమైన అవయవాలకు వెళ్ళాల్సిన రక్త ప్రవాహానికి అవరోధం ఏర్పడేసరికి రకరకాల జబ్బులు ఈ కింది రకాలుగా వుంటాయి.

–గుండెకు రక్తాన్ని తీసుకుపోయే రక్తనాళాలు (Coronary Arteries) ఇరుకయేసరికి ఛాతిలో నొప్పి (Angina) వస్తుంది.

– గుండెకు రక్తాన్ని తీసుకుపోయే రక్తనాళం పూర్తిగా బ్లాక్ అయిపోతే (పూడిపోతే) గుండెపోటు (Myocardial Infarction) వస్తుంది.

– మెదడుకు రక్తాన్ని తీసుకుపోయే రక్తనాళం పూడిపోతే పక్షపాతం (Paralytic Stroke) వస్తుంది.

– ఏదేని అవయవానికి రక్తాన్ని తీసుకుపోయే నాళం పూడిపోతే Gangrene ఏర్పడుతుంది.

తమ కుటుంబీకులలో ఎవరికన్నా గుండె జబ్బులు లేక హైబీపీ లాంటివి వున్న వాళ్ళు తాము తీసుకునే ఆహారంలో కొవ్వు తక్కువ వుండేట్లుగా చూసుకోవటం చాలా అవసరం!

– ఇది గుండె ఎడమ భాగం పని చేయకపోవటం వల్లా జరగవచ్చు లేక బ్రాంకైటిస్, ఎంఫిసీమా లాంటి ఊపిరితిత్తుల వ్యాధుల మూలంగానూ జరగవచ్చు.

– గుండె కవాటం లోపం మూలంగా (Emphysema)

– పుట్టుకతో గుండెలోపం (Septal Defcct, Pulmonary లేక Tetrology of fallot)

## హార్ట్ ఫెయిల్యూర్ లక్షణాలు

– హార్ట్ ఫెయిల్యూర్ ప్రాథమిక లక్షణం–అలసట, నీరసం (Fatigue)

– లెఫ్ట్ సైడెడ్ హార్ట్ ఫెయిల్యూర్ తాలూకు సాధారణ లక్షణం–ఊపిరి అందకపోవటం.

– ఊపిరి అందకపోవటం అనేది ప్రారంభంలో ఏదన్నా ఎక్సర్‌సైజ్ చేస్తున్నప్పుడు లేక శారీరక శ్రమ చేస్తున్నప్పుడు వచ్చి తీవ్రతర మవుతుంది. తర్వాత తర్వాత విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కూడా వస్తుంది.

– పేషెంట్ మంచంమీద వెనక్కు ఆనుకుని కూర్చున్నాక మాత్రమే తిరిగి శ్వాసను మామూలుగా పీల్చుకోగలుగుతాడు.

– ఒకొసారి పేషెంట్ (స్త్రీగాని, పురుషుడు గాని) రాత్రులు నిద్రలో ఊపిరి అందక దగ్గుతూ, చెమటలు కక్కుతూ గభాల్న లేచి కూర్చోవచ్చు.

– పాదాలు, చీలమండలం, కాళ్ళు సాయంత్రమయే సరికి వాచిపోయి తెల్లారే సరికి తగ్గిపోతుంటాయి.

– గోళ్ళు, పెదాలు నీలం రంగుకు చేరుకుంటాయి.

– శరీరమంతా నీరు చేరుతుంది. దీనివల్ల పేషెంట్ ఉబ్బిపోయి కనిపిస్తాడు.

– హార్ట్ ఫెయిల్యూర్ లక్షణాలు వాటికవి తగ్గిపోనూ వచ్చు లేక అర్జెంటుగా ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సిన అవసరమూ కలగవచ్చు.

– రైట్‌సైడెడ్ హార్ట్ ఫెయిల్యూర్‌లో ఊపిరి అందకపోవటం తక్కువ ఉంటుంది గాని కాళ్ళు, చీలమండలాల వాపు అధికంగా ఉంటుంది. ఒకొసారి లివరు పెరగటం, పేగులు ఉబ్బటం (Congestion) వల్ల అజీర్తి లాంటి అసౌకర్యం కలగవచ్చు.

– గుండె ఎడమ భాగం పని చేయక పోవటం (లెఫ్ట్‌సైడ్ హార్ట్ ఫెయిల్యూర్) కుడి భాగం పని చేయకపోవటం (రైట్‌సైడ్ హార్ట్ ఫెయిల్యూర్) కంటే ప్రమాదకరమైనది. దీనికి సక్రమంగా వైద్యం చేయకపోతే శరీరంలోని ఇతర ముఖ్యావయవాలైన మెదడు, కిడ్నీలు, లివరు మొదలైనవి పాడయిపోయే ప్రమాదం ఉంది.

గృహవైద్యం

– అటాక్ రాగానే, అంటే పైన చెప్పిన హార్ట్ ఫెయిల్యూర్ లక్షణాలు కనిపించగానే పేషెంట్ కూర్చుని రెస్టు తీసుకోవాలి.

## గుండెజబ్బు పేషెంట్లు సెక్సులో పాల్గొనవచ్చునా?

గుండెపోటు వచ్చి దాని నుంచి కోలుకున్న పేషెంట్లలో చాలా మంది కోలుకున్న 8–10 వారాల తర్వాత సెక్సులో పాల్గొనవచ్చు. అయితే ఈ విషయంలో డాక్టరు సలహాను తప్పకుండా తీసుకోవాలి.

– సెక్సు విషయంలో అతిగా ఉద్రిక్తత చెందకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఇది వైవాహేతర అక్రమ సంబంధాలలో ఎక్కువగా జరుగుతుంది.

– సెక్సు సమయంలో ఛాతిలో నొప్పి (యాంజైనా) వస్తే డాక్టరును సంప్రదించాలి. సెక్సు కార్యానికి ముందు వేసుకోవటానికి నైట్రోగ్లిజరిన్ టాబ్లెట్‌లను రాసిస్తారు.

– సెక్సు కార్య సమయంలో యాక్టివ్‌గా ఉండే విషయంలో భాగస్వామి సహకారం ఎంతో అవసరం ఉంటుంది.

– అలసిపోయి ఉండగా సెక్సు కార్యంలో పాల్గొనకూడదు.

– అన్నం తిన్న వెంటనే సెక్సు కార్యంలో పాల్గొనకూడదు. అన్నం తిన్నాక కనీసం 2–3 గంటల విరామం ఉండాలి.

## డాక్టర్‌ను ఎప్పుడు కలవాలి?

1. ఊపిరి అందకపోవటం మరీ తీవ్రంగా ఉన్నప్పుడు
2. ఏ కారణమూ లేకుండా విడవకుండా దగ్గు వస్తున్నప్పుడు
3. పాదాలు, పాదాల చీలమండలాలు నీరు పట్టినప్పుడు

## డాక్టరేం చేస్తారు?

– తక్షణ ట్రీట్‌మెంట్ కింద శరీరంలో ఉన్న అదనపు ఫ్లూయిడ్‌ని మాత్రం బయటికి పంపటానికి కిడ్నీలను ప్రేరేపించే Diuretic మందుల్ని ఇవ్వటం జరుగుతుంది. వీటిలో కొన్ని Lasix, Dytide, Frusemide, Aldactone, Lasilctone-మొదలైనవి. వీటిని అతిగా వాడటం కూడా ప్రమాదకరమే. అందుకని డాక్టరు లక్షణాల కనుగుణంగా మాత్రమే డోస్‌ని సూచిస్తారు.

– కొన్ని కేసులలో గుండె పని భారాన్ని తగ్గించే మందుల్ని (Vasodilator Drugs), గుండె సంకోచ వ్యాకోచాల్ని పటిష్టపరిచే డిజిటల్స్ డ్రగ్స్‌ని ఇవ్వటం కూడా జరుగుతుంది.

– హార్ట్ ఫెయిల్యూర్ సడన్‌గా వచ్చి, లక్షణాలు మరీ తీవ్రంగా ఉన్నప్పుడు పేషెంట్‌లోని ఆందోళనను తొలగించటానికీ, ఊపిరి అందకపోవటాన్ని తగ్గించటానికి డాక్టరు ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ కింద మార్ఫిన్ ఇంజెక్షన్‌ను ఇవ్వవచ్చు.

మొదట హార్ట్ ఫెయిల్యూర్ లక్షణాల్ని నయం చేసాక తర్వాత చర్య కింద మూల కారణాన్ని తొలగించటానికి ప్రయత్నిస్తారు. గుండె కవాటం (హార్ట్ వ్యాల్యూ) చెడిపోయి ఉంటే హార్ట్–వాల్వ్ సర్జరీ ద్వారా సరిచేయటానికి ప్రయత్నిస్తారు (అసలు హార్ట్ ఫెయిల్యూర్ లక్షణాలు తీవ్రం కాకముందే ఈ సర్జరీని చేయించుకోవడం మంచిది).

– హార్ట్ ఫెయిల్యూర్‌కి మూలకారణాల్ని ట్రీట్ చేయటం కూడా కుదిరే పనే. హైపర్ టెన్షన్ (హై బీపి), గుండె అపసవ్యంగా కొట్టుకోవడం (Arrhythmia) లాంటి వాటిని మందుల ద్వారా, పుట్టుకతో వచ్చే గుండె లోపాల్ని (Congenital Septal Defects) ఓపెన్ హార్ట్ సర్జరీ ద్వారానూ నయం చేయటానికి ప్రయత్నిస్తారు.

దీర్ఘకాలంగా ఉన్నా Cardiomyopathy గాని, క్రానిక్ లంగ్ డిసీజ్‌గానీ అయితే మాత్రం పరిస్థితి అంత ఆశాజనకంగా ఉండదు.

## నివారణ (Prevention)

1. పొగతాగే అలవాటుంటే మానుకోవాలి. హార్ట్ ఫెయిల్యూర్ రాకుండా ఉండటానికి లేక రావటాన్ని ఆలస్యం చేయటానికి ఇది రాచమార్గం.

2. ఇప్పటికే హార్ట్ ఫెయిల్యూర్ వచ్చిన వాళ్ళు లేక హార్ట్ ఫెయిల్యూర్ రావటానికి అవకాశముందని హెచ్చరించబడ్డ వాళ్ళు ఈ కింది జాగ్రత్తల్ని తీసుకోవాలి.

– వయస్సుకు, ఎత్తుకు సరిపడా బరువు ఉండేట్లు చూసుకోవాలి. అంటే అధిక బరువు ఉంటే దానిని తగ్గించుకోవాలి.

– అధిక శారీరక శ్రమకు పాల్పడకూడదు. ఒకవేళ తప్పనిసరై చేయాల్సివస్తే నిదానంగా చేయాలి.

– మెట్లు ఎక్కేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తప్పనిసరై ఎక్కాల్సి వచ్చినప్పుడు మధ్యమధ్యలో ఆగుతూ రెస్టు తీసుకుంటుండాలి. ఎత్తైన ప్రదేశానికి ఎక్కుతున్నప్పుడు, గాలికి ఎదురు నడుస్తున్నప్పుడు కూడా ఇంతే.

– నీళ్ళు లేక ద్రవ పదార్థాలు ఎక్కువ త్రాగకూడదు.

– ఖచ్చితంగా డాక్టరు సూచించిన విధంగా విధిగా ఆయా వేళలను పాటించుతూ మందుల్ని క్రమం తప్పకుండా వాడుతుండాలి.

## ఎంత వరకూ ప్రమాదం?

– ప్రమాదం అనేది హార్ట్ ఫెయిల్యూర్ ఏస్థితిలో, ఏస్థాయిలో ఉన్నది అనే దాని మీద ఆధారపడి ఉంటుంది.

– మూల కారణం నయం చేయగలిగినది అయినప్పుడు పెద్ద ప్రమాదమేమీ ఉండదు. ఉదాహరణకు థైరాయిడ్ వ్యాధి, గుండె కవాటపు వ్యాధి (Valvular Disease), పుట్టుకతో వచ్చే గుండెజబ్బు (Congenital Heart Disase), హైపర్ టెన్షన్ (హై బీపి) మొదలైనవి.

– అలాకాక ఊపిరితిత్తుల వ్యాధి (Lung Diseease), Ischaemic Heart Disease లాంటి వాటిలో గుండె మరీ చెడిపోయిన దశలో ఉంటే మాత్రం ప్రాణానికి అంత భరోసా ఉండదు.

# పీఎల్‌జీఏ, భూంకాల్, మహిళా వారోత్సవాలను జరుపుకున్న ప్రజలు

**పీ ఎల్‌జీఏ వారోత్సవాలను ఘనంగా జరుపుకున్న చెన్నాపురం పంచాయితి ప్రజలు:**

ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడి 22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చెన్నాపురం పంచాయతి గ్రామ ప్రజలు పీఎల్‌జీఏ వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. 67 మంది చేతనా నాట్య మంచ్, జననాట్య మండలి కళాకారుల బృందం దప్పు, దరువులతో ఆట, పాటలతో 2,067 మంది ప్రజలు విప్లవ నినాదాలతో బ్యానర్స్, పోస్టర్స్ పట్టుకొని ర్యాలీ చేస్తూ సభా ప్రాంతానికి చేరుకున్నారు.

పీఎల్‌జీఏ జెండాను ఆవిష్కరించి రెండు నిమిషాలు మౌనం పాటించి దేశ వ్యాప్తంగా సాయుధ పోరాటంలో అమరులైన కామ్రేడ్స్ అందరికి పేరుపేరున విప్లవ జోహార్లు అర్పించి సభను ప్రారంభించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీని, పీఎల్‌జీఏను నిర్మూలించాలనే లక్ష్యంతో అనేక పేర్లు మారుస్తూ దాడిని పెంచుతున్నాయి. శతృవు దాడులను పీఎల్‌జీఏ దీటుగా జవాబు చెబుతూ ఓడించింది, ఓడిస్తుంది. జనతన సర్కార్ల నిర్మాణాలను అభివృద్ధి చేస్తూ వాటికి రక్షణ కల్పిస్తూ ప్రజల, మిలిషియా భాగస్వామ్యంతో అసమానతలు లేని వ్యవస్థకై కృషి చేస్తున్నది. తరతరాలుగా ప్రజలపై చేస్తున్న దోపిడి పాలన నుండి ప్రజలను విముక్తి చేయాలంటే ప్రజా గెరిల్లా విముక్తి సైన్యం అవసరమంటూ వక్తలు మాట్లాడారు.

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాదాన్ని అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, కార్మికుల, కర్షకుల, పేద ప్రజల శ్రమను కారు చౌకగా బడా పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు అప్పగిస్తూ రెక్క ఆడినా డొక్క నిండని దుస్థితికి ప్రజలను నెట్టి వేసింది. ప్రజలకు అనుకూలమైన చట్టాలను కాలరాస్తూ న్యాయం అడిగిన ప్రతి ఒక్కరిని మావోయిస్టు ముద్రవేసి పోలీస్ ఇనుప బూట్ల కింద నలుపుతూ జైలు గోడల మధ్య బంధిస్తున్నారు. అంతే కాక దండకారణ్యంలోని అటవీ సంపదను దోచుకోవడానికి కొత్త పోలీస్ క్యాంప్స్ నిర్మాణం చేసి కూంబింగ్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అంటూ వక్తలు మాట్లాడారు.

తరతరాల దోపిడీ నుండి ఫాసిస్టు ప్రభుత్వాల దుర్మార్గాల నుండి దారుణమైన అణచివేతల నుండి విముక్తి కావాలన్నా అసమానతలు లేని ప్రజల రాజ్యాధికారం దక్కాలంటే ఏకైక మార్గం సాయుధ పోరాటం మాత్రమే. ప్రజలందరు సాయుధ పోరుకు మీ వంతు భాగస్వామ్యం కావాలని అలాగే యువతి-యువకులు పీఎల్‌జీఏలో భర్తీ కావాలని పిలుపునిచ్చారు. ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఏమీ లేదని, ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేస్తూ, సమాధాన్ దాడిని ఓడించాలని నినాదాలు ఇచ్చారు. నిత్యం పోలీసుల కూంబింగ్ జరుగుతున్నా మిలిషియా రక్షణలో ఈ మీటింగ్ విజయవంతంగా జరిగింది. ఈ సభలో సీఎన్ఎమ్, జెఎన్ఎమ్ కళాకారులు పాటలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు. ఈ సభను 3 ఏరియాల ప్రజలు కలిసి జరుపుకున్నారు. ఈ సభ ఉదయం 11.30 నుండి సాయంత్రం 5 గం॥ల వరకు జరిగింది.

**పూజారి కాంకేర్ పంచాయతి:**

పిఎల్‌జీఏ వారోత్సవాల సందర్భంగా డిసెంబర్ 2న పూజారి కాంకేర్ పంచాయతీ ప్రజలు, సీఎన్ఎమ్, జెఎన్ఎమ్ కళాకారులు విప్లవ నినాదాలు ఇస్తూ ర్యాలీగా సభ ప్రాంతానికి చేరుకున్నారు. సాయుధ పోరాటంలో శతృవుతో వీరోచితంగా పోరాడుతూ అమరులైన కామ్రేడ్స్‌కు మరియు అనారోగ్యంతో అసువులు బాసిన కామ్రేడ్స్‌కు శ్రద్ధాంజలి ఘటించి సభను ప్రారంభించారు.

దేశ వ్యాప్తంగా మావోయిస్టు పార్టీపై, పీఎల్‌జీఏపై జరిగే తప్పుడు ప్రచారాలను, పోలీస్ మాయమాటలను ప్రజలు ఎప్పటికీ నమ్మరు. ప్రజలు పార్టీకి, పీఎల్‌జీఏకి మద్ధతుగా ఉండటం వలన శతృవు దాడులను తిప్పికొడుతూ నూతన ఎత్తుగడలతో దాడి చేస్తూ ఆయుధాలను స్వాధీనం చేసుకొని పీఎల్‌జీఏను అభివృద్ధి చేసుకుంటుంది.

జల్-జంగల్-జమీన్-ఆత్మగౌరవం, అధికారం కోసం పోరాడుతున్న అమాయక ఆదివాసీ ప్రజలపై మావోయిస్టు పేరుతో డ్రోన్ దాడులు, హెలికాప్టర్ దాడులు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవి సంపదను దోచుకొవడానికి, వారి దోపిడీకి అడ్డుగా వున్న ప్రజలను, పార్టీని, పీఎల్‌జీఏను నిర్మూలించి సంపదను బడా పెట్టుబడిదారులకు అప్పగించటమే యుద్ధం (దాడి) యొక్క లక్ష్యం. గ్రామగ్రామాన పోలీస్ క్యాంపు పెట్టి ప్రజలపై, గ్రామాలపై దాడులు చేస్తూ ప్రజలపై అక్రమ కేసులు పెడుతున్నారు. మానవ హక్కులను ఉల్లంఘిస్తూ, ఆదివాసీ చట్టాలను కాలరాస్తూ ప్రజలపై క్రూరమైన దమనకాండను ప్రయోగిస్తున్నారు. దీనిని ప్రజలందరూ అర్థం చేసుకొని దోపిడి ప్రభుత్వాల పథకాలకు, మాయ మాటలకు మోసపోకండి. పోరాడితే పోయేది ఏమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అంటూ నినాదాలిస్తూ పీఎల్‌జీఏలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని దండకారణ్యంలో జనతన సర్కార్‌లను రక్షిస్తూ ఏర్పాటు చేసుకుందాం. ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఏమి లేదు, యువతి-యువకులు సామ్రాజ్యవాద విష సంస్కృతి సంకెళ్ళను తెంచుకొని విప్లవోద్యమంలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సభ ఉదయం 12:00 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు జరిగింది. ప్రజలు, మిలిషియా రక్షణతో ఈ సభ 335 మంది ప్రజలు, సీఎన్ఎమ్, జెఎన్ఎమ్ కళాకారులు ఆట, పాట, నాటికలతో ఈ సభ విజయవంతంగా ముగిసింది.

## 113వ భూంకాల్ దినాన్ని జరుపుకున్న ప్రజలు

**పూజారి కాంకేర్ పంచాయతీ:** చర్ల, శబరి ఏరియా పూజారి కాంకేర్ పంచాయతి ప్రజలు మరియు కోమటీ పంచాయతి ప్రజలు కలిసి ఫిబ్రవరి 113వ భూంకాల్ దినాన్ని 1225 మంది ప్రజలు నినాదాలు ఇస్తూ, 20 మంది కళాకారులు డప్పు మోతలతో ర్యాలీ ఘనంగా జరిగింది.

బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరులను, ప్రజల రాజ్యాధికారంకై త్యాగాలు చేసిన కామ్రేడ్స్ అందరిని మదిలో తలుచుకుంటూ వారికి జోహార్లు తెలుపుతూ 2 నిమిషాలు మౌనం పాటించి సభను ప్రారంభించారు.

ఆదివాసులు రాజ్యాధికారానికై బ్రిటీష్ వలస పాలకులను వ్యతిరేకిస్తూ విల్లు బాణాలతో ఆధునిక ఆయుధాలను ఎదుర్కొంటూ యుద్ధం చేశారు. 1910 ఫిబ్రవరి 10న రాంజీగోండు, గుండాదూర్‌లు నాయకత్వం వహించి 40 రోజులు కోయ రాజ్యాధికారాన్ని నడిపారు. ఆ విధంగా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి, త్యాగాలు చేసి చరిత్రను సృష్టించారు.

ఆనాటి చరిత్రను మదిలో నెమరు వేసుకుంటూ నేటి దోపిడి కేంద్ర, రాష్ట్ర పాలక వర్గాల కుట్రలు, వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మరోసారి మన ఆదివాసీ మనుగడకై యుద్ధాన్ని తీవ్రతరం చేయాలి. మన అడవి సంపదను దోచుకోవడానికి మనల్ని అడవుల నుండి గెంటి వేయడం కోసం పోలీస్ క్యాంపులు నిర్మాణం చేస్తూ నిత్య నిర్బంధంలో పోలీసు కనుసన్నాలలో ఉంచుకుంటూ కనీస హక్కులు కూడా లేని దుర్భర స్థితికి నెట్టబడుతున్నామని వక్తలు మాట్లాడారు. మనపై బాంబు దాడులు, హెలికప్టర్ దాడులు చేసి మన గ్రామాలను నేలమట్టం చేయడానికి వ్యతిరేకంగా మనం పోరాడాల్సిన అవసరం ఎంతో వుంది. అమాయక మన ఆదివాసీ ప్రజలపై అక్రమ కేసులు బనాయించి సంవత్సరాల తరబడి జైళ్లల్లో బంధిస్తున్నారు. ఇంత కౄరమైన పాలనను కొనసాగిస్తూ అభివృద్ధి ముసుగును కప్పుకున్న పాలక వర్గాలను, దోపిడీ వ్యవస్థను భూంకాల్ దినం స్ఫూర్తితో అమరుల వారసత్వంగా నిర్మూలిద్దాం అంటూ వక్తలు మాట్లాడారు.

ఈ సభ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నడిచింది. సీఎన్ఎమ్, జెఎన్ఎమ్ కళాకారుల పాటలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు.

## అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని జరుపుకున్న విప్లవ ప్రజలు

**చెన్నాపురం పంచాయతి:**

మార్చి 8, 113వ అంతర్జాతీయ మహిళా దినాన్ని 400 మంది ప్రజలు విప్లవోత్తేజంతో జరుపుకున్నారు. విప్లవ నినాదాలతో, సీఎన్ఎమ్, జెఎన్ఎమ్ కళాకారుల నృత్యాలు, పాటలతో ర్యాలీగా సభ ప్రాంతానికి చేరుకున్నారు.

ముందుగా ఆదివాసి విప్లవ మహిళా సంఘం యొక్క జెండా ఎగురవేసి సంవత్సర కాలంలో అమరులైన మహిళా కామ్రేడ్స్‌కు జోహార్లు తెలిపి 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.

మార్చి 8 చరిత్ర నేపథ్యం జర్మన్ కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు క్లారాజెట్కిన్ 1908 న్యూయార్క్‌లో 1500ల మంది మహిళలు తమ కోసం పోరాడిన పోరాట స్ఫూర్తిని మరియు ప్రపంచ వ్యాప్తంగా మహిళా పోరాటాలను ఎత్తిపడుతూ ప్రపంచ శ్రామిక మహిళలను సంఘటితం చేయడం కోసం 1910లో కొపెన్‌హెగెన్‌లో జరిగిన అంతర్జాతీయ రెండవ సోషలిస్టు మహాసభ మార్చి 8'న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినాన్ని జరుపుకోవాలని తీర్మానం జరిగిందని వక్తలు మాట్లాడినారు.

అలాగే ఎంతో పోరాటస్ఫూర్తి కలిగిన మార్చి 8 దినాన్ని తప్పుదోవ పట్టించడం, మహిళా సమస్యలను పరిష్కరించకుండా వారికి అందాల పోటీలు, ముగ్గుల పోటీలు పెడుతూ అవార్డులు ఇస్తూ మార్చి 8ని జరుపుతున్నారని దీనిని మహిళలందరూ వ్యతిరేకించాలి. మద్యాన్ని ఏరులై పారిస్తూ, వరకట్న హత్యలను ప్రోత్సహిస్తూ, ఫోర్న్ వెబ్‌సైట్‌లను, అశ్లీల చిత్రాలకు యువతను బానిసలను చేస్తూ ప్రభుత్వాలు తమ దోపిడిని కొనసాగిస్తున్నాయి. ఈ విధంగా మహిళలపై అనేక దాడులు హింసలు రోజురోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి.

బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుండి బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాద దాడులను పెంచుతూ, మతాల మధ్య చిచ్చుపెట్టి, చక్కగా కుర్చిలో కూర్చున్నాయి. మహిళలకు అనుకూలంగా వున్న చట్టాలను అమలు చేయకుండా వాటిని నీరుకార్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. స్త్రీ–పురుషుడికి, కుటుంబానికి, రాజ్యానికి బానిసగా పడి వుండాలని ప్రజలపై, మహిళలపై మనువాద సిద్ధాంతాన్ని రుద్దుతున్నాయి.

పీడిత ప్రజల కోసం సాయుధ పోరాటంలో నడిచిన కా॥ సుజాత, కా॥ దేవే, కా॥ రజిత, కా॥ ధన్నిలను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించి జైల్లోనే నిర్బందించినారు. ఇలా చెప్పుకుంటూ పోతే పాలక వర్గాలు, పితృస్వామిక అణచివేత ఎన్నో రకాలుగా మహిళలను పీడిస్తూనే ఉంది.

అందుకే ప్రతి మహిళ మహిళలకు ఎదురౌతున్న ప్రతి సమస్యకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలి. అలాగే ఈ దోపిడీ సమాజం నుండి విముక్తి కాకుండా స్త్రీ విముక్తి లేదని, అది సాధ్యం కాదనేది అక్షరాల సత్యం కావున మహిళలందరూ స్త్రీ విముక్తి పోరాటాలలో భాగస్వామ్యం అవుతూ స్త్రీ విముక్తిని, మహిళల త్యాగాలను, బలిదానాలను ఎత్తిపట్టాలని, సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని మహిళా వక్తలు మాట్లాడారు.

ఈ సభ చుట్టూ పోలీస్ క్యాంపుల నిర్బంధం మధ్యలో 5 గంటల పాటు మహిళా దినోత్సవ సభ విజయవంతంగా జరిగింది. సీఎన్ఎమ్, జెఎన్ఎమ్ కళాకారులు పాటలు, నాటికలు ప్రదర్శించారు.

## మార్చ్ 23 సామ్రాజ్యవాద వ్యతిరేక దినం సందర్భంగా చర్ల అటవీ ప్రాంతంలో సభ

బ్రిటీషు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ఉరిశిక్షకు కూడా తలవంచని కా.భగత్‌సింగ్, కా. రాజ్‌గురు, కా. సుఖ్‌దేవ్‌ల 91వ అమరత్వ దినాన్ని, వారి పోరాట చరిత్రను గుర్తు చేసుకుంటూ నేడు సామ్రాజ్యవాద వ్యతిరేక సభను చర్ల మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు 717 మంది ప్రజలు హాజరై ర్యాలీ తీస్తూ సామ్రాజ్యవాద, పెట్టుబడిదారుల దోపిడీ పాలక వర్గాల విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.

బ్రిటీష్ సామ్రాజ్యవాదులు వ్యాపారం పేరుతో మన దేశంలోకి చొచ్చుకు వచ్చి మన సంపదను, ప్రజల శ్రమను దోచుకుంటూ నిత్యం అణచివేయటం, అధిక పన్నులు విధించడం చేశారు. ఆనాటి బ్రిటీషు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఎన్నో ప్రజా పోరాటాలు జరిగాయి. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు 1931 మార్చ్ 23న బ్రిటీష్ వారు ఉరిశిక్ష వేసి హత్య చేశారు. దేశ స్వతంత్రం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను మరచి పాలకవర్గాలు సామ్రాజ్యవాద తొత్తులుగా మారి దేశాన్ని అమ్ముతున్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, చైనా సామ్రాజ్యవాద దేశాలు ప్రపంచవ్యాప్తంగా వెనుకబడిన దేశాలలో తమ దోపిడీ, ఆధిపత్యం కోసం పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగానే ఉక్రెయిన్ దేశ ప్రజలపై యుద్ధం సామ్రాజ్యవాదులు తమ ఆధిపత్యం కోసం యుద్ధాలను సృష్టించి ప్రజలపై విచక్షణారహితంగా బాంబు దాడులు చేస్తూ ప్రజల ప్రాణాలను, సంపదను, సర్వస్వం కొల్లగొడుతున్న సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ ఉక్రెయిన్ ప్రజలకు మద్దతునివ్వాలని వక్తలు మాట్లాడారు.

దేశ దోపిడీ పాలకవర్గాలు, సామ్రాజ్యవాద తొత్తులైన మోదీ అమిత్‌షాలు అధికారంలోకి వచ్చిన నాటి నుండి సామ్రాజ్యవాద విధానాలకు పథకం ప్రకారం మరింత దూకుడుగా అమలు చేస్తున్నారు. ప్రజల శ్రమను, దేశ సంపదను దోచుకోవటానికీ అడ్డుగా ఉన్న చట్టాలను సవరిస్తూ బార్డర్ గేట్లను బార్లా తెరిచి సామ్రాజ్యవాదులకు ఆహ్వానం పలుకుతున్నారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలపై, ప్రజాసంఘాలపై, ప్రజాస్వామిక వాదులపై, మేధావులపై, రైతులపై, విద్యార్థులపై, మహిళలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి జైల్లో బంధిస్తున్నారు..

అంబానీ, అదానీ, టాటా, బిర్లా, జిందాల్, మిత్తాల్ లాంటి పెట్టుబడిదార్ల, సామ్రాజ్యవాదులు వారి సంపద ఈ రోజు రోజు పెరిగిపోతుంటే కూటి కోసం కోటి కష్టాలు పడుతున్న పేద ప్రజలకు ఇంకా దుర్భరంగా మారుతుంది. నిత్యవసర ధరలు పెంచుతూ, జీఎస్టీ పేరిట పన్నులు వసూలు చేస్తూ ప్రజలను దోపిడీ చేసి అభివృద్ధి పేరుతో అమాయక ఆదివాసీ ప్రజలపై డ్రోన్, హెలికాప్టర్ ద్వారా బాంబుల దాడికి పాల్పడి సామ్రాజ్యవాదులు, దోపిడీ పాలకవర్గాలు ప్రజలపై యుద్ధానికి దిగారు.

ఈ విధంగా దేశంలో, ప్రపంచంలో సామ్రాజ్యవాదులు అమలు చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని వక్తలు మాట్లాడారు.

ఈ సభ పోలీసు క్యాంపుల నడుమ, కూంబింగ్స్ నడుస్తున్నా ప్రజలు సభకు వచ్చి సభను విజయవంతం చేశారు. ఈ సభలో సీఎన్ఎమ్ కళాకారులు పాటలు పాడారు. అనేక మంది ప్రజలు ఇందులో పాల్గొన్నారు.

## మార్చ్ 23న సామ్రాజ్యవాద వ్యతిరేక దినాన్ని విజయవంతం చేసిన పూజారికాంకేర్ పంచాయతి ప్రజలు

బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి మన దేశాన్ని, ప్రజలను విముక్తి చేసే నిజమైన స్వతంత్రం కావాలని ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదమెత్తి లేలేత యవ్వన ప్రాయంలో దేశంకోసం ప్రాణాలర్పించిన కా. భగత్‌సింగ్ ఆయన సహచరులు కా. సుఖ్‌దేవ్, కా. రాజ్‌గురు 1931 మార్చ్ 23న తెల్లదొరలు ఉరిశిక్ష వేసి హత్య చేశారు. వీరి అమరత్వ దినం సందర్భంగా సామ్రాజ్యవాద వ్యతిరేక దినాన్ని ప్రతిసంవత్సరం జరుపుకుంటున్నాం.

నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాద తొత్తులుగా మారి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ సామ్రాజ్యవాద విష సంస్కృతిని పెంచిపోషిస్తూ దోపిడీ విధానాలను కొనసాగిస్తున్నాయి. విదేశీ పెట్టుబడులను మన దేశానికి ఆహ్వానిస్తూ ప్రజలను మరింత అప్పుల పాలు చేస్తూ దారిద్ర్యంలోకి నెడుతున్నాయి. ఒకవైపు కార్మిక చట్టాలను, రైతుల, మహిళల చట్టాల సవరణ పేరుతో వాటిని దోపిడీ వర్గాలకు అనుకూలంగా మార్పుచేస్తున్నాయి. అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ప్రజలు తమ హక్కులు కోసం పోరాడుతున్నారు వారిపై బ్రాహ్మణీయ మనువాద హిందుత్వ ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపి ఎన్ఐఏ దాడులుచేసి ఉపావంటి క్రూరమైన కేసులు పెట్టి జైల్లో నిర్బంధిస్తుంది.

ప్రపంచానికి 70% ఆక్సిజన్ అందించే అడవులను, వెనుకబడిన దేశాలను దోపిడీ చేస్తూ సర్వనాశనం చేస్తున్నా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలు అంతా ఐక్యంగా పోరాడడమే మనము అమరులకు ఇచ్చే నిజమైన నివాళి అంటూ వక్తలు మాట్లాడారు.

ఈ సభను శత్రువు నిర్బంధం నడుమ ప్రజలు విజయవంతంగా జరుపుకున్నారు. ఈ సభలో 90 మంది ప్రజలు పాల్గొన్నారు. సీఎన్ఎమ్ కళాకారులు పాటలు, నాటికలు ప్రదర్శించారు.

# కార్మికుల పోరాటాలు

## 6 వాణా కార్మికుల పోరాటం

**హుజూరాబాద్:** రాష్ట్రంలో రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు లక్షల సంఖ్యల్లో ఉన్నప్పటికీ వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. రవాణా రంగ కార్మికులు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమాలపై ఆంక్షలు ఎత్తి వేయాలని, రవాణా రంగంలో 12 లక్షల మందికిపైగా వున్న కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదంలో మరణించిన, గాయపడిన, అంగవైకల్యం, అనారోగ్యం పాలైనా ప్రభుత్వం సహాయ భృతిని అందించాలని, ఆటో, టాక్సీ, గూడ్స్, రవాణా, స్కూల్ బస్సులు, లారీ, ప్రైవేట్ బస్సుల్లో పని చేస్తున్న కార్మికులు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ అవకాశాలు లేక రవాణా రంగంలో పని చేస్తున్నామని, రాష్ట్రంలో రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రైవేట్ ఆగడాలను అరికట్టాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని రవాణా రంగ కార్మికులు డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం పట్టించుకొని సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

**ఖమ్మం:** ఆశ కార్యకర్తలు, స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జనవరి 7న స్థానిక తహశీల్దార్ కార్యాలయం



ఆశా కార్యకర్తల నిరసన

వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంIIరాలు గడుస్తున్నప్పటికీ 72 స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించలేదు. ఈ సమస్యలను పరిష్కరించకపోగా స్కీమ్ వర్కర్లను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగాపోరాడుతున్నారు.

అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర రంగాలను ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కీం వర్కర్లు 3.50 లక్షల మంది 40 సంIIరాలుగా తమ సేవలు అందిస్తున్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

కార్మికులందరూ ఐక్యంగా పోరాడుతూ సమస్యల పరిష్కారం వైపుగా పోరాడాలని అన్నారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసారు.

### ఆశా వర్కర్ల ధర్నా

**కరీంనగర్:** దేశంలో కోటి మంది స్కీమ్ వర్కర్స్, ఐసీడీఎస్, ఎన్‌హెచ్ఎం, ఉపాధి హామీ పథకం, సర్వశిక్షా అభియాన్, ఎన్ఆర్‌హెచ్ఎం లాంటి తదితర సేవలు అందిస్తున్నారు. కానీ వీరిని కార్మికులుగా గుర్తించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని వీడి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

### అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ధర్నా

కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల ఉపాధికి నష్టం కల్గించే నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ఐసీడీఏస్‌ను నిర్వీర్యం చేసే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం ఆందోళన కల్గిస్తున్నదని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ధర్నా నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాట్యూటి చెల్లించకుండా, ఆసర ఫించన్, కళ్యాణ లక్ష్మి పథకాలను రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటి చెల్లించాలని, టీఏ, డీఏలు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం, ఫించన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తు ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల నిరసన

**ఆదిలాబాద్:** అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తూ ఐసీడీఎస్‌కు నష్టం కలిగించే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, టీచర్లతో సమానంగా అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని, పెన్షన్ ఇవ్వాలని, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలని, పెండింగ్‌లో వున్న టీఏ, డీఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలని

ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం 20 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు.

### స్టాఫ్ నర్సుల నిరవధిక సమ్మె

ఆదిలాబాద్‌లో జనవరి 28న రిమ్స్‌లో పనిచేస్తున్న 300 పోసీఎస్ స్టాఫ్ నర్సులు 8 నెలల వేతనాలు ఇవ్వాలని రిమ్స్ ముందు నిరవధిక సమ్మెను నిర్వహించారు. 8 నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో వారి జీవనం కొనసాగించాలంటే కష్టంగా మారుతుందన్నారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరించినప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. వెంటనే ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పందించి



సమ్మె చేస్తున్న స్టాఫ్ నర్సులు

పరిష్కారం చేయాలని స్టాఫ్ నర్సులు డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

### ఆర్టిజన్ కార్మికుల నిరసన

**హుజూరాబాద్:** విద్యుత్ సంస్థలో పని చేసే ఉద్యోగులందరికి ఒకే రకమైన రూల్స్ ఉండాలని, పర్సనల్ పేసు బేసిక్ పేలో కలిపి 50 శాతం పీఆర్‌సి ఫిట్‌మెంట్ ఇవ్వాలని, ఆర్టిజన్లను రెగ్యులర్ చేసి కన్వర్షన్ ఇవ్వాలని, ప్రతి సబ్‌స్టేషన్‌లో వాచ్‌మెన్‌ని నియమించాలని హుజూరాబాద్ పట్టణంలోని విద్యుత్ ఆఫీస్ ఎదుట ఆర్టిజన్ కార్మికులు నిరసన తెలిపారు.

### విద్యుత్ కార్మికుల ఆందోళన

**ఆర్మూర్ టౌన్:** తెలంగాణ విద్యుత్ కార్మికులు ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్‌నగర్ డిఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.



ధర్నా చేస్తున్న విద్యుత్ కార్మికులు

ఆర్టిజన్‌కు 50 శాతం పీఆర్‌సీ ఫిట్‌మెంట్ ఇవ్వాలని, కాంట్రాక్టు ఎంప్లాయిస్ బదిలీలు, రిటైర్డ్‌మెంట్ గ్రాడ్యూటి ప్రయోజనాలను కలపాలని, ఓఅండ్ఎం స్టాఫ్‌కు ఇస్తున్న సెలవులను ఆర్టిజన్‌కు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. పలుమార్లు యాజమాన్యాలకు విన్నవించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### సేఫ్టీజీఎంపై విచారణ జరిపించాలని డిమాండ్

**రామగుండం:** సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు రక్షణ కరువైందని సంస్థ సేఫ్టీ జీఎంగా ఉన్నవారు రక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వీరు చేస్తున్న నిర్లక్ష్యం వల్ల ఆర్జీ-1,2,3లోని ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులతో పాటు కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు ప్రమాదాలకు గురై చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, వారి బాధ్యత సింగరేణి యాజమాన్యం వహించాలని, తక్షణమే సేఫ్టీ జీఎంను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లక్షల విలువైన దంపర్లు, షావల్‌కు లాక్‌లను వెల్డింగ్ చేసి బిగించడం వల్లనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే విచారణ జరిపించి సేఫ్టీ జీఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**కరీంనగర్:** నగరపాలక సంస్థలో పని చేస్తున్న కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తూ మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన ఐదు నెలల పీఆర్‌సీ బకాయిలను



ఈడీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

వెంటనే చెల్లించాలని, అనారోగ్యం, ప్రమాదవశాత్తు గాయపడిన కార్మికులకు సెలవులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కొందరిని అదే కారణంతో పనుల్లో నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, కార్మికులపై జరుగుతున్న వేధింపులను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. అలాగే రోడ్లు ఊడ్చే మహిళా కార్మికులకూ నాణ్యమైన చీపుర్లు ఇవ్వడం లేదని, మహిళలపై వివక్ష చూపుతున్నారని, మహిళలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కార్మికుల, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అలాగే రోడ్లు ఊడ్చే మహిళలకు నాణ్యమైన చీపుర్లను అందివ్వాలని, వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

## భవన కార్మికుల ఆందోళన

కరీంనగర్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి వెల్ఫేర్ బోర్డులో సెస్ ద్వారా రూ. 3700 కోట్లు జమయ్యాయని... వాటిని బోర్డు అడ్వైజర్ కమిటీ నిర్ణయాలతో ఖర్చు చేయాలని, కాని ప్రభుత్వం బోర్డు విధులను సక్రమంగా పాటించకపోవడంతో జిల్లా కార్మిక శాఖ అధికారులు అవినీతికి, అక్రమాలకు పాల్పడుతూ డబ్బులు ఇచ్చిన వారికే క్లెయిమ్ పరిష్కారం చేస్తున్నారు. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో ప్రకటించిన మోటారు సైకిళ్లను వెంటనే ఇవ్వాలని, ప్రమాద, సహజ మరణాలు, వివాహ, ప్రసూతి కానుకలు, బెన్ఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు.

## జీఎం కార్యాలయం ఎదుట ధర్నా

కాసీపేట మండలం సోమగూడెం(కె) గ్రామ ప్రజలు మందమర్రిలోని జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సింగరేణి



జీఎం కార్యాలయం ఎదుట ధర్నా సోమగూడెం(కె) ప్రజలు

యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కెకెఓసిపి ఏర్పాటు సందర్భంగా పునరావాసం కల్పిస్తామని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీని వర్తింప జేస్తామని, స్థానికులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన సింగరేణి యాజమాన్యం ఇప్పటి వరకు పట్టించుకోక పోవడంతో సోమగూడెం(కె) ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. కెకెఓసిపిలో బాంబు పేలుళ్లతో ఇండ్లు బీటలు వారుతున్నాయి, ఎప్పుడు కూలిపోతాయోనని భయం భయంగా బ్రతుకుతున్నాము. బ్లాస్టింగ్‌తో వెదజల్లే దుమ్మూ, దూళితో అనారోగ్యాల భారిన పడుతున్నామని సింగరేణి యాజమాన్యం వెంటనే పునరావాసం కల్పించి, ఆర్అండ్ఆర్ ప్యాకేజీని వర్తింపజేసి, స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని ఎస్ఓటు జీఎం, ఇన్‌చార్జ్‌లకు అందజేశారు.

## పంచాయతి కార్మికుల ఆందోళన

గ్రామ పంచాయతి కార్మికులు ఆసిఫాబాద్ చెక్‌పోస్టు నుండి కలెక్టరేట్ వరకు ఊరేగింపుగా వెళ్ళి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జీవో 60 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు రూ. 15,600, కారోబార్ బిల్ కలెక్టర్లకు రూ. 19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 22,750 వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని వెంటనే రద్దు



పంచాయతి కార్మికుల ఆందోళన

చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా వంటి సౌకర్యాలు కల్పించాలని అలాగే కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటి స్థలం ఉన్న వారికి 5 లక్షల 50 వేలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేసి వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సింగరేణి క్వార్టర్లను కేటాయించాలని కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

సింగరేణి బోగ్గు గనుల్లో గత కొన్ని యేళ్లుగా పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు మందమర్రి ఏరియాలో ఖాళీగా వున్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జీఎం ఆఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం పర్సనల్ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేసి ఖాళీగా వున్న సింగరేణి క్వార్టర్లను సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కేటాయించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## వేతన సవరణ అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగుల ధర్నా

1999–2004లో సంవత్సరాల మధ్య కాలంలో నియమితులైన విద్యుత్ ఉద్యోగులందరికి అదే విధంగా ఆర్టీజన్ కార్మికులకు కన్వర్షన్



ఆర్టిజన్ కార్మికుల ధర్నా

ఇవ్వాలని, విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులందరికి పరిమితి లేని మెడికల్ క్రెడిట్‌కార్డు కల్పించాలని, పెరుగుతున్న సర్వీసులకు అనుగుణంగా కొత్త నియామకాలు చేపట్టి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ బోయిన్‌పల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద ఉద్యోగులందరు ధర్నా నిర్వహించారు.

## విద్యుత్ ఉద్యోగుల నిరసన

విద్యుత్ సంస్థలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని, పవర్‌హౌస్ కార్యాలయ ఆవరణలో యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ

విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఈపీఎఫ్, జీపీఎఫ్ సదుపాయాలు కల్పించాలని, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా మొండి వైఖరి వీడి విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### డిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

దేశ వ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని భారతీయ పాఠశాలల ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తూ డిల్లీలో జంతర్‌మంతర్‌లో ఉపాధ్యాయుల పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తూ ఆందోళన చేపట్టారు. రాజ్యాంగ విలువలు, జాతీయ సమైక్యత భావాలను నేర్పాల్సిన విద్యకి భిన్నంగా విద్యా వ్యాపారం, విద్యను కేంద్రీకరణ చేసేందుకు ఉద్దేశించిన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, దేశ వ్యాప్తంగా ఒప్పందం, పొరుగు సేవల ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సీపీఎస్‌కు భూమికగా వున్న పీఎఫ్ ఆర్‌డీఏను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిష్కరించని యెడల ఉపాధ్యాయుల ఆందోళనను ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

### గిరిజన ఆశ్రమ పాఠశాల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె

ఏటూరునాగారంలో తమ సమస్యలను పరిష్కరించాలని గిరిజన ఆశ్రమ పాఠశాలల ఔట్‌సోర్సింగ్ కార్మికులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్ష చేపట్టారు. జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని కళాశాలల హస్టల్స్‌లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 22 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని ఉద్యోగులు తెలిపారు. దీంతో వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని అనేక సార్లు ఎన్నో దఫాలుగా అధికారులకు వినతులు సమర్పించినా, దశల వారీ




దీక్షా శిబిరంలో ఆశ్రమ పాఠశాలల ఉద్యోగులు

ఆందోళనలు చేపట్టినా స్పందించడం లేదని మండిపడ్డారు. ఈ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు.

### ఏఎన్ఎంల ర్యాలీ, అసెంబ్లీ ముట్టడి

ఫిబ్రవరి 9న రాష్ట్రంలో పని చేస్తున్న 35 వేల మంది రెండవ ఏఎన్ఎమ్‌లను జీవో నెంబర్ 16లో చేర్చి రెగ్యులర్ చేయాలని కోరుతూ ఏఎన్ఎమ్‌లు నిర్వహించిన ధర్నా, చలో అసెంబ్లీ, వివిధ జిల్లాల నుండి వచ్చిన ఏఎన్ఎమ్‌లు నారాయణగూడ వద్ద ధర్నా నిర్వహించి అసెంబ్లీని ముట్టడించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో తెలంగాణ జాతీయ స్థాయిలో 3వ స్థానం సాధించడానికి రెండవ ఏఎన్ఎంలే ప్రధాన కారణం అన్నారు. కోవిడ్ టైంలో ఎంతో సేవ చేశామని, ఆ క్రమంలోనే చాలా మంది మరణించినప్పటికీ ప్రభుత్వం నుండి కుటుంబాలకు ఎంటువంటి సహాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎమ్‌ల సర్వీసులను



అసెంబ్లీని ముట్టడించిన ఏఎన్ఎంలు

క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఏఎన్ఎమ్‌లు డిమాండ్ చేశారు.

### ఆశా కార్యకర్తల ధర్నా

**ఖమ్మం:** ఏన్కూరులో ఆశా కార్యకర్తలు తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. నిర్దిష్ట వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం మాతో వెట్టిచాకిరి చేయిస్తుందని ఆవేదనను వ్యక్తం చేశారు. మా డిమాండ్స్ పరిష్కారం కోసం నిరసనను తెలియచేస్తున్నాం అంటూ ధర్నా అనంతరం ప్రభుత్వ వైద్యాధికారికి వినతిపత్రం అందించారు.

**తల్లాడ:** ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం తల్లాడ పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేశారు. అలాగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల వైద్యాధికారికి వినతిపత్రాన్ని ఇచ్చారు.

**వైరా:** వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశవర్కర్లు ధర్నా నిర్వహించారు. అలాగే మధిరలో కూడా ఆశవర్కర్లు ప్రభుత్వం ఇచ్చిన



ఏన్కూరులో ఆశా కార్యకర్తల ధర్నా

హామీలను అమలు చేయాలని కోరుతూ తమ సమస్యల పరిష్కారం కోసం, తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### కాంట్రాక్టు కార్మికుల నిరసన

**ఖమ్మం:** ఫిబ్రవరి 10న కారేపల్లి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి మండలం మాదారం డోలమైట్ మైన్ గేట్ ముందు ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఉద్యోగ భద్రతతో పాటు చట్టభద్రత హక్కులు కల్పించాలని, పర్మినెంట్ కార్మికులుగా గుర్తించాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ మైన్స్ యాజమాన్యానికి వినతి పత్రాన్ని అందజేశారు.

### కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరించాలని నిరసన తెలుపుతున్న ఉద్యోగులు



కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

**ఆదిలాబాద్:** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కేజీబీవీ, యుఆర్ఎస్ బోధన, బోధనేతర సిబ్బంది, క్లస్టర్ రిసోర్స్‌పర్సన్లు, విలీనవిద్య రిసోర్స్ పర్సన్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీసీవోలు, మెసెంజర్లు డీపీ ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీసీవోలు, మెసెంజర్లు, డీపీవో సిబ్బంది వారు పనిచేస్తున్న కేంద్రాల వద్ద తమను రెగ్యులర్ చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. సమగ్ర శిక్షలో 15 ఏళ్లుగా ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్నామని, తమ సర్వీస్‌ను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తక్షణమే బేసిక్‌పే అమలు చేయాలన్నారు. ప్రతి ఉద్యోగికి ఆరోగ్యభీమా 10 లక్షలు, ప్రమాద బీమా 5 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. టర్మినేషన్ విధానం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈవోకు వినతిపత్రం అందించారు. ఈ నిరసనలో జిల్లా సమగ్రశిక్షలోని అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల రిలే నిరహార దీక్షలు

**ఖమ్మం:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వైరాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వైరాలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని నడిపారు. ఇందులో చాలామంది జర్మలిస్టులు పాల్గొన్నారు.



ప్లేకార్డులతో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

### మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

**ఆసిఫాబాద్:** మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 4న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం రూ. 2 వేలు గౌరవ వేతనం పెంచుతున్నట్లు గతంలో ప్రకటించిందన్నారు. కానీ దానిని అమలు చేయడం లేదన్నారు. సంబంధిత జీవో విడుదలలో ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, వంట పాత్రలు



పంపిణీ చేయాలని, కార్మికులుగా గుర్తించి ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

### అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా

(మంచిర్యాల) అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 2న మండల కేంద్రంలోని ఐసీడీఎస్

కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బ్లాక్‌కోఆర్డినేటర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

### ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన

**బెజ్జూరు:** జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది ఆశావర్కర్లు 18 సం॥రాల నుంచి పేదలకు సేవలందిస్తున్నామన్నారు. ప్రభుత్వం వారితో పారితోషికాలతో పనిచేయించుకుంటూ అదనపుభారం మోపుతోందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వైద్య సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.

తిర్యాణి, ఆసిఫాబాద్, జైనూరు, కాగజ్‌నగర్, పెంచికలపేట లలో కూడా ఆశవర్కర్లు 26 వేల జీతం ఇవ్వాలని, పీఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమం చేపడుతామని తెలిపుతూ వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాలను



మెడికల్ ఆఫీసర్‌కు అందజేశారు.

### ఆశా కార్యకర్తల ధర్నా

**ఏటూరునాగారం:** ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండలంలోని రొయ్యూరు పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహించారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ ధర్నాలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**ములుగు:** క్షేత్ర స్థాయిలో అందరికీ ఆరోగ్యసేవలు అందిస్తున్న తమకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండు చేస్తూ ములుగు మండలం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశా కర్యకర్తలు ములుగులోని గాంధీ విగ్రహం ముందు ధర్నా న్విహించారు. రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పలువురు ఆశా కార్యకర్తలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

### ప్లేడేలు అమలు చేయాలని కార్మికుల నిరసన

**(పెద్దపల్లి) గోదావరిఖని:** కరోనాతో ఆర్‌జీ-1లో నిలిపివేసిన ప్లేడేలను తిరిగి అమలు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌జీ-1 పరిధిలోని ఏరియా వర్క్‌షాప్‌లో సీఐటీయూ, హెచ్‌ఎంఎస్, ఏఐటీయూపీ ఆధ్వర్యంలో



నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో కరోనా సమయంలో మెకానిక్ సెక్షన్‌లో నిలిపివేసిన ప్లేడేలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వర్క్‌షాపులో డిప్యూటీ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా, పురుష కార్మికులు పాల్గొన్నారు.

### ఎక్స్‌ప్లోజివ్ కార్మికుల సమ్మె విజయవంతం

**మణుగూరు:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కార్మికులు వేతన ఒప్పందం చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఎనిమిది రోజులుగా చేపట్టిన సమ్మె విరమిస్తున్నట్లు కార్మికులు యాజమాన్యంతో చర్చలు సఫలమయ్యాయని తెలిపారు. కార్మికులకు రావల్సిన ఎరియర్స్‌ను, జీతభత్యాలను చెల్లించేందుకు అంగీకారం కుదిరినట్లు, కార్మికులకు, యాజమాన్యానికి మధ్య వేతన ఒప్పందం కుదిరినట్లు చెప్పారు. ఎనిమిది రోజులుగా సమ్మెలో పాల్గొన్న కార్మికులు చర్చలు సఫలం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు కార్మికులు.

### విద్యుత్తు ఉద్యోగుల నిరసనలు

**జయశంకర్ భూపాలపల్లి గణపురం:** వేతన సవరణ కోసం కేటీపీపీ విద్యుత్తు ఉద్యోగుల నిరసన నాలుగో రోజుకు చేరింది. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఒప్పందం మేరకు వేతనాలను పెంచాలని ఉద్యోగులు నినాదాలు చేసి విధులకు హాజరయ్యారు. వేతన సరణ చేయకుంటే నిరసనలు ఉధృతం చేస్తామని విద్యుత్తు ఉద్యోగులు అధికారులను హెచ్చరించారు.

**కాళేశ్వరం:** విద్యుత్తు ఉద్యోగులు కన్నెపల్లి జెన్‌కో ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జెన్‌కో పంపుహౌస్ ముందు ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నరసన తెలిపారు. పీఆర్‌సీ వెంటనే అమల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వేరువేరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

### ఒప్పంద కార్మికుల ధర్నా

**జయశంకర్ భూపాలపల్లి కోల్‌బెల్ట్:** ఒప్పంద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీఎం కార్యాలంయం ఎదుట ఒప్పంద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఒప్పంద కార్మికులకు 5వ తేదీన వేతనాలు చెల్లించడం లేదన్నారు. ఇదే సమయానికి చెల్లించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గనిలో



నిరసన తెలుపుతున్న కార్మికులు

పనిచేస్తున్న వారికి రక్షణ పరికరాలు ఇవ్వాలి, వైద్య సౌకర్యానికి ఆసుపత్రి బుక్కులు, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాదంలో మరణిస్తే 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## రైతుల ఆందోళన కార్యక్రమాలు

### ప్రభుత్వం నిరంతరం విద్యుత్ సరఫరా ఇవ్వాలని ఆందోళన చేస్తున్న రైతులు

**పెంబి:** వ్యవసాయ రంగానికి నిరంతరం కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలని రైతులు పెంబి ప్రధాన రహదారిపై ఆందోళన చేశారు. ఈ



పెంబి ప్రధాన రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు

సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ట్రాన్స్‌కో అధికారులకు వ్యతిరేకంగా పెద్దెత్తున రైతులు నినాదాలు చేశారు. కొంతమంది రైతులు మాట్లాడుతూ తాము ఈ సారి అధిక మొత్తంలో వరి, మొక్క జొన్న, శనగ పంటలను సాగుచేసామన్నారు. ప్రభుత్వం 24 గం॥లు కరెంటు ఇస్తున్నామంటుంది కానీ ఆచరణలో మాత్రం అది అమలు కావడం లేదంటున్నారు. రోజుకు 6 గం॥ పాటు ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ కోతలు విధించడంతో మేము పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో అనేక మంది రైతులు పాల్గొన్నారు.

### తలమడుగు, తాంసి మండలాల రైతుల ఆందోళన

2023 జనవరి 31న అనధికారికంగా విద్యుత్తు కోతలు అమలు చేయడానికి వ్యతిరేకంగా తలమడుగు, తాంసి మండలాల రైతులు ఆందోళన చేపట్టారు. వడ్డాడి, హస్నాపూర్ రైతులు మూడు గంటలపాటు ఖోడద్ అంతరాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మూడు మండలాలతో పాటు మహారాష్ట్ర వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర



రాస్తారోకో చేస్తున్న తలమడుగు, తాంసి మండలాల రైతులు

అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వం చెప్పే మాటలకు చేతలకు పొంతనలేదని రైతులు మండిపడ్డారు. తమ సమస్యలను విద్యుత్తు అధికారులకు రెండు రోజుల నుండి విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో ఇలా ఆదోళన చేయవలసి వచ్చిందని రైతులు చెప్పుకొని వాపోయారు.

### విద్యుత్ కోతతో ఆగ్రహించిన రైతులు

**జడ్చర్ల:** విద్యుత్ కోతను నిరసిస్తూ జడ్చర్ల మండలంలోని గంగాపూర్ గ్రామ రైతులు 167వ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తామన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంటకో సారి కరెంట్ కోత విధిస్తుందని రైతన్నలు ఆగ్రహించారు. రైతులు మాట్లాడుతూ యాసంగిలో వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేశామని, పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతతో పంటకు సరిపడ నీళ్లు అందడం లేదని అన్నారు. దాని కారణంగా పంటలు ఎండిపోతున్నాయని తమ ఆవేద వ్యక్తం చేసారు. పశువులకు నీళ్ల తాగడానికి కూడా దొరకడంలేదు. కోతలపై విద్యుత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. ఈ కోతలు ఇలాగే కొనసాగితే పంటలు ఎండిపోయి అప్పులు పాలవుతామని



సాగునీటి కోసం రైతుల ఆందోళన

ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం లేకుండా, రాత్రి వేళలో 5గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. పోలీసులు రైతులతో తాము విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

**అయిజ:** రైతులు అయిజ మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. వ్యవసాయానికి 24 గం॥ ఉచిత కరెంట్ అందిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం 12 గం॥ కూడా కరెంట్‌ను అందించలేక పోతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతులకే కరెంట్ అందించలేని కేసీఆర్ దేశం మొత్తం ఉచిత కరెంట్ ఇస్తానని చెప్పడం



ఐతోల్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

విడ్డూరంగా ఉందన్నారు. రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**నాగర్ కర్నూల్:** ఫిబ్రవరి 9న కరెంట్ కోతలను నిరసిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఐతోల్ గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నా, వంటావార్పు చేపట్టారు. రైతులు వేసిన పంటలు నీళ్లు లేక ఎండిపోవడంతో ఆందోళన చెందిన రైతులు పెద్దెత్తున్న నిరసనలకు దిగారు. దీనితో విద్యుత్ అధికారులు దిగివచ్చి తమ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తమ నిరసనను విరమించారు.

### కన్నెపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రైతుల ధర్నా

**భీమిలి:** కన్నెపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం ప్రధాన రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలో రెండు గంటల పాటు 50 మంది రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం 24 గంటలు



కన్నెపల్లి విద్యుత్ ఉపకేంద్రం ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

వ్యవసాయానికి కరెంట్ అందిస్తామన్న హామీ ఉత్తదేనని మండిపడ్డారు. కనీసం రెండు గంటలు కూడా కరెంటు సరిగ్గా ఇవ్వడం లేదని యాసంగి వరి, కూరగాయల పంటలు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఏఈ రావడంతో మండల కేంద్రానికి అసలు విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదని రైతులు అధికారులను నిలదీసారు. తమపై ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలని మండల కేంద్రంలో రైతులకు త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

### జీవో 112ను రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులతో నిరసన

సర్వీసు రూల్స్‌కు విరుద్ధంగా ఏఈఈల ప్రయోజనాలు దెబ్బతీసే



112 జిఓ రద్దు చేయాలని నిరసన తెలుపుతున్న ఇంజనీర్లు

జీవో 112ను వెంటనే రద్దు చేయాలని జిల్లా కేంద్రాల్లోని కార్యాలయాల వద్ద ఇంజనీర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులతో నిరసన తెలిపారు. అసిస్టెంట్, ఎగ్జిక్యూట్ ఇంజనీర్లుగా రిక్రూట్ అయ్యి 15 యేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి ప్రమోషన్లు ఇవ్వకుండా కారుణ్య నియామకాలు పొంది ఏఈఈలుగా ఉన్నటువంటి వారిని డీఈఈలుగా ప్రమోషన్లు ఇవ్వడం రూల్స్‌కు విరుద్ధం. ఏఈఈల ప్రయోజనాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వం జీవో 112ను తీసుక రావడం దుర్మార్గపు చర్య అని వర్ణిస్తూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నిరసన చేపట్టి సీనియారిటీ ప్రకారం అర్హులుగా వున్న 2008 బ్యాచ్ అసిస్టెంట్ ఎగ్రిర్యూటివ్ ఇంజనీర్లకు డీపిసి కండక్టు చేసి డీఈఈలుగా ప్రమోషన్లు ఇవ్వాలి. అలాగే ఇంజనీర్లకు రావల్సిన ఏహెచ్‌ఆర్‌ఏ, ఏజెన్సీ అలవెన్స్, టిఈఏలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే భారీ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

### పత్తి రైతుల నిరసన

**(మంచిర్యాల) తాండూర్:** ప్రభుత్వం పత్తికి క్వింటాల్‌కు రూ, 15 వేలు మద్దతు ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రేచిని గ్రామంలో మద్దతు ధర చెల్లించాలని రైతులు నిరసన తెలిపారు. రాష్ట్రంలో అధికంగా పండించే పంట పత్తిని దాని సాగుకోసం అప్పు చేసి పండిస్తే ప్రభుత్వం చెల్లించే ధర చాలా తక్కువగా ఉంటుందని రైతులు వాపోయారు. ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 15 వేలు మద్దతు ధర చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

## సీఈ కార్యాలయం ఎదుట రైతుల ధర్నా

**ఖమ్మం:** ఆరుగాలం కష్టించి, వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నాయని, ఇకనైనా సాగర్ ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందించి కాపాడాలని ముదిగొండ మండలం వల్లాపురం, గంధసిరి గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. పలువురు రైతులు ఖమ్మంలోని జల వనరుల శాఖ సీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పంటలు ఎండిపోతున్నాయని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు మండిపడ్డారు. వారబంధీ విధానం ఎత్తేసి చివరి ఆయకట్టుకు నీరు చేరేలా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సుమారు 6 గం॥ల పాటు ఆందోళన కొనసాగించారు. ఆందోళన స్థలానికి పోలీసులు చేరుకుని రైతులకు నచ్చచెప్పడంతో ధర్నాను విరమించారు.

## పోడు భూముల కోసం రైతుల రాస్తారోకో

**ఎల్లారెడ్డిపేట:** రైతులు పోడు భూముల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లో సిరిసిల్ల-కామారెడ్డి మెయిన్‌రోడ్డుపై రాస్తారోకో చేశారు. రైతులు మాట్లాడుతూ వెంకటాపూర్‌కు చెందిన 90 మంది రైతులకు 11 ఏండ్ల కింద 1121, 119 సర్వేలో నంబర్లలో మంత్రి కేటీఆర్ పోడు పట్టాలు పంపిణీ చేశారన్నారు. ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు తమ పొలాల్లోకి వచ్చి



భూమి అటవీశాఖకు సంబంధించినదని ట్రాక్టర్లను చీజ్ చేస్తున్నారు. తహసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగినా పట్టించుకోలేదన్నారు. ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తే మీకిచ్చిన పట్టాలు డూప్లికేట్ అని హేళన చేశారన్నారు. మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదన్నారు. కలెక్టర్ వచ్చి సమస్య పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. తహసీల్దార్ జయంత్ అక్కడికి వచ్చి పదిరోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

## రైతుల ఆందోళన

**జగిత్యాల-కామారెడ్డి:** జగిత్యాల, కామారెడ్డి రైతులు తమ పంట భూములను పారిశ్రామిక జోన్, హరితజోన్‌లుగా మున్సిపల్ అధికారులు ప్రకటించిన మాస్టర్ ప్లాన్‌పై రైతులు ఆందోళనకు దిగారు. తమను సంప్రదించకుండా తమ భూములను గుంజుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అధికార నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల




కామారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులను బారికేడ్లతో అడ్డుకుంటున్న పోలీసులు

ప్రయోజనం కోసమేనని, రోడ్ల పేరుతో రైతుల భూములను లాక్కునేందుకు ప్రభుత్వం, అధికారులు మాస్టర్ ప్లాన్ చేశారని ధ్వజమెత్తారు. ఈ మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. ఆందోళన సమయంలో భారీ ఎత్తున పోలీసులు వచ్చి ఆందోళనకారులను కొందరిని అరెస్టు చేసి పోలిస్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ ఆందోళన ఆగలేదు. మున్సిపల్ అధికారులు విడుదల చేసిన మాస్టర్ ప్లాన్ రద్దయ్యేంత వరకు ఆందోళన విరమించేది లేదని మున్సిపల్ అధికారులను రైతులు హెచ్చరించారు.

## పత్తి మద్ధతు ధరకై పోరాటం

**హైదరాబాద్:** పంటలు పండించడం కోసం రైతులు అహర్నిశలు కష్టపడి వానలు, చీడపీడల బెడద నుండి కాపాడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక దళారుల చేతుల్లో మోసపోతున్నారు. మార్కెట్ దళారుల కబంధ హస్తాలలో రాజ్యమేలుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నది. దీనితో దళారులు రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వమే పట్టించుకోకుంటే ఎవరికి చెప్పుకోవాలని రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ పత్తికి మద్ధతు ధర కల్పించాలని, పెట్టిన పెట్టుబడులను పరిగణనలోకి తీసుకొని క్వింటాలుకు రూ. 15 వేలు ఇవ్వాలని దళారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో దళారులు చేస్తున్న మోసంతో రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేశం వ్యక్తం చేశారు. సరైన వ్యవసాయ విధానం, పంటల ప్రణాళిక లేకపోవడం, దిశానిర్దేశ వ్యవస్థలు కుంటుపడడం, వ్యవసాయ ఋణ ప్రణాళికలు



పత్తి మోసానికి పాల్పడిన దళారులను నిలదీస్తున్న రైతులు

అమలు చేయకపోవడం, విత్తనాలు, పురుగు మందులు సరఫరా

చేయలేకపోవడం, తెగుళ్ళు సోకి పంట నష్టం జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలపై తూతూ మంత్రపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని, పత్తికి క్వింటాలుకు 15 వేలు చెల్లించాలని, తక్షణమే పత్తి రైతులకు లక్ష రూపాయల ఋణమాఫీ అమలు చేయాలని, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల అప్పులను మాఫీ చేయాలని, కౌలు రైతులకు కూడా అన్ని పథకాలు వర్తింపజేయాలని, పంట భీమా పథకాలు వెంటనే అమలు చేయాలని రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే



ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### కరెంట్ కోసం మెరుపు ధర్నా

**కరీంనగర్:** రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఇస్తున్న విద్యుత్ సరఫరాలో అప్రకటిత కోతలను వెంటనే ఎత్తివేయాలని నిరసిస్తూ కరీంనగర్ విద్యుత్ కార్యాలయం ముందు రైతులు మెరుపు ధర్నా చేశారు. 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇస్తున్నామని బూటకపు ప్రగల్భాలు పలుకుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటల గారడి చేస్తున్నది. ఈ బూటకపు మాయమాటలు పక్కకుపెట్టి వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

### సాగునీటి కోసం రైతుల ధర్నా

**సిద్ధిపేట:** చిన్న కోడూరు మండలం మాచాపూర్ గ్రామం నుండి మేడిపల్లి వరకు వెళ్తున్న రంగనాయకసాగర్ లెఫ్ట్ కెనాల్ కాల్వకు ఓటీ ఏర్పాటు చేసి నీరు అందించాలని రైతులు ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తానన్న కేసీఆర్ మాటలు వట్టి మాటల మూటగానే మిగిలినాయని ఎద్దేవ చేశారు. మాచాపూర్ గ్రామం వ్యవసాయ పొలం వద్ద ఓటీంగ్ ఏర్పాటు చేస్తే ఎల్లాయపల్లి, మాచాపూర్ గ్రామాల రైతులకు సుమారు 200 ఎకరాలకు సాగులోకి వస్తుందని రైతులు చెప్తున్నప్పటికీ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో మా పంటలకు నీరు అందించకపోతే ఆందోళన



24 గంటల కరెంటు కొరకు ప్లే కార్డులతో ధర్నా

ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇరిగేషన్ అధికార్లు రెండు రోజుల్లో రైతులకు నీళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

### 24 గంటల కరెంటుకై ధర్నా

**కొత్తపలి:** రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా వ్యవసాయానికి 24 గంటల త్రీఫేజ్ కరెంటు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లోని విద్యుత్ భవన్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. విద్యుత్ కోతలతో పంటలు ఎండుతుంటే 24 గంటలు కరెంటు ఇస్తున్నామంటూ ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా వ్యవసాయానికి న్యాయమైన కరెంటు ఇచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### పసుపు రైతుల ధర్నా

**నిజామాబాద్:** వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపార దోపిడిని అరికట్టాలని పసుపు రైతులు డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు.



వ్యవసాయ మార్కెట్ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేదని, పసుపు తెచ్చి రెండు రోజులు అవుతున్నా వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని పసుపు రైతులు మార్కెట్ గేటుకు తాళం వేసి ధర్నా నిర్వహించారు. మద్ధతు ధర క్వింటాలుకు రూ.15 వేల రూపాయలకు పసుపు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. పసుపును ఎండబోసి తెచ్చినా... వ్యాపారులు తేమ పేరుతో ధర తగ్గిస్తున్నారని, రైతుల కష్టాల్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే వ్యాపారులు ఇలా మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ పసుపుకు మద్ధతు ధర ఇచ్చే

వరకు పసుపు కొనుగోలు అయ్యేంత వరకు ఆందోళన విరమించేది లేదని హెచ్చరించారు. పసుపు రైతుల ఆందోళనతో అధికారులు ఆందోళన వద్దకు వచ్చి రెండు రోజుల్లో కొనుగోలు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

### 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతుల ధర్నా



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

విద్యుత్ కోతలతో పంటలు దెబ్బ తింటున్నాయని మండల కేంద్రంలోని రెబ్బెన, ముత్తాపూర్, కన్నెపల్లి, మూడవెల్లి గ్రామాల రైతులు సబ్‌స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామని చెబుతుందే తప్ప పగలు 3 ఫేజ్ ఇవ్వకుండా రాత్రి సమయంలో ఇస్తున్నారని దీనిపై రాత్రిపూట పంట పొలాలలకు వెళ్ళలేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

### రాష్ట్ర వ్యాప్తంగా 3 ఫేజ్ విద్యుత్ కొరకు రైతుల ఆగ్రహ జ్వాలలు

పాలకులు 24 గంటలు ఉచితంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా తొమ్మిది గంటలే విద్యుత్ సరఫరా చేయడంతో పంటలకు సాగునీరు అందక పంటలు ఎండిపోవడంతో కోపోద్రిక్తులైన రైతులు నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి ఊరేగింపుగా వెళ్ళి సబ్‌స్టేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం, లింగాపూర్ సబ్‌స్టేషన్ వద్ద, మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఐతోల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ని ముట్టడించారు. అనంతరం ఏఈకి వినతి పత్రం అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల, కల్వకుర్తి ప్రధాన రహదారిలోని గంగాపురం వద్ద రాస్తారోకో నిర్వహించారు. విద్యుత్ కోతలతో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతులందరు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు, సబ్‌స్టేషన్లను ముట్టడిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ట్రాన్స్‌కో అధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యుత్ కోతలను నివారించి పంటలను కాపాడాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిరసన

రీజినల్ రింగు రోడ్డుకు మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని ఇప్పటికే యాదగిరిగుట్ట జాతీయ రహదారి విస్తరణకు పునాది అయింది. కాళేశ్వరం, రిలయన్స్ పైప్‌లైన్, హైటెన్షన్ విద్యుత్ స్థంబాల ఏర్పాటుకు తమ భూములను ఇచ్చి నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు బలవంతంగా ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి మాభూముల్లో సర్వే చేపట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని రాయిగిరి, ఎర్రంబెల్లి, తుక్కాపూర్, గౌసనగర్, కేసారం, బాలంపల్లి, పెంచికల్ పహాడ్ గ్రామాల రైతులు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మోకాళ్ళపై నిలబడి నిరసన చేపట్టారు. ఇప్పటికే పలు



అధికారులను అడ్డుకొని నిరసన తెలుపుతున్న రైతులు

అభివృద్ధి పనులకు తమ భూములను ఇచ్చి నష్టపోయామని రిజినల్ రింగు రోడ్డుకు (ఆర్ఆర్ఆర్) మళ్ళీ భూములు ఇచ్చే ప్రసక్తే లేదని నేషనల్ హైవే రెవిన్యూ అధికార్లతో వాగ్వివాదానికి దిగి వెంటనే ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంటును మార్చాల్సిందేనని పట్టు పట్టారు. లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.

### మా భూములు మాకు అప్పగించాలంటూ పురుగుమందు డబ్బాలతో రైతుల ఆందోళన

దేవాదుల మూడో విడత సొరంగం పనుల కోసం 18 మంది రైతుల నుంచి 27.30 ఎకరాల భూమి లీజుకు తీసుకొని ఆ స్థలంలో ఆడిట్ పాయింట్ ఏర్పాటు చేసి పనులు పూర్తి చేసిన ఇప్పటి వరకు రైతుల భూములు రైతులకు అప్పగించలేదు. తమ భూములను అప్పగించాలంటూ రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోక పోవడంతో అధికార్లకు ఫిర్యాదు చేశారు. అధికారులు కూడా పట్టించుకోక పోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. తమ భూములను లీజుకు తీసుకుని పనులు పూర్తి చేసుకున్న తర్వాత కూడా

మా భూములు మాకు ఇవ్వక పోవడం ఎంత వరకు న్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా భూముల కొరకు అధికారుల చుట్టూ మేము తిరుగుతూ వుంటే ప్రభుత్వం 18.27 ఎకరాల పట్టా భూమిని స్వాధీనం చేసుకుంది. దీనితో పాటు ఐదు ఎకరాలు అసైన్డ్ భూమిని కూడా స్వాధీనం చేసుకుంది. సొరంగం పనుల కోసం మా పట్టా భూములను లీజుకు తీసుకొని పనులు పూర్తి అయిన తర్వాత కూడా మా భూమి మాకు తిరిగి ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తూ మా భూమిని తిరిగి మాకు



పురుగు మందు డబ్బాలతో రాస్తారోకో చేస్తున్న రైతులు

ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. మా భూమి మాకు ఇవ్వకుండా సొరంగం పనులలో వచ్చిన పెద్దపెద్ద బండరాళ్ళను ఆ ప్రాంతంలో నిల్వచేసి ప్రభుత్వం ప్రైవేట్ కాంట్రాక్టరుకు అప్పగించింది. ఆ కాంట్రాక్టర్ ఆ ప్రాంతంలో మిని క్రషర్ ఏర్పాటు చేయడానికి రాత్రికి రాత్రే మెటీరియల్ దింపడంతో ఈ విషయం తెలుసుకున్న రైతులు ఇరిగేషన్ అధికార్ల వాహనాన్ని అడ్డుకొని మాభూమి సమస్య పరిష్కరించే వరకు తిరిగి వెళ్ళనివ్వమని పురుగుమందు డబ్బాలు పట్టుకొని ఆందోళనకు దిగారు. మా భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని కాదని చేపడితే 18 కుటుంబాల రైతులం పురుగుమందు తాగి ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. దీనితో డీఈ, ఆడిట్స్ స్థలంలో ఎలాంటి పనులు చేపట్టమని మీ భూములు మీకు తిరిగి ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## నష్టపరిహారం కోసం పిప్పల్‌కోటి నిర్వాసిత రైతుల ఆందోళన

2023 ఫిబ్రవరి 20న పిప్పల్‌కోటి రిజర్వాయర్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామ నిర్వాసిత రైతులు కలెక్టరేట్‌కు ఎడ్లబండ్లతో తరలివచ్చి నిరసన తెలియజేస్తూ రిజర్వాయర్ నిర్మాణంతో భూములతో పాటు ఉపాధిని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ భూములకు ఎకరానికి 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018లో నోటిఫికేషన్ ఇచ్చి ఎకరానికి 8 లక్షలు ఇస్తామని ఇప్పటి వరకు పరిహారం ఇవ్వకుండానే రిజర్వాయర్ పనులు మొదలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యారేజ్ నిర్మాణ ప్రాంతంలో నిరహార దీక్షలు చేపట్టినా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడంతో ఊరి నుండి 50 ఎడ్లబండ్లపై ఊరేగింపుగా వచ్చి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.



రిజర్వాయర్‌లో 130 మంది రైతులకు చెందిన 843 ఎకరాల భూమి పోతుందని తమకు పని చేయడానికి, తినడానికి తిండి కూడా దొరకదని మండి పడుతూ ఇప్పుడున్న మార్కెట్ రేట్ ప్రకారం ఎకరానికి 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వెంటనే నిర్వాసితులమయిన మాకు ప్రభుత్వం న్యాయం చేయాలని లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

---

(3వ పేజీ తరువాయి....)

కా. అనిత ఏసీ మెంబర్‌గా 2013లో అయింది. 2019 చివరికి కొమురంభీం-మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యురాలుగా ఎన్నుకోబడింది. అలాగే 2000 సం॥ జనవరిలో జరిగిన తెలంగాణ మహిళా ప్రత్యేక సమావేశంలో పాల్గొని మహిళా కామ్రేడ్స్ ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించింది.

2019 డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్రకమిటీ-2వ ప్లీనంలో డెలిగేట్‌గా హాజర్ అయిన కా. అనితక్క తెలంగాణ పునర్నిర్మాణం కొరకు చర్చించింది. ముఖ్యంగా కెవిమ్ డివిజన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ముఖ్యమైన కృషిని చేసింది.

తెలంగాణ ప్రాంతంలో ఎన్నో అననుకూలతలు ఉన్నప్పటికీ-వాటి మధ్యలోనే ప్రజల తోటి సజీవ సంబంధాలను కొనసాగించడానికి ఎంతో తపనపడింది. ఆరోగ్యం సహకరించకపోయిన-శక్తికొద్ది పనిచేయడానికి మానసికంగా సిద్ధపడింది. ఆదివాసీ కుటుంబంలో పుట్టి-పార్టీలోకి వచ్చి గత 25 సం॥రాలుగా అలుపెరగకుండ ప్రజల కొరకు తుది వరకు పనిచేస్తూ ఎన్‌కౌంటర్‌లో అమరురాలు అయింది.

కామ్రేడ్ అనిత శత్రువు తలపెట్టిన అనేక దాడుల నుండి తప్పించుకుంటూ రాటుదేలింది. ఆదిలాబాద్ జిల్లా ఉద్యమం గురించి చివరి వరకు పరితపిస్తూ 2022 డిసెంబర్ 23న ద్రోహి ఇచ్చిన సమాచారంతో టేకమెట్ల వద్ద ఉన్న దళాన్ని మహారాష్ట్ర సీ-60 కమాండో, ఛత్తీస్‌గఢ్ డీఆర్‌జీ గుండాలు, తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు 15 వందల మంది పోలీసులు వలయాలుగా చుట్టుముట్టి జరిపిన కాల్పుల్లో వీరోచితంగా పోరాడుతూ కామ్రేడ్ అనిత, కామ్రేడ్ అశోక్‌లు అమరులు అయినారు.

- వారి ఆశయాలను చివరి వరకు కొనసాగిద్దాం!
- కామ్రేడ్ అనిత అమర్ రహే!

# ఆదివాసీల ఆందోళనలు

## అటవీ హక్కులకై పోరాడుతున్న ఆదివాసీలు

**కాగజ్‌నగర్:** ఆదివాసీ చట్టాలను తుంగలో తొక్కుతూ అటవీ సంరక్షణ చట్టాలను తీసుకువచ్చింది. ఆనాదిగా ఆదివాసులు అడవి సంరక్షకులుగా అడవి ఉత్పత్తులపై ఆధారపడుతూ జీవిస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలను అడవి అక్రమదారులని, అడవిపై హక్కు లేదని, పోడుహక్కు లేదని, తెలంగాణ అసెంబ్లీలో అనడం అంటేనే ఆదివాసీల జల్-జంగల్-జమీన్ స్వయంపాలన హక్కును హరించి వేయడమే. కొమురంభీం అసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ప్రభుత్వమే అటవీ ప్రాంతాల్లో ఓపన్‌కాస్టు గనులను, షెడ్యూల్ 5 ప్రాంతమైన బయ్యారంలో ఉక్కు పరిశ్రమను తెరిచి అక్కడి ఇనప ఖనిజంను కొల్లగొట్టేందుకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు అడవిలోకి అనుమతులు ఇస్తూ టైగర్‌జోన్, బఫర్‌జోన్‌ల పేరుతో ఆదివాసీలను నిర్వాసితులను చేస్తోంది. ఆనాదిగా అడవిపై ఆధారపడుతూ జీవిస్తూ వస్తున్న ఆదివాసీలకు వెంటనే షెడ్యూల్ ఐదు చట్టం ప్రకారం అడవిపై ఆదివాసులకే హక్కు కల్పించాలని, పోడుహక్కు కల్పించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, 2022 అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టి వినతి పత్రాన్ని అందజేశారు.

### 2022 అటవీ సంరక్షణ నియమాలను ఉపసంహరించుకోవాలని ఆదివాసీల ధర్నా

**సూర్యాపేట:** దేశ వ్యాప్తంగా 40 కోట్ల ఆదివాసీ ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా అడవి మీద జీవిస్తూ దేశ సంపదను కాపాడుతూ వస్తున్నారు.



భారత రాజ్యాంగం ప్రకారం ఐదవ షెడ్యూల్ ఆదివాసులకు ఇచ్చిన హక్కులను, అడవి సంరక్షణ నియమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయి.. ఆదివాసుల ఉద్యమాల ఫలితంగా గతంలో 1/70, గ్రామ సభలు, పెసాయాక్ట్ లాంటి అనేక హక్కులు సాధించుకున్నారు. ఆదివాసులు గ్రామసభలను ఏర్పాటు చేసి అందరి అభిప్రాయంతో నిర్ణయం చేస్తారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ సభల అధికారాన్ని తుంగలోతొక్కి అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసులను అడవి నుండి గెంటివేసి అడవిని కార్పొరేట్లకు అప్పజెప్పడం కోసం చేస్తున్న క్రూర ప్రయత్నమే 2022 అటవీ సంరక్షణ చట్టం. ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పోడు రైతులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం అధికార్లకు మెమోరాండం అందించినారు.

### ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసిన ఆదివాసీలు

**ఖమ్మం:** ఫిబ్రవరి 10న గిరిజనులు 22 సంవత్సరాల నుండి ఉండడానికి గూడు లేక ఒకే ఇంట్లో మూడు కుటుంబాలు, భార్య పిల్లలతో కాలం వెళ్లదీస్తున్నాము. ప్రభుత్వం మాకు పట్టాలు ఇచ్చే వరకు ఇక్కడ వేసుకున్న పరదాల పట్టాల నీడలో జీవనం సాగిస్తామని



ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసిన ఆదివాసులు

గిరిజనులు హెచ్చరించారు. మండల పరిధిలోని మాటాపురం గ్రామంలో గిరిజనులు ప్రభుత్వ స్థలంలో గుడిసెలను ఏర్పాటు చేశారు. గ్రామంలోని దాదాపు 70 మంది గిరిజనులు పెద్దఎత్తున గుడిసెలను ఏర్పాటు చేశారు. గుడిసెల కోసం కర్రలు పాతి పరదాలు కట్టుకున్నారు. గుడిసెలను తొలగించడానికి పెద్దెత్తున రెవెన్యూ సహాయకులు ఘటనా స్థలంకి చేరుకున్నారు. ఆందోళనకారులు నిరాకరించారు. దీనితో తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాధవి ఘటనా స్థలంకు చేరుకున్నారు. ఆందోళన కారులతో చర్చించారు. వచ్చిన ప్రతీ అధికారి గిరిజనులకు మాట ఇచ్చి తప్పుతున్నారని అన్నారు. ఈ సారి ఎవరు చెప్పినా స్థలాలు ఖాళీ చేయమని వారు హెచ్చరించారు. ఒకే ఇంట్లో మూడు కుటుంబాలు ఉండడంతో ఎంత నరకమో అర్థం చేసుకోవాలని అధికారులకు వివరించారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పది రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

### ఆదివాసులు సాగుచేస్తున్న పోడు భూముల పట్టాలకై ధర్నా

**ఆదిలాబాద్:** ఫిబ్రవరి 13న అటవీ హక్కులను కాలరాసే అటవీ నియమాలను రద్దు చేసి, ఆదివాసులు సాగుచేసుకుంటున్న భూములకు ఆంక్షలు లేకుండా పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో ఆదివాసులు నిర్మల్ టౌన్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఆదివాసుల భూములకు పట్టాలిస్తున్నామనే పేరుతో ప్రభుత్వం కుట్రలకు



పోడు భూముల్లో ట్రెంచ్ తీయిస్తున్న అటవీశాఖ అధికారులు

పాల్పడుతుంది. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని, శాటిలైట్ సర్వేను రద్దు చేసి భౌతికంగా సర్వేను నిర్వహించాలని, ఫారెస్ట్ అధికారుల దాడులను, ట్రెంచ్‌లు కొట్టే విధానాలను ఆపి వేయాలని అన్నారు. కేసీఆర్ ఎన్నికల హామీ ప్రకారం ఆదివాసుల పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని లేకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు.

### ఎల్లన్ననగర్‌లో పోడు భూముల సర్వే నిర్వహించాలంటూ ఆదివాసుల పాదయాత్ర

**భద్రాద్రి కొత్తగూడెం:** ఫిబ్రవరి 13న పోడు సాగుదారులందరికీ పట్టాలు మంజూరు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. మరో వైపు పట్టాలు పంపిణీకి సిద్ధం అంటూ అధికారులు ప్రకటనలు చేస్తున్నారు. దీనితో ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో ఎల్లన్ననగర్‌కు చెందిన ఆదివాసులు పిల్లాపాపలతో రెండు రోజులు పాదయాత్ర నిర్వహించారు. ఉదయం ఎల్లన్ననగర్ నుంచి ప్రారంభమైన వారి పాదయాత్ర గుబ్బగుర్తి, రాంపురం, తీగల బంజర, మోకాలికుంట, లాలాపురం, పల్లిపాడు, కొణిజర్ల మీదుగా రాత్రికి తనికెళ్ల చేరుకుంది. తరువాత రోజు తనికెళ్ల నుంచి వి.వెంకటాయపాలె వద్ద ఖమ్మం కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నాకు దిగారు. 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు రైతులను ఎందుకు గుర్తించడం లేదని కనీసం సర్వే పనులు ఎందుకు చేపట్టలేదని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లన్ననగర్‌లో 400 ఎకరాల్లో 150 మంది పోడుభూముల పత్రాల కోసం దరఖాస్తులు చేశామని అన్నారు. అటవీశాఖ అధికారులు స్థానిక గిరిజనులపై తప్పుడు నివేదికలు ఇవ్వటంతో పోడు భూముల సర్వే జరగలేదని ఆరోపించారు. పోడు సాగుదారులు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. పోడు భూముల సర్వే నిర్వహించాలని నేరుగా కలెక్టర్‌ను కోరారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనల కారణంగా సర్వే నిర్వహించలేదని, పోడు సాగుదారులు సహకరిస్తే సర్వే నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ పాదయాత్రలో అనేక మంది పోడు సాగుదారులతో పాటు వారి పిల్లలు కూడా పాల్గొన్నారు.

### ఆదివాసుల ధర్నా

**జయశంకర్ భూపాలపల్లి:** మార్చి 1న మండలంలోని పూరేడుపల్లికి చెందిన నాయకపోడు, గొత్తికోయలు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివాసులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



పూరేడుపల్లికి చెందిన ఆదివాసులు తమ పోడు భూముల విషయంలో ఎఫ్‌ఆర్సీ సభ్యులు, రెవెన్యూ, పంచాయితీ అధికారులు కుమ్మక్కై, ఇంటింటికి రూ. 15 వేల చొప్పున వసూలు చేస్తూ 30 కుటుంబాలకు మాత్రమే హక్కు పత్రాలు అందజేసి, 70 కుటుంబాలకు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. దీనిపై తహసీల్దార్‌ను అడిగితే మీరు నాయకపోడు కాదని, వలసదారులకు పట్టాలు ఎలా ఇస్తామని మాట్లాడుతున్నారని విమర్శించారు. అవసరమైతే కుల ధ్రువీకరణ పత్రాలను కూడా రద్దు చేస్తామని అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆదివాసీ రైతులకు పట్టాలు ఇవ్వాలని లేకుంటే ఇంకా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థుల ఆందోళనలు

### ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై విద్యార్థుల పోరాటం

**కరీంనగర్:** రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్ల నుంచి స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయలేదని వెంటనే స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని కలెక్టర్ ఆఫీస్ ముందు




ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు నిరసన చేస్తున్న విద్యార్థులు

నిరసన చేపట్టారు. ఒకవైపు రాష్ట్రంలో విద్యను అందరికి ఉచితంగా అందిస్తానని వాగ్దానం చేస్తూనే మరోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలకే ప్రభుత్వ బకాయిలు ముట్టజెప్పి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు మూసివేసి పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడమేనని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యార్థులకు రావలసిన స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ రూ.3,500 కోట్లు బకాయిలు వెంటనే విడదల చేసి విద్యార్థులకు అందించాలని, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులకు పైచదువులకు వెళ్ళేందుకు ఉచితంగా సర్టిఫికేట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

### హాస్టల్ విద్యార్థినుల ఆందోళన

**ఎల్లరెడ్డిపేట:** రాజన్న సిరిసిల్లా జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు అన్నంలో పురుగులు, వానపాములు వస్తున్నాయి, భోజనం సరిగ్గా వుండడం లేదు, అన్నంతో నీళ్ళచారు పెడుతున్నారు, ఆ భోజనం తినలేక పస్తులుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వాచ్‌మన్ నిత్యం తాగివచ్చి అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, ప్రిన్సిపల్, వార్డెన్, కుక్ కూడా అసభ్యంగా, దురుసుగా



రోడ్డుపై ఆందోళన చేస్తున్న గురుకుల విద్యార్థినిలు

ప్రవర్తిస్తున్నారని విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. దాదాపు 70 మంది విద్యార్థినులు హాస్టల్ నుండి ప్రొద్దున ఐదు గంటలకు చలిని కూడా లెక్కచేయకుండా బయటికి వచ్చి రెండు కిలోమీటర్ల దూరంలో వున్న మండల కేంద్రం ఎల్లారెడ్డిపేటకు చేరుకుని మెయిన్ రోడ్డుపై విద్యార్థినులు బైఠాయించారు. దురుసుగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్, వార్డెన్, వాచ్‌మెన్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. విద్యార్థినులు చేస్తున్న ఆందోళనను తెలుసుకున్న ఎస్సై, వైస్‌ఎంపీపీ అక్కడికి చేరుకుని వారితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థినులు ఆందోళన విరమించారు.

## మెడికో ప్రీతికి న్యాయ విచారణ జరిపించాలని నల్ల బ్యాడ్జీలతో విద్యార్థుల నిరసన

**నిర్మల్:** మెడికో ప్రీతి మృతిపై సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ



మెడికో ప్రీతికి న్యాయ విచారణ జరిపించాలని నిరసన

జరిపించాలని డిమాండ్ చేస్తూ కేంద్రంలోని మినీట్యాంక్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కాకతీయ మెడికల్ కాలేజీలో జరుగుతున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలని, ర్యాగింగ్ వ్యవహారంలో నిర్లక్ష్యత వహించిన ప్రిన్సిపాల్ మరియు సూపరిండెంట్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, ప్రీతిపై ర్యాగింగ్‌కు పాల్పడ్డ వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల్లో జరుగుతన్న ర్యాగింగ్‌ను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కేయూలో విద్యార్థుల ఆందోళన

పండుగ సందర్భంగా కేయూ ప్రకటించిన సంక్రాంతి సెలవులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ జనవరి 10 తేదీన క్యాంపస్ కళాశాల విద్యార్థులు పరిపాలనా భవనం ముందు ఆందోళన చేపట్టారు. పోటీ



కేయూలో విద్యార్థుల ఆందోళన

పరీక్షలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో 11 రోజులు సెలవులు ప్రకటించడం సరికాదన్నారు. అనంతరం వినతిపత్రం అందించారు.

## ప్రీతి మృతికి నిరసన

**కొత్తగూడెం:** ఫిబ్రవరి 28న వైద్య విద్యార్థిని ప్రీతి నాయక్ మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించి నిరసన తెలిపారు. ప్రీతి తనపై సీనియర్ విద్యార్థి అయిన సైఫ్ ఉద్దేశపూర్వకంగానే అవమానపరుస్తూ ర్యాగింగ్‌కు పాల్పడ్డాడని ప్రీతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కాకతీయ మెడికల్ కళాశాలలో జరుగుతున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలని, ర్యాగింగ్ పట్ల నిర్లక్ష్యం వహించిన కేఎంసీ సూపరిండెంట్ అలాగే కళాశాల ప్రిన్సిపాల్‌లను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రీతి మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ

**కాటారం:** వరంగల్ కాకతీయ యూనివర్శిటీ మెడికల్ విద్యార్థిని ప్రీతి మృతికి సంతాపంగా మండల కేంద్రంలోని ప్రధాని కూడలిలో ఫిబ్రవరి 28న రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రించలేని వైద్య, విద్యా శాఖ మంత్రులు రాజీనామా చేయాలని పేర్కొన్నారు. మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థినికి రూ. కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.




కొవ్వొత్తుల ర్యాలీ

### ఇసుక క్వారీలను అడ్డుకున్న గ్రామస్తులు

కరీంనగర్: కరీంనగర్ మండలం చేగుర్తిలోని ఇసుక క్వారీని రద్దు చేయాలని లారీలను అడ్డుకుని చేగుర్తి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కాంట్రాక్టర్ ఏడాదిగా మానేరు వాగు ఇసుకను ఇక్కడ నిల్వ చేస్తున్నాడని వేబిల్లు పొందిన లారీలతో పాటు ఇతర లారీల్లో కూడా ఇసుక



ఇసుక క్వారీలను అడ్డుకున్న గ్రామస్తులు

తరలిస్తున్నారని, రెండు నెలలుగా పెద్ద సంఖ్యలో వాహనాలు రావడంతో రోడ్లు ధ్వసమయ్యి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేశం వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయని, లారీల రాకపోకలతో పంటచేలల్లో విపరీతంగా దుమ్ము చేరుతుందని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఇసుక తరలిస్తున్న టీఎస్ఎండీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. కరీంనగర్ రూరల్ సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. లారీలను చేగుర్తి నుండి కాకుండా వేరే దారిలో వెళ్లేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

### డంపింగ్‌యార్డ్ ఎత్తివేయాలని నిరసన

బెల్లంపల్లి: కన్నాల బస్తీకి దగ్గరలో డంపింగ్‌యార్డ్ ఉండడంతో తీవ్ర దుర్గంధం రావడం, రాత్రి పూట చెత్త, చెదారాన్ని కాలుస్తుండడంతో పొగతో దగ్గు, దమ్ముతో పాటు రకరకాల జబ్బులతో కొంత కాలంగా బాధపడుతున్న బస్తీ వాసులు ఇక భరించలేక ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న డంపింగ్‌యార్డ్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కన్నాలబస్తీ ప్రజలు ఆందోళన చేపట్టారు. బస్తీ శివారు నుండి డంపింగ్‌యార్డ్‌కు చెత్తను తరలిస్తున్న మున్సిపల్ వాహనాలను అడ్డుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొత్త డంపింగ్‌యార్డ్ కోసం నిధులు మంజూరు అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో కన్నాలబస్తీ వాసులు కోపోద్రిక్తులై ఆందోళన చేపట్టి వెంటనే మరో ప్రాంతానికి డంపింగ్‌యార్డ్‌ను తరలించాలని, లేకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వెంటనే జిల్లా అదనపు కలెక్టర్ వచ్చి డంపింగ్‌యార్డ్‌ను మరో ప్రాంతానికి తరలిస్తామని హామీ ఇవ్వడంతో బస్తీ వాసులు ఆందోళన విరమించారు.

### ఖాళీ బిందెలతో మహిళల రాస్తారోకో

కళ్యాణి ఖని మెఘా ఓసీపి ప్రారంభమైనప్పటి నుండి తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నామని దుబ్బగూడెం మహిళలు తాగు నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. అధికార్లకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని 3 ఫేజ్ కరెంటు లేక వాటర్ ట్యాంక్‌లోకి నీరు రావడం లేదని కనీస అవసరాలకు అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ రాస్తారోకో చేయడంతో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే అధికారులు



రోడ్డుపై ఖాళీ బిందెలతో మహిళల రాస్తారోకో

సంఘటన స్థలానికి చేరుకుని మహిళలతో చర్చించి వారం రోజులల్లోగా తాగు నీటి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు.

### క్రీడా మైదానం కోసం క్రీడాకారులు, యువకులు రాస్తారోకో

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని యువకులు, క్రీడాకారులు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో రహదారిపై క్రికెట్, వాలీబాల్ ఆడి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రహదారి ఇరువైపుల వాహనాలు నిలిచి ట్రాఫిక్ స్తంభించింది. పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాగా ఏర్పడడంతో క్రీడా మైదానాన్ని ప్రభుత్వం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ కు కేటాయించిందన్నారు. ఆనాటి నుంచి జిల్లా కేంద్రంలో



ఆసిఫాబాద్‌లో రాస్తారోకో చేస్తున్న క్రీడాకారులు, యువకులు

క్రీడామైదానం లేకపోవడంతో క్రీడాకారులకు, యువకులకు క్రీడలు ఆడలేకపోతున్నారన్నారు. పోలీసు వివిధ ఉద్యోగాల కోసం ఈవెంట్స్ ప్రాక్టీస్ కు క్రీడా మైదానం లేక నిరుద్యోగ యువత అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో పోలీసులు ఆందోళన విరమింపజేసారు.

### ఇళ్లు ఇవ్వాలని డబుల్ బెడ్‌రూం ఇల్లు పై అంతస్తులో ఆందోళన చేస్తున్న మహిళలు

**భూపాలపల్లి:** ఫిబ్రవరి 10న భూపాలపల్లి పట్టణ మునిసిపాలిటీ పరిధిలోని వేషాలపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవ్వాలంటూ పేదలు ఆందోళనకు దిగారు. హనుమాన్ నగర్, కారల్‌మార్క్స్ కాలనీ, రాజీవ్



వేషాలపల్లిలోని డబుల్ బెడ్‌రూం ఇల్లు పైఅంతస్తులో ఉన్న పేదలు

నగర్ కాలనీ, జవహర్ నగర్ కాలనీ, సుభాష్‌కాలనీ, బాంబుల గడ్డ, సీఆర్ నగర్ వాసులంతా ఏకమై డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్దకు చేరుకున్నారు. సుమారు 50 మంది మహిళలు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పై అంతస్తుకు ఎక్కి వారు నిరసన తెలిపారు. తమకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించే వరకు అక్కడ నుండి వెళ్లమని కూర్చున్నారు. దీనితో పోలీసులు, మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్ అవినాష్ డబుల్ ఇళ్ల వద్దకు చేరుకొని అతి త్వరలోనే అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని, ఆందోళన విరమించాలని కోరారు. ఐనప్పటికి వారు తమ నిరసనను విరమించకపోవడంతో పోలీసులు వారిని స్టేషన్‌కి తరలించి తరువాత విడిచిపెట్టారు.

### జర్నలిస్టుల రిలే నిరహార దీక్షలు

**ఖమ్మం:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వైరాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు



ప్లేకార్డులతో జర్నలిస్టుల నిరసన

చేపట్టారు. వైరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వైరాలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని నడిపారు. ఇందులో చాలామంది జర్మలిస్టులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**ఆసిఫాబాద్:** జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని జర్నలిస్టులన్నారు. ఫిబ్రవరి 22న ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జర్నలిస్టులు ధర్నా నుద్దేశించి మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో జర్నలిస్టుల జీవనం



గడుపుతున్నామని మా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన మూడు లక్షలు రూపాయల పథకంలో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని, మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలకు మీడియాకు అనుమతి ఇవ్వాలని, టోల్ గేట్ల వద్ద మీడియాకు మినహాయించి, ఆర్థికంగా వెనుకబడి ఉన్న జర్నలిస్టులకు జర్నలిస్టు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ ఆందోళనలు కొనసాగిస్తామని జర్నలిస్టులు స్పష్టం చేశారు.

### సీతమ్మ సాగర్ పనులను అడ్డుకున్న నిర్వాసితులు

**(భద్రాద్రి-కొత్తగూడెం) దుమ్ముగూడెం:** సీతానగరం రెవెన్యూ పరిధిలో సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులను ఫిబ్రవరి 20న



భూనిర్వాసితులు అడ్డుకున్నారు. సాగు భూములు కోల్పోయిన తమకు నష్టపరిహారం చెల్లించకుండా బలవంతంగా తవ్వకాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని నిర్వాసితులు అంటున్నారు. రెవెన్యూ అధికారులు వచ్చి భూనిర్వాసితులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు పనులను సాగనివ్వమని ధర్నా చేసి పొక్లెయిన్‌ను నిలిపివేశారు. అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

### భాషా పండితులకు న్యాయం చేయాలని నిరసన

**మంచిర్యాల:** ఫిబ్రవరి 4న భాషా పండితులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయులు జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి



అంబేద్కర్ విగ్రహం వద్ద భాషా పండితుల నిరసన

వినతిపత్రం అందజేసి నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్‌లలో భాషా పండితులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీమారంలో 9, 10 తరగతుల బోధనను బహిష్కరించారు. పీఈటీలతో స్కూల్ అసిస్టెంట్ పనులు చేయిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భాషా పండితులు పీఈటీ పోస్టులు ఉన్నతీకరణకు చర్యలు తీసుకొని అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

### డ్వాక్రా బకాయిలపై మహిళల ఆందోళన

డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 3న కామారెడ్డి జిల్లా కేంద్రంలో 15 వేల మంది మహిళలు భారీ ర్యాలీ గంజి నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల




ప్రభుత్వం బకాయిలు చెల్లించాలని డ్వాక్రా మహిళల ర్యాలీ

ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో మహిళా సంఘాలలో అనేకరకాల పథకాలు ఉండేవని ఇందిర జలప్రభ, లాండ్ పర్చేస్ స్కీం, హెల్త్ అండ్ న్యూట్రిషన్ స్కీం, పాల ప్రగతి కేంద్రాలు, ఆమ్ ఆద్మీ భీమ యోజన స్కీం, గుప్పెడు బియ్యం, బంగారు తల్లి, మహిళా సంఘాలకు భవనాలు జీవిత భీమా మహిళా ఆర్థిక అభివృద్ధి కోసం శిక్షణ, అభయ హస్తం ఇలా అనేక పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. వడ్డీలేని రుణాలు, స్త్రీనిధి రుణాలు కింద తీసుకున్న రుణాలపై ప్రభుత్వం తిరిగి చెల్లించడం లేదన్నారు. రాష్ట్రంలో దాదాపు కోటి మంది మహిళా సంఘాల సభ్యులున్నారని, లక్ష మంది ఉద్యోగులకు పైగా ఉన్నారన్నారు. కామారెడ్డి జిల్లాలో 2 వేల మంది బుక్ కీపర్స్ ఉండగా 80 వేలు బుక్ కీపర్స్ రాష్ట్రంలో ఉన్నారని, సిఏ, విఓఏ కమ్యూనిటి యాక్టివిటీస్ జిల్లాలో 680 ఉండగా రాష్ట్రంలో 20 వేల మంది ఉన్నారని, సిసిలు 120 మంది జిల్లాలో ఉండగా రాష్ట్రలో 2800 మంది ఉన్నారని, ఏపిఎంలు జిల్లాలో 22 మంది ఉండగా రాష్ట్రంలో 450 మంది ఉన్నారని, డిపిఎంలు జిల్లాలో 4, రాష్ట్రంలో 150 మంది ఉన్నారు, పిడిలు జిల్లా 1, రాష్ట్రం 33 మంది ఉన్నారని, మెప్మాలు జిల్లాలో 3 ఉండగా, ఆర్‌పిలు 120, కామారెడ్డిలో 1830 సంఘాలు 20 వేల మంది మహిళలు, జిల్లా మొత్తం మునిసిపాలిటిలలో కలిపి 4 వేల సంఘాలు దాదాపు 45 వేల మంది మహిళలు ఉన్నారని కామారెడ్డి అసెంబ్లీలో 7 వేల 300 మహిళా సంఘాలు ఉన్నాయని ఇలా ఇంత పెద్ద వ్యవస్థ ఉన్న మహిళా సంఘాలను ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు సంబంధించిన అన్ని రకాల బకాయిల విషయం రెండు రోజుల్లో ప్రభుత్వం తేల్చాలని అన్నారు.

### బిఆర్ఎస్ లీడర్ల జర్నలిస్టులపై చేసినదాడిని ఖండిస్తూ నిరసన

చెన్నూరు: ఫిబ్రవరి 26న మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం సుద్దాలలో ఓ మీటింగ్ కవరేజీకి వెళ్లిన వీ6 స్టాఫ్ రిపోర్టర్ ఉప్పుల



చెన్నూరు బస్టాండ్ ఎదుట ప్లకార్డులతో జర్నలిస్టుల

రాజుపటేల్, కెమెరామేన్ రవిలపై బీఆర్ఎస్ నాయకులు దాడిచేసి కారును ధ్వంసం చేయడాన్ని ఖండించారు. దాడికి పాల్పడిన గోదారి రమేష్‌తో పాటు ఇతర నాయకులపై పోలీస్ కంప్లయింట్ ఇచ్చి తరువాత బస్టాండ్ ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. తమపై దాడులు పునరావృతమైతే బీఆర్ఎస్ వార్తల కవరేజీని బహిష్కరిస్తామని హెచ్చరించారు. వివిధ పత్రికలు, ఛానళ్లలో పనిచేసే ప్రతినిధులు పాల్గొన్నారు.

### పెద్దపల్లిలో అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ నిరసన

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు) నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వీ6 స్టాపర్, కెమెరామెన్‌పై దాడికి పాల్పడిన బీఆర్ఎస్ లీడర్లపై కేసులు నమోదు



అమరవీరుల స్థూపం వద్ద నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన

చేసి, కఠినంగా శిక్షించాలని పెద్దపల్లి జిల్లా శాఖ జర్నలిస్టులు డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. పెద్దపల్లి, గోదావరిఖని, మంథని లకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

(54వ పేజీ తరువాయి)...

ఎన్నికల సమయంలో ఆదివాసీలను అభివృద్ధి చేస్తామని ఆదివాసీ హక్కులను కాపాడతామని 1/70 చట్టాన్ని, పెసా చట్టాన్ని, 5వ, 6వ షెడ్యూల్ అమలు, 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేస్తామని, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇస్తామని, ఆదివాసీల ప్రాంతంలో ఆదివాసీలకే ఉద్యోగాలు కల్పిస్తామని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 100% రిజర్వేషన్లు కల్పిస్తామని, గిరిజన యూనివర్సిటీ నిర్మిస్తామని వాగ్దానాలు చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను మరచి ఆదివాసీల జీవితాలతో చెలగాట మాడుతున్నారు.

ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆదివాసులను మోసం చేస్తున్నారు. ఆదివాసుల భూములను ఆదివాసీలకు కాకుండా వాళ్ల జీవన విధానాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆదివాసీలు పోడు భూముల పట్టాల కోసం పోరాడుతూనే వున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోడు సమస్యలను పరిష్కరించకుండా, లంబాడాలను ఎస్‌టీ జాబితాలో కలిపి ఆదివాసీలకు-లంబాడాలకు గొడవలు సృష్టించి చోద్యం చూస్తున్నది.

తెలంగాణ ప్రభుత్వం (బిఆర్ఎస్ పార్టీ) ఓట్ల రాజకీయాలతో ఆదివాసీలను బలి పశువులను చేయడానికి వారి జీవితాలతో చెలగాటమాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కైతీ లంబాడాలతో పాటు 11 కులాలను ఎస్‌టీ జాబితాలో చేర్చేందుకు తీర్మానం చేసింది. దీనితో ఆదివాసుల మనుగడకు ప్రమాదం ఏర్పడనున్నది. ఈ తీర్మానం రద్దయ్యేంత వరకు ఆదివాసులు అందరు మిలిటెంట్ పోరాటాలు చేయ్యాలని పిలుపునిస్తున్నాం. ఈ పోరాటానికి మేధావులు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి, యువజనులు, సబ్బండ వర్గాల ప్రజలు మద్దతునివ్వాలి.

ఆదివాసీ నాయకులారా, ఆదివాసీ ప్రజా ప్రతినిధులారా మీరు ఆదివాసీ సమాజం పక్షాన పోరాడితే మిమ్ములను ఆదివాసీ సమాజం బుజానికెత్తుకొని అక్కున చేర్చుకుంటుంది. లేకుంటే మీకు రాజకీయ సన్యాసం తప్పదు. మీకు ఆదివాసీల గూడెలలో వెలివేతలు, నిలదీతలు తప్పవని హెచ్చరిస్తున్నాం. మీరు ఆదివాసుల ద్రోహులుగా మారి రాజకీయ నాయకులకు అండగా వుంటారా, లేక ఆదివాసీల పోరాటాల్లో మమేకమై ఆదివాసీలకు అండగా వుంటారా తేల్చుకోండి.

దోపిడి పాలక వర్గాలైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు సామ్రాజ్యవాద, బహుళజాతి కంపెనీలకు, కార్పొరేట్ శక్తులకు, భూస్వామ్య నిరంకుశ దళారీ బూర్జువాలకు తలవొగ్గి దోపిడి పాలక వర్గాలు, ఉద్యమ ప్రాంతంలో అణచివేత దాడులు చేస్తున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో కూడా ఆదివాసీ ప్రజలు విప్లవ పార్టీని, దళాలను గుండెలకు హత్తుకొని, కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీ నాయకత్వంలో సంఘటితం అవుతూ జల్-జంగల్-జమీన్-ఇజ్జత్ అధికారంకై ఇంద్రవెల్లి స్ఫూర్తితో నేటికీ పోరాడుతున్నారు.

ఇంద్రవెల్లి గాయాలు మానినా గుర్తులు మాసిపోలే. ఇంద్రవెల్లి పోరాట మహోజ్వాల నేటికి నివురుగప్పిన నిప్పులా రగులుతూనే ఉంది. ఆదివాసుల హక్కు జల్-జంగల్-జమీన్-ఇజ్జత్ అధికారం దక్కేంత వరకు ఉద్యమజ్వాల నిరంతరం ద్వేదీప్యమానంగా జ్వలిస్తూనే ఉంటుంది.

---

## *సింగరేణి కార్మికులారా ! సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడండి !*

నేడు ట్రేడ్ యూనియన్ రంగం విద్రోహకరంగా మారిపోయింది. యూనియన్ నాయకులు యాజమాన్యాలకు తొత్తులుగా మారడం అలవాటయ్యింది. యజమాన్యంతో కుమ్మక్కై లంచాలు తిని సమ్మె పోరాటాలను నీరుగార్చి కార్మికులలోనే చీలికలు తెచ్చి విద్రోహకర ఒప్పందాలతో కార్మికవర్గ హక్కులనే యాజమాన్య ప్రయోజనాలకు బలి పెడుతున్నారు. సింగరేణిలో టిబిజికేఎస్ నాయకులు సింగరేణి యాజమాన్యానికి తొత్తులుగా మారి లంచాలు తినమరిగి అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ కార్మికుల బ్రతుకులతో చెలగాటమాడుతున్నారు. సింగరేణిలో రోజురోజుకు పర్మినెంట్ కార్మికులు తగ్గిపోతూ, కాంట్రాక్టు కార్మికులు పెరిగిపోతున్నారు. ఎంతకాలం పని చేసిన కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయకుండా తక్కువ వేతనాలు ఇస్తూ ఎలాంటి ఇతర సౌకర్యాలు కల్పించకుండా సింగరేణి యాజమాన్యం మోసం చేస్తున్నది.

సింగరేణి యాజమాన్యం వారసత్వ ఉద్యోగాల ఊసెత్తడం లేదు. టిబిజికేఎస్ నాయకులు కార్మిక సమస్యలు పట్టించుకోకుండా యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారు. ఓపన్ కాస్టులతో గ్రామాలు వల్లకాడు అవుతున్నాయి. సింగరేణి ప్రాంతం బొందల గడ్డగా మారిపోతున్నది. ఇది ఇలాగే కొనసాగితే సింగరేణి ప్రాంతం కనుమరుగయ్యే ప్రమాదం వుంది. టీబిజీకేఎస్ నాయకులు కార్మికులకు ఒక్కటి కూడా నెరవేర్చకుండా మళ్ళీ టీబిజీకేఎస్‌ను గెలిపించండని మీ ముందుకు వస్తున్న కార్మిక ద్రోహులైన టీబిజీకేఎస్ నాయకులను తరిమి కొట్టండి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని ప్రైవేటీకరించాలని కుట్ర చేస్తున్నాయి. వీరి కుట్రలను కార్మిక సంఘటిత శక్తితో తిప్పికొట్టాలి. వారసత్వ ఉద్యోగాలు ఇచ్చేంత వరకు, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసే వరకు, కొత్త లేబర్ చట్టాలు రద్దయ్యేంత వరకు, ఓపన్ కాస్టులను రద్దు చేసే వరకు సంఘటితంగా పోరాడండి. సమస్యలను పరిష్కరించుకోవాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదు.

**పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. అంతిమ విజయం కార్మిక వర్గానిదే.**



పాఠశాల ముందు ఆందోళనకు దిగిన తల్లిదండ్రులు



విద్యుత్ సౌధవద్ద ఉద్యోగుల ఆందోళన



కామారెడ్డిలో డ్వాక్రా మహిళల భారీ ర్యాలీ





టిబెట్‌లోని చాంగ్డూ బాంగ్డా ఎయిర్‌బేస్‌లో సుఖోయ్-30 ఫైటర్ జెట్‌లను మోహరించిన చైనా



పోడు కోసం పోరాటం చేస్తున్న ఆదివాసీలు



సీతమ్మ సాగర్ వద్ద పనులను అడ్డుకున్న నిర్వాసిత రైతులు



ఎల్లంపల్లి నీటిని విడుదల చేయాలని జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు




రాస్తారోకో చేస్తున్న రైతులు



అభివృద్ధి పేరుతో భూమిని పోగొట్టుకున్న కొండన్న పల్లి గ్రామం



ప్రచారం చేస్తున్న ఆదివాసీలు



ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేస్తున్న పోలీసులు




కలెక్టరేట్ ఎదుట నిరసన చేస్తున్న బాధిత రైతులు

# నలభై రెండేళ్ళ ఇంద్రవెల్లి అమరుల పోరాట స్ఫూర్తిని సమరోత్సాహంతో ఘనంగా జరుపుకుందాం! ఆదివాసీ హక్కులకై మిలిటెంట్ ఉద్యమాలను నిర్మిద్దాం!

**కొండ గోగులు ఎరుపు కొండలే ఎరుపు**

**కొండల్లో అక్కల, అన్నల అమరత్వం ఎరుపు**

**ఇంద్రవెల్లి అమరులు మృత్యుంజయులు**

**ఏప్రిల్ 20న గ్రామాలలో, గూడాలలో, బస్తీలలో, పట్టణాలలో, కార్ఖానాలలో, పని స్థలాల్లో సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించి ఇంద్రవెల్లి అమరుల పోరాట స్ఫూర్తిని ఎత్తిపడదాం.**

పీపుల్స్‌వార్ పార్టీ (పొరకల సార్లు) నాయకత్వంలో 1981 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లిలో గిరిజన రైతుకూలీ సంఘం మహాసభను జరుపుకొని సభలో అటవి భూముల పట్టాల కోసం ఆదివాసి సమస్యలపై చర్చించుకోవాలని నిర్ణయించుకొని ప్రభుత్వాన్ని మహాసభ కొరకు అనుమతిని కోరినారు. ప్రభుత్వం అనుమతి నిరాకరించడమే గాకా 144 సెక్షన్ విధించింది. ఈ విషయం తెలియని గోండు గిరిజనులు ఇంద్రవెల్లికి లోతట్టు గూడాల నుండి గుంపులు గుంపులుగా మహిళలు, పురుషులు, పిల్లలు, వృద్ధులు, మహాసభ కోసం వేలాదిగా చేరుకున్నారు. ఇంద్రవెల్లికి చేరుకున్న గిరిజన గోండులపై ఎలాంటి హెచ్చరికలు చేయకుండా పోలీసులు విచక్షణారహితంగా కాల్పులు చేసి వందలాది మందిని గాయపర్చి పదుల సంఖ్యలో హత్యలు చేశారు. (జలియన్ వాలబాగ్‌లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రజలపై కాల్పులు చేసి చంపిన విధంగా) ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహాన్ని సృష్టించింది.

దోపిడీ పాలక వర్గాలు గోండులపై జరిపిన పాశవిక నరమేధాన్ని మేధావులు, పౌరహక్కుల సంఘాలు విద్యార్థులు, వివిధ సంఘాలు ప్రతిపక్ష పార్టీలు, వామపక్షపార్టీలతో సహా ప్రజలు ముక్తకంఠంతో ఖండించారు. 1982లో గోండులు అమరత్వం చెందిన జాగలో పీపుల్స్‌వార్ పార్టీ నాయకత్వంలో గిరిజన రైతుకూలీ సంఘం ఆద్వర్యంలో 120 అడుగుల స్తూపాన్ని నిర్మించింది. ప్రభుత్వం 1986లో పోలీసులతో స్థూపాన్ని కూల్చివేసి ఇంద్రవెల్లి పోరాట జ్వాలను ఆర్పివేయాలని చూసింది. ఆదివాసుల నుండి వెల్లువెత్తిన నిరసనలతో ఎన్‌టీఆర్ ప్రభుత్వం మళ్లీ స్థూపాన్ని నిర్మించి అర్ధ సైనిక బలగాలు, పోలీసులతో ఆ ప్రాంతాన్ని దిగ్భందించి 144 సెక్షన్ విధించి స్థూపం వద్దకు ఎవరిని రానియకుండా నిషేదాజ్ఞలు విధించింది. అయినప్పటికీ ప్రతి సంవత్సరం ఎప్రిల్ 20న ఆదివాసులు నిషేదాజ్ఞలను దిక్కరిస్తూ పోలీసుల దిగ్భందాన్ని చేదించుకొని స్థూపం వద్దకు చేరుకొని జెండాలు ఎగుర వేసి ఇంద్రవెల్లి అమరులను స్మరించుకుంటూ రాంజీగోండు దాద రణమే మీకు మాకు, కొమురం భీం పోరు తప్పదంటూ గెలుపు అంటూ జల్, జంగల్, జమీన్ ఇజ్జత్ అధికారంకై ఇంద్రవెల్లి అమరుల సాక్షిగా పోరాట వారసత్వాన్ని ఇప్పటికి కొనసాగిస్తూ, వారి ఆశయాలను తుదకంట కొనసాగిస్తామని శపథం చేస్తూ పోరాడుతున్నారు.




తరాలు మారినా, ప్రభుత్వాలు మారినా ఆదివాసీల బ్రతుకులు మారలేదు. పోరుబాట తప్పలేదు.

(మిగతా 52వ పేజీలో....)